RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 24.03.2024 | సంపుటి : 10 సంచిక : 254 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రజాస్వామ్యాన్ని హత్యచేస్తున్నారు.. ప్రజలు చూస్తున్నారు

కేజ్రీవాల్ అరెస్టుపై ఆప్ ఆరోపణ

ఢిల్లీలో రౌడీయిజం మొదలైంది

నగరంలో వెల్లువెత్తిన నిరసనలు

ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈడీ అరెస్టుకు నిరసనగా ఢిల్లీ నగరంలో ఆందోళనలు చేస్తున్న ఆప్ కార్యకర్తలు

ఈడీ కస్టడీ చట్టవిరుద్ధం

ఢిల్లీ హైకోర్టులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సవాల్

పిటిషన్ అత్యవసర విచారణకు ధర్మాసనం నిరాకరణ

ఢిల్లీ(జనంసాక్షి): లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత ఆప్ నేతల నిరసనలు మిన్నంటాయి. కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని మోదీ లక్ష్యంగా ఆప్ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఆప్ మంత్రులను అధికార నివాసాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆ పార్టీ నేత సౌరభ్ భరద్వాజ్ ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రజల్లోకి వెళ్లేందుకు అడ్డుకోవడం సరికాదని మండిపడ్డారు. 'ఢిల్లీలో రౌడీయిజం మొదలైంది. పోలీసుల చర్యలో అర్థమవుతోంది. ఇక్కడ శాంతి భద్రతలు అమల్లో లేవు. మీరు మమ్మల్ని పార్టీ ఆఫీసు వెళ్లేందుకు అడ్డుకుంటున్నారు. తమ పార్టీ అభ్యర్థులు లోక్ సభ ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి..? తమను నియంత్రించే అధికారం పోలీసులకు ఎక్కడి నుంచి వచ్చింది. తమ పార్టీ నేతలపై జరుగుతున్న వివక్ష గురించి కేంద్ర ఎన్నికల సంఘం కలుగజేసుకోవాలి. ఇదే అంశం గురించి

మిగతా 2లో..

అరెస్టు ఆశ్చర్యపర్చలేదు

ఢిల్లీ సీఎం సందేశాన్ని వెల్లడించిన సతీమణి

కేజ్రీవాల్‌పట్ల పోలీస్ అధికారి దురుసు ప్రవర్తన

తన భద్రతా వలయంలోని సిబ్బంది నుంచి అతడిని తొలగించాలని కోర్టుకు వివరించిన ఆప్‌నేత

ఢిల్లీ(జనంసాక్షి): భాజపా నేతలను సోదరసోదరీమణులంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంబోధించారు. తన అరెస్టు విషయంలో వారిపై ఎలాంటి ద్వేషం చూపించొద్దని కోరారు. అలాగే ఈ అరెస్టు ఆశ్చర్యపర్చలేదన్నారు. ఈ మేరకు ఈడీ కస్టడీలో

మిగతా 2లో..

జైల్లోనే కేజ్రీవాల్‌కు కార్యాలయం ఏర్పాటుపై..

కోర్టు అనుమతి కోరుతాం: మాన్ 2లో

అవినీతికి ఎదురేగి.. అందులోనే మునిగిపోయి..

అవినీతి కేసులోనే కేజ్రీవాల్ అరెస్టు విడ్డూరం

మరోసారి స్పందించిన అన్నా హజారే 2లో

నేను సామాన్యుల ముఖ్యమంత్రిని

- కామన్ మ్యాన్‌కు అందుబాటులో ఉంటా..
- భారాస ప్రభుత్వ ముఖ్యమంత్రిలా కాదు
- ఎక్స్(ట్విటర్)లో సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు

హైదరాబాద్(జనంసాక్షి): గత భారాస ప్రభుత్వంలో ముఖ్యమంత్రి మాదిరి కాకుండా.. తాను సామాన్య జనానికి సైతం అందుబాటులో ఉన్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్(ట్విటర్)లో పోస్టు చేశారు. శనివారం సాయంత్రం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులను ఆయన నేరుగా కలుసుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి వచ్చిన వారి బాధలను నేరుగా వినడంతో పాటు సంబంధిత శాఖలకు సూచనలు కూడా చేశారు. కొన్ని సమస్యలను ఎన్నికల కోడ్ ముగియగానే పరిష్కరిస్తామని చెప్పినట్టు సమాచారం. రెవెన్యూ ఉద్యోగి దయాకర్ కలిసి తనకు 317 జీవో కారణంగా ఎదురవుతున్న

మిగతా 9లో..

జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి వచ్చిన ఓ అర్జీదారుడి సమస్యను వింటున్న సీఎం రేవంత్

'నేను?
చేరలేని దూరం కాదు?
దొరకనంత దుర్గం కాదు?
సామాన్యుడు మనిషిని నేను?
సకల జన హితుడను నేను'..

ఎక్స్(ట్విట్టర్)లో సీఎం రేవంత్ పోస్టు..

హైదరాబాద్‌లో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

తెలంగాణ నుంచే సార్వత్రిక శంఖారావం

- ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ సమాయాత్తం
- అచ్చొచ్చిన తుక్కుగూడలో భారీ బహిరంగ సభ
- ఇక్కడే కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదలకు సన్నాహాలు

హైదరాబాద్(జనంసాక్షి): లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. తెలంగాణ నుంచే దేశ వ్యాప్తంగా ప్రచారం ప్రారంభించనుంది. ఏప్రిల్ మొదటి వారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రచార సభకు రానున్నారు. ఈ సందర్భంగా తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. సార్వత్రిక సమరంలో గెలుపే లక్ష్యంగా ఆరోజు మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన

మిగతా 9లో..

కవిత నేరం చేయలేదని కేసీఆర్ చెప్పగలరా!

అరెస్ట్‌పై ఆయన ఎందుకు స్పందించలేదు?

ఇందులో బీజేపీకి ఎలాంటి సంబంధంలేదు:కిషన్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): తప్పు చేసిన వారిని అరెస్టు చేస్తే కక్ష సాధింపు ఎలా అవుతుందో కేసీఆర్ సమాధానం చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కవిత అరెస్ట్‌కు తెలంగాణకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. శనివారం నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు పలుమార్లు నోటీసులు ఇచ్చినా.. సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారన్నారు. దిల్లీ లిక్కర్ స్కామ్‌లో సాక్ష్యాలు ఉన్నాయి. ఈ కేసులో తమ కుటుంబానికి, దిల్లీ సీఎం కేజీవ్రాల్‌కు సంబంధం లేదని కేసీఆర్ చెప్పగలరా అని ప్రశ్నించారు. మద్యం పాలసీలో దిల్లీలోని ఆప్ ప్రభుత్వం అవకతవకలు చేసింది. దిల్లీలో తీగ లాగితే తెలంగాణలో దొరికింది. కేజీవ్రాల్, కవిత అరెస్టును

మిగతా 2లో..

కవిత బంధువుల నివాసాల్లోనూ సోదాలు

హైదరాబాద్(జనంసాక్షి): ఎమ్మెల్సీ కవిత బంధువుల నివాసాల్లోనూ ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. కవిత భర్త అనిల్ బంధువుల ఇళ్లలో శనివారం ఉదయం నుంచి సోదాలు కొనసాగాయి మాదాపూంలో అనిల్ సోదరి అఖిల నివాసంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. మరోవైపు కవిత ఈడీ కస్టడీ నేటితో ముగియడంతో ఆమెను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచారు. తొలుత ఐదు రోజుల కస్టడీ కోరగా కోర్టు మూడు రోజులకు అనుమతిచ్చింది. కేసులో అరవింద్ కేజ్రీవాల్, ఎమ్మెల్సీ కవితను ఒకేసారి విచారించే అవకాశం

మరో మూడు రోజుల ఈడీ కస్టడీకి కవిత

- అనుమతిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులు
- విచారణకు సహకరించంలేదన్న అధికారులు
- ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నామని వివరణ
- రక్తపోటు పెరిగిందని కోర్టుకు వివరించిన లాయర్లు
- ఇది రాజకీయ కేసు.. న్యాయపోరాటం చేస్తా
- ఈడీ విచారణపై ఎమ్మెల్సీ కవిత అసహనం

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పొడగించింది. అలాగే ఆమెకు మెడికల్ చెకప్ చేయిస్తున్నామని ఇడి కోర్టుకు వివరించింది. కస్టడీ ముగియడంతో శనివారం కోర్టులో కవితను మాజరు పర్చిన ఇడి, మరో ఐదు రోజుల కస్టడీ కోరింది. అయితే కోర్టు కేవలం మూడ్రోజులు మాత్రమే అనుమతించింది. అంతకుముందు తమ విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమీర్ మహేంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ.కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయని ఆరోపించింది. కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. అలాగే ఆమె కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని ఈడీ తరపు లాయర్ ఆరోపించారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి

మిగతా 2లో..

భారాసకు మరో షాక్..

కాంగ్రెస్‌లోకి ఉప్పల శ్రీనివాస్ గుప్త!

ఆర్యవైశ్య కార్పొరేషన్ పట్ల హర్షం.. సీఎంను కలిసి కృతజ్ఞతలు

త్వరలో 'హస్తం' తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం

హైదరాబాద్(జనంసాక్షి): వరుస ఎదురుదెబ్బలు తింటున్న బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్..! రాష్ట్ర పర్యాటక శాఖ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్

మిగతా 9లో..

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌ను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త

భారాస నుంచి మరో ముగ్గురు అభ్యర్థులు

సికింద్రాబాద్‌కు పద్మారావు..భువనగిరికి క్యామ మల్లేశం

నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి • ప్రకటించిన కెసిఆర్

హైదరాబాద్ మినహా 16 స్థానాలకు అభ్యర్థుల ఖరారు

హైదరాబాద్(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికలకు బిఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక పూర్తయ్యింది. హైదరాబాద్ మినహా అన్ని స్థానాలను ప్రకటించారు. దీంతో 16 స్థానాలకు అభ్యర్థుల ఖరారు పూర్తయ్యింది. తాజాగా ముగ్గురు అభ్యర్థులను కెసిఆర్ ప్రకటించారు. తొలుత సికింద్రాబాద్‌కు పద్మారావును తరవాత ఇద్దరు అభ్య ర్థులను భారాస ప్రకటించింది. భువనగిరి నుంచి క్యామ మల్లేశ్, నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పోటీ చేస్తారని అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఇప్పటి వరకు హైదరాబాద్ మినహా అన్ని లోక్‌సభ స్థానాలకు భారాస అభ్యర్థులను ప్రకటించింది. అంతకుముందు సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత పద్మారావు గౌడ్‌ను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం

మిగతా 2లో..

మహువా నివాసంలో సీబీఐ సోదాలు

కోల్‌కతా(జనంసాక్షి): పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారంటూ తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మహువా మొయిత్రాపై వచ్చిన ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే దర్యాప్తు అధికారులు శనివారం సోదాలు చేపట్టారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని మహువా నివాసంతో పాటు ఇతర నగరాల్లో ఆమెకు చెందిన కార్యాలయాల్లో తనిఖీలు జరగాయి కేసులో భాజపా ఎంపీ నిషికాంత్ దుబే

మిగతా 2లో..

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

ఇద్దరు మావోయిస్టులు మృతి

భారీగా ఆయుధాలు స్వాధీనం

బీజాపూర్(జనంసాక్షి): ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించగా.. పొరుగున ఉన్న సుక్మా జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారని పోలీసు అధికారి శనివారం తెలిపారు. గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో

మిగతా 2లో..

విరాళాలు లేకుండా పార్టీని నడపలేం

ఎన్నికల బాండ్లపై గడ్కరీ వ్యాఖ్యలు

అహ్మదాబాద్(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల ముందు ఎన్నికల బాండ్ల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. పథకాన్ని సుప్రీం కోర్టు రద్దు చేసిన నేపథ్యంలో కేంద్రప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.

మిగతా 2లో..

రష్యా రక్తసిక్తం

మాస్కోలోని సంగీత కచేరిపై మిలిటెంట్ల దాడి.. 150 మందిపైగా మృతి

- అనేక మందికి గాయాలు
- దాడి మా పనే..
- ఇస్లామిక్ స్టేట్ ప్రకటన
- ఉక్రెయిన్ హస్తముందన్న రష్యా
- దాడలపై ముందే రష్యాకు అమెరికా హెచ్చరిక

మాస్కో(జనంసాక్షి): రష్యా రాజధాని మాస్కో భారీ ఉగ్రదాడి చోటు చేసుకుంది. క్రాకస్ సిటీ కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన పలువురు దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 150 మంది మృతి చెందగా చాలా మంది గాయపడ్డారు. ఈ విషయాన్ని రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ ధ్రువీకరించింది. ప్రముఖ రష్యన్ రాక్ బ్యాండ్ 'ఫిక్‌నిక్' సంగీత కార్యక్రమం లో ఈ దాడి చోటుచేసుకుంది. తొలుత భవనంలోనికి

మిగతా 2లో..

JANAMSAKSHI DAILY
జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24.03.2024

భారాస నుంచి మరో ముగ్గురు అభ్యర్థులు

ఆయన పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయం మేరకు సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావు పేరును ఖరారు చేశారు. ఇప్పటి వరకు 14 స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. భువనగిరి, నల్గొండ, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది. మొన్నటి ఎన్నికల్లో పద్మారావు గౌడ్ ఎమ్మెల్యేగా గెలిచారు. గతంలో డిప్యూటి స్పీకర్‌గా కూడ ఆపనిచేశారు. వివాద రహితుడిగా పేరుంది. తల సాని కుటుంబం నుంచి ఎవరు కూడా ముందుకు రాకపోవడంతో పద్మారావును ఎంపిక చేయాల్సి వచ్చింది. ఇకపోతే ఇప్పటికే నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల,జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నారు. పలువురు ఎంపిలు ఇప్పటికే పార్టీలు మారారు. దీంతో బిఆర్ఎస్ నుంచి పోటీ చేయడానికి ఎవరు కూడా ముందుకు రాలేదు.

కవిత నేరం చేయలేదని కేసీఆర్ చెప్పగలరా!

దేశమంతా సమర్థిస్తోంది. ఈ కేసుకు సంబంధించి కేసీఆర్‌తో చర్చకు మేం సిద్ధం. అక్రమాలను ఆధారాలతో సహా నిరూపిస్తా. కేజీవ్రాల్ తప్పు లేదని కేసీఆర్ నిరూపించగలరా అని నిలదీసారు. కవిత అరెస్టుకు తెలంగాణ రాజకీయాలకు సంబంధం లేదని అన్నారు. కేజీవ్రాల్ అరెస్టును ఖండించిన కేసీఆర్.. కవిత అరెస్టుపై ఎందుకు స్పందించలేదన్నారు. కవిత అరెస్టు విషయంలో కేసీఆర్ మౌనానికి కారణమేంటో ప్రజలకు చెప్పాలి. కాళేశ్వరం అవినీతిపై దమ్ముంటే సీఎం రేవంత్‌రెడ్డి సీబీఐ విచారణ జరిపించాలన్నారు. తెలంగాణలోని 17పార్లమెంట్ స్థానాల్లో భాజపా ఒంటరిగానే పోటీ చేస్తుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా మాజీ సీఎం కేసీఆర్‌కు ఓ సూటి ప్రశ్న సంధించారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ అరెస్టును ఖండించిన కేసీఆర్.. కూతురు కవిత అరెస్ట్‌పై ఎందుకు స్పందించలేదని నిలదీశారు. కవిత అరెస్ట్ విషయంలో కేసీఆర్ మౌనానికి గల కారణమేంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మార్పులో కవిత ప్రమేయం ఉందని ఈడీ చెప్తోందని, అందుకే ఆమెను అరెస్ట్ చేయడం జరిగిందని చెప్పారు. కవిత అరెస్ట్‌తో బీజేపీకి గానీ, కేంద్ర ప్రభుత్వానికి గానీ ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. లిక్కర్ పాలసీని మార్చినందుకు ఆప్ ఆద్మీ పార్టీకి నిధులు సమకూరాయని చెప్పిన కిషన్ రెడ్డి.. కవిత అరెస్ట్‌పై బీఆర్ఎస్ అవాస్తవాలను ఖండించారు. అవినీతి చేసిన ముఖ్యమంత్రిని అరెస్ట్ చేస్తే.. బ్లాక్ డే ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇందుకు కేసీఆర్ సమాధానం చెప్పాలని అడిగారు. కుటుంబ రాజకీయాలు, వారసులు ప్రజాప్రతినిధులు అవటం కూడా బ్లాక్ డేనేనా? అని ప్రశ్నించారు. తెలంగాణలో దోచుకున్నట్లు.. కేసీఆర్ కుటుంబం ఢిల్లీలో కూడా దోచుకుందని సంచలన ఆరోపణలు గుప్పించారు. కవిత అరెస్ట్‌తో తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదని.. ఆమె అరెస్ట్‌తో తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పు రాదని తేల్చి చెప్పారు. తెలంగాణలో లిక్కర్ అమ్మకాలపై రాహుల్ గాంధీ టాక్స్ వేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

తెలంగాణలో తీగ లాగితే ఢిల్లీలో డొంక కదులుతోందని..

తెలంగాణ లిక్కర్ పాలసీలనే ఢిల్లీ ప్రభుత్వం అనుసరించిందని తెలిపారు. అభ్యర్థి ఎవరైనా సికింద్రాబాద్ పార్లమెంట్‌లో గెలుపు తనదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన దృష్టి ప్రచారంపైనే ఉందని, అభ్యర్థి ఎవరైనా తనకు భయం లేదని అన్నారు. సికింద్రాబాద్ సహా.. అన్ని లోక్‌సభ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని నమ్మకం వెలిబుచ్చారు. బీఆర్ఎస్ అవసరం తెలంగాణకు లేదని.. తమకు కాంగ్రెస్ పార్టీతోనే పోటీ అని పేర్కొన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మే 13వ తేదీన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓటింగ్ సమయంలో హైదరాబాద్ నగరంలో ఏ ఎన్నిక వచ్చిన 40శాతం మించి పోలింగ్ జరగడం లేదని చెప్పారు. ఈ సారి ఎంపీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఓటింగ్ శాతం పెరగాలని కోరారు. సౌకర్యాలు లేవని ప్రతీ ఒక్కరూ విమర్శిస్తారని.. కానీ ఓటు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు.

ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారు.. ప్రజలు చూస్తున్నారు

మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరాం. ఢిల్లీలో పోలీసుల దూకుడుపై ఈసీ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాం అని' సౌరభ్ భరద్వాజ్ ట్వీట్ చేశారు. పార్టీ కార్యాలయానికి సీల్ వేయడం ఏంటీ అని మంత్రి అతిషి మండిపడ్డారు. ఇది రాజ్యాంగాన్ని విస్మరించడమేనని విరుచుకుపడ్డారు. ఓ జాతీయ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చేందుకు ఆంక్షలు విధిస్తారా..? ఇదే అంశంపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘాన్ని సమయం కోరామని సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.మద్యం విధానంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయినప్పటి నుంచి దేశ రాజధానిలో రాజకీయ వేడి రాజుకుంటోంది.తమ అధినేతను అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా.. పార్టీ ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం మూసివేయించిందని ఆప్ నేతలు మండిపడుతున్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఓ జాతీయ పార్టీ కార్యకలాపాలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని ఆప్ మంత్రి ఆతిశీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రం అరాచకంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.కేంద్రం వ్యవహరిస్తున్న తీరు రాజ్యాంగం నిర్దేశించిన హద్దులు దాటి ప్రవర్తించడమేనని ఆతిశీ మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు అనుమతి కోరామని, నేరుగా వెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఐటీవోలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లేందుకు అన్ని మార్గాలను కేంద్ర ప్రభుత్వం మూసివేయించిందని మరో ఆప్ మంత్రి సౌరవ్ భరద్వాజ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సమయం లో ఇలా వ్యవహరించడం నిరంకుశత్వమేనని దుయ్య బట్టారు.

ఈడీ కస్టడీ చట్టవిరుద్ధం: కేజ్రీవాల్

మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దిల్లీ హైకోర్టు తలుపుతట్టారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేశారు. ఆయన్ని ఈడీ కస్టడీకి అప్పగించడం చట్టవిరుద్ధమని ఆయన తరపు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. అత్యవసర పిటిషన్ కింద విచారణ చేపట్టి.. వెంటనే విడుదల చేయాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. దీనిపై దిల్లీ హైకోర్టు విచారణ చేపట్టాల్సి ఉంది.దిల్లీలోని కేజ్రీవాల్ నివాసంలో ఆయన్ను గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం రౌస్ అవెన్యూ న్యాయస్థానం ఎదుట హాజరు పరచగా 7 రోజుల ఈడీ కస్టడీకి అనుమతిచ్చింది. ఈ విచారణ సందర్భంగా మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారి కేజ్రీవాలేనని ఈడీ ఆరోపించింది. ఆయన కేబినెట్‌లోని మంత్రులు, ఆప్ నేతలు ఈ కుట్రలో భాగస్వాములని తెలిపింది. 10 రోజుల కస్టడీకి అనుమతివ్వాలని కోరింది. వాదనలు విన్న న్యాయస్థానం 7 రోజుల పాటు కస్టడీకి అనుమతిం చింది. తిరిగి మార్చి 28న కోర్టు ఎదుట హాజరుపరచాలని ఆదేశించింది.

పిటిషన్ అత్యవసర విచారణకు హైకోర్టు నో..!

మద్యం పాలసీ ఈడీ కస్టడీలో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును ఆయన సవాల్ చేశారు. పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరారు. అరెస్టు చట్ట విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. విచారణకు కోసం బుధవారం వరకు ఆగాలని సూచించింది.మద్యం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి ఈడీ అధికారులు అరెస్టు చేశారు. రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్‌కు మార్చి 28 వరకు ఆరు రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది. మద్యం పాలసీ స్కామ్‌లో కేజ్రీవాల్ ప్రధాన సూత్రధారి అని ఈడీ కోర్టులో ఆరోపించింది. మద్యం పాలసీ రూపకల్పనలో ప్రత్యక్షంగా పాలు పంచుకున్నారని.. కేజ్రీవాల్ కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించారని.. ఈ డబ్బును గోవా ఎన్నికల్లో ఉపయోగించారని ఈడీ కోర్టుకు తెలిపింది. హోలీ పండుగ నేపథ్యంలో ఈ నెల 26 వరకు కోర్టుకు సెలవులు ఉండనున్నాయి. ఈ క్రమంలో బుధవారం పిటిషన్‌ను విచారించే అవకాశం ఉన్నది.

జైల్లోనే కేజ్రీవాల్‌కు కార్యాలయం ఏర్పాటుపై..

కోర్టు అనుమతి కోరుతాం: మాన్

దిల్లీ(జనంసాక్షి):మద్యం కేసులో అరెస్టయిన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవిలో కొనసాగవచ్చా? లేదా? అనే అంశంపై చర్చ నడుస్తోంది. కేజ్రీవాల్‌ను ఈడీ కస్టడీకి తరలించిన నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేయాలని భాజపా డిమాండ్ చేస్తుండగా.. ఆప్ మాత్రం జైలు నుంచే పరిపాలన చేస్తారని చెప్తోంది. తాజాగా దీనిపై ఆప్ నేత, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ మాట్లాడారు. కేజ్రీవాల్ జైలు నుంచి పరిపాలిస్తారని, జైల్లో కార్యాలయం ఏర్పాటుకు కోర్టు నుంచి అనుమతి తీసుకుంటామని చెప్పారు."జైలు నుంచి పరిపాలన చేయకూడదని ఎక్కడా చెప్పలేదు. జైలు కెళ్లినంత మాత్రాన నేరస్థుడు కాదని చట్టం చెబుతోంది. కాబట్టి ప్రభుత్వాన్ని నడిపేందుకు జైల్లోనే కార్యాలయం ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు, హైకోర్టు నుంచి అనుమతి తీసుకుంటాం" అని భగవంత్ మాన్ చెప్పారు. ఆమ్‌ఆద్మీ పార్టీలో కేజ్రీవాల్ స్థానాన్ని ఏ ఒక్కరూ భర్తీ చేయలేరని పేర్కొన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఆప్‌ను ఆయనే స్థాపించారని మాన్ అన్నారు.మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన అరవింద్ కేజ్రీవాల్ దిల్లీ సీఎంగా కొనసాగవచ్చని న్యాయ నిపుణులు చెబుతున్నారు. సీఎంగా అరెస్టయిన వ్యక్తి ఆ పదవిలో కొనసాగడంపై చట్టంలో ఎలాంటి నిషేధమూ లేదని ఓ సీనియర్ న్యాయవాది తెలిపారు. సాంకేతికంగా జైలు నుంచి పరిపాలించడం సాధ్యమేనని పేర్కొన్నారు. అయితే, చట్టపరంగా ఎలాంటి నిషేధం లేకున్నా పరిపాలనా పరంగా కొనసాగడం అసాధ్యమేనని మరో న్యాయవాది చెప్పారు.

అవినీతికి ఎదురేగి.. అందులోనే మునిగిపోయి..

అవినీతి కేసులోనే కేజ్రీవాల్ అరెస్టు విడ్డూరం : అన్నా హజారే

న్యూఢిల్లీ(జనంసాక్షి):దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే మరోసారి విరుచుకుపడ్డారు.అవినీతి వ్యతిరేక 'జన్‌లోక్‌పాల్' ఉద్యమంలో భాగమైన ఆయన.. ఇప్పుడు అవినీతి కేసులోనే అరెస్టు కావడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. కోట్లాది మంది ప్రజలకు నమ్మక ద్రోహం చేశారని, ఆయన రాజకీయ ఆశయాలు 2011 నాటి ఉద్యమాన్ని నాశనం చేశాయని ఆరోపించారు. ఈ కేసులో సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు."దిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన కేసులో కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం బాధగా ఉంది. ఒకప్పుడు అవినీతిపై పోరాటంలో నా సహచరుడు.. ఇప్పుడు అవినీతి కేసులోనే అరెస్టు కావడం విడ్డూరంగా ఉంది. 'జన్‌లోక్‌పాల్' రాజకీయ ప్రత్యామ్నాయం విఫలం కావడం దురదృష్టకరం. రాజకీయ ఆకాంక్షల వల్లే అవినీతి వ్యతిరేక ఉద్యమం నాశనమైంది" అని కేజ్రీవాల్‌ను ఉద్దేశించి తీవ్ర విమర్శలు చేశారు.

అరెస్టు ఆశ్చర్యపర్చలేదు

ఉన్న కేజ్రీవాల్ సందేశాన్ని ఆయన సతీమణి సునీత చదివి వినిపించారు. "సమాజం కోసం మీ పని కొనసాగించండి. భాజపాను ద్వేషించకండి. వారు మన సోదరసోదరీమణులు. దేశాన్ని బలహీనపరిచే ఎన్నో శక్తులు ఉన్నాయి. జాగ్రత్తగా ఉండండి. అలాంటి శక్తుల్ని గుర్తించి, ఓడించండి. మీ సోదరుడు, కుమారుడినైన నాపై దిల్లీ మహిళలు నమ్మకం ఉంచాలని కోరుతున్నాను. నన్ను సుదీర్ఘకాలం కటకటాల వెనక ఉంచే జైలే లేదు. త్వరలో వచ్చి, మీకిచ్చిన హామీలను నెరవేర్చుతాను" అని ఆయన మాటలను సునీత వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్టును సునీత ఖండించారు. అధికార వ్యామోహంతో, నియంతృత్వంతో ప్రతి ఒక్కరినీ అణచివేయాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆమె ధ్వజమెత్తారు. 'ఎక్కడున్నా ఆయన జీవితం దేశానికే అంకితం. ప్రజలే అంతిమ నిర్ణేతలు. వారికి అన్ని విషయాలు తెలుసు. జైహింద్' అని పోస్టు పెట్టారు. ప్రస్తుతం జైల్లో ఉన్నా కేజ్రీవాల ముఖ్యమంత్రి బాధ్యతలను కొనసాగిస్తారని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. ఒకవేళ.. ఆయన సీఎం పదవికి రాజీనామా చేయాల్సి వస్తే.. ఆ స్థానం భర్తీ చేసేందుకు పార్టీ నుంచి విద్యా శాఖ మంత్రి ఆతిశీ, వైద్య శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ పేర్లు తెరపైకి రావచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వీరితో పాటు సునీత పేరు కూడా రేసులో నిలిచే అవకాశం ఉంది. ఆమె రెవెన్యూ సర్వీస్ మాజీ అధికారిణి. ప్రస్తుత వీడియో సందేశం తర్వాత తదుపరి సీఎం ఆమే అంటూ ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

దురుసుగా ప్రవర్తించిన పోలీస్ అధికారి

దిల్లీ పోలీసు అధికారి ఒకరు తనతో దురుసుగా ప్రవర్తించారని ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజీవ్రాల్ ఆరోపించారు. గతంలో తమనేత మనీశ్ సిసోదియాను బలవంతంగా లాక్కెళ్లింది కూడా ఆయనేనని వెల్లడించారు. రౌజ్ అవెన్యూ కోర్టులో సమర్పించిన అప్లికేషన్‌లో ఈ విషయాన్ని పేర్కొన్నారు. తన భద్రతా వలయంలోని సిబ్బంది నుంచి ఆయన్ను తొలగించాలని కోరారు. అయితే ఈడీ సిబ్బంది తనతో మర్యాదగానే ప్రవర్తించారని వెల్లడించారు. ఈడీ వేసిన రిమాండ్ పిటిషన్ విచారణలో భాగంగా శుక్రవారం కేజీవ్రాల్‌ను రౌజ్‌అవెన్యూ కోర్టుకు తీసుకువచ్చారు. ఆ సమయంలో అసిస్టెంట్ కమిషనర్ ఏకే సింగ్ తనతో దురుసుగా ప్రవర్తించారని సీఎం వెల్లడించారు. గతంలోనూ ఆ అధికారిపై ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. అప్పట్లో వాదనల అనంతరం కోర్టు గది నుంచి సిసోదియాను బయటకు తీసుకువస్తుండగా.. మీడియా ఆయన్ను చుట్టుముట్టింది. అప్పుడు సింగ్ విలేకర్ల ఫోన్లను తోసేశారు. 'రౌస్ అవెన్యూ కోర్టులో సిసోదియాతో ఓ పోలీసు దురుసుగా ప్రవర్తించారు. ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలి' అని దిల్లీ మంత్రి అతిషి డిమాండ్ చేశారు. ఆ దృశ్యాలపై కేజీవ్రాల్ (ంసలతినిట ఐతీసతిలిజీ) స్పందిస్తూ.. 'మనీశ్‌జీతో ఇలా దురుసుగా ప్రవర్తించే అధికారం పోలీసులకు ఉందా? లేదంటే ఇలా చేయమని పోలీసులను ఎవరైనా ఆదేశిస్తున్నారా?' అంటూ కేంద్రంపై పరోక్షంగా మండిపడిన సంగతి తెలిసిందే. కేజీవ్రాల్ అరెస్టు వేళ.. ఆప్ ఎమ్మెల్యే గులాబ్ సింగ్‌కు చెందిన ప్రాంగణాల్లో ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీనిపై దిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. ప్రతిపక్ష నేతలందరినీ జైల్లో పెట్టడంలో భాజపా బిజీగా ఉందని ఈ దేశంతో పాటు ప్రపంచంలో ఉన్న ప్రజలందరికీ తెలుసని విమర్శించారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

శనివారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో వివిధ భద్రతా బలగాలకు చెందిన సిబ్బంది నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఉండగా కాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. మావోయిస్టుల కంచుకోటగా భావించే బీజాపూర్, దంతేవాడ, సుక్మా జిల్లాల ట్రై జంక్షన్‌లో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , 'బస్తర్ ఫైటర్స్', సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, దాని ఎలైట్ యూనిట్ కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్) మరియు మూడు జిల్లాల నుంచి ఒక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కి చెందిన సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

రష్యా రక్తసిక్తం

ప్రవేశించిన దుండగులు అక్కడ ఉన్న వారిపై కాల్పులు జరిపి బీభత్సం సృష్టించారు. సంగీత కార్యక్రమం అయిపోవడంతో బయటకు వెళుతున్న సమయంలో ఒక్కసారిగా కాల్పులు జరిపారు. ఏం జరుగుతుందో తెలియక తీవ్ర భయాందోళనలతో అక్కడున్న వారు సీట్ల మధ్య దాక్కున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు భారీ ఎత్తున అక్కడికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. హాల్‌లో చిక్కుకున్న పలువురిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గాయపడిన వారి కోసం భారీగా అంబులెన్స్‌లు అక్కడికి చేరుకున్నాయి.ఈ దాడికి సంబంధించి సోషల్ మీడియాలో పలు వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి. సాయుధులు కాల్పులు జరపడం, పలువురు భయాందోళనలతో ఘటనాస్థలం నుంచి పారిపోతున్న దృశ్యాలు ఉన్నాయి. ఈ దాడితో భవనంపై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నల్లటి పొగలు వ్యాపించాయి. ఐదుగురు సాయుధులు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. వారిలో ఒకరిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. ఈ దాడి తామే చేసినట్లు ఇస్లామిక్ స్టేట్ ప్రకటించుకుంది.హాల్‌లోకి ప్రవేశించిన సాయుధులు బాంబులు సైతం విసిరినట్లు స్థానిక మీడియా వర్గాలు తెలిపాయి. దీంతో భవనమంతా మంటలు వ్యాపించాయి. ఈ ఘటనపై అమెరికా వైట్‌హౌజ్ స్పందించింది. ఘటన దృశ్యాలు చాలా భయంకరంగా ఉన్నాయని ఆదేశ జాతీయ భద్రత సలహాదారు జాన్ కిర్బీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇప్పుడే ఏం మాట్లాడలేమని తెలిపారు.గత రెండు దశాబ్దాల్లో రష్యాలో ఇదే అతిపెద్ద ఉగ్రదాడిగా భావిస్తున్నారు. 2002లో చెచెన్ మిలిటెంట్లు మాస్కో థియేటర్‌లో సుమారు 800 మందిని బందీలుగా చేసుకున్నారు. దీంతో రష్యాన్ ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగి వారిని విడిపించాయి. ఈ క్రమంలో 129 మంది బందీలు, 41 మంది మిలిటెంట్లు చనిపోయారు. ఇక 2004లో 30 మంది చెచెన్ సాయుధులు బెస్లాన్‌లోని ఓ పాఠశాలను ఆధీనంలోకి తీసుకొని వందల సంఖ్యలో బందీలుగా చేసుకున్నారు. వారిని విడిపించే క్రమంలో సుమారు 330 మంది చనిపోయారు. వారిలో సగం వరకు చిన్నారులే ఉన్నారు.

ఉక్రెయిన్ హస్తముందన్న రష్యా!

భీకర ఉగ్రదాడితో రష్యా ఉలిక్కిపడింది. మాస్కోలోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లోకి చొరబడిన సాయుధ ముష్కరులు.. విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడిన విషయం తెలిసిందే. ఈ ఘటన లో మృతుల సంఖ్య 115కు చేరుకుందని, అందులో ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 11 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వీరిలో నలుగురు దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు వెల్లడించారు. బ్రయాన్స్క్ ప్రాంతంలో 'కార్ ఛేజ్' చేసి వారిని పట్టుకున్నట్లు సమాచారం. రష్యా భద్రత సంస్థ శనివారం దేశాధినేత పుతిన్‌కు దీనిపై సమాచారం అందించినట్లు ప్రభుత్వ వార్తాసంస్థ 'టాస్' పేర్కొంది.

పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్పులు!

మాస్కోలోని క్రాస్నోగోర్స్క్‌లో ఉన్న క్రాకస్ సిటీ హాల్‌లో షాపింగ్ మాల్, సంగీత కచేరీ వేదిక ఉన్నాయి. రష్యన్ రాక్ బ్యాండ్ 'పిక్నిక్' ప్రదర్శనకు శుక్రవారం పెద్దఎత్తున అభిమానులు వెల్లువెత్తారు. ఈ క్రమంలోనే ముష్కరులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. బాంబులూ విసిరారు. తూటాల నుంచి తప్పించుకునేందుకుగానూ చాలామంది సీట్ల వెనక దాక్కోగా.. మరికొందరు ప్రవేశద్వారాల వైపు పరుగులు తీశారు. సాయుధులు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్పు లు జరిపినట్లు కనిపిస్తోన్న వీడియోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ దాడుల్లో మంటలు చెలరేగి.. కొద్దిసేపటికి హాల్ పైకప్పు కూడా కూలిపోవడం గమనార్హం. హెలికాప్టర్ల సాయంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.ముష్కరులకు ఉక్రెయిన్‌తో పరిచయాలు ఉన్నాయని, దాడుల అనంతరం ఆ దేశం వైపు వెళ్లేందుకు యత్నించారని ఎఫ్ఎస్‌బీ ఆరోపించింది. అయితే.. తమకేమీ సంబంధం లేదని ఉక్రెయిన్ ఖండించింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ఈ ఘటనతో సంబంధం ఉన్నట్లు ఇప్పటివరకు ఆధారాలేమీ లేవని అమెరికా వెల్లడించింది. దాడికి పాల్పడింది తామేనంటూ ఇస్లామిక్ స్టేట్ ఇప్పటికే ప్రకటించుకుంది. ఈ ఘటనపై అగ్రరాజ్యం గతంలోనే మాస్కోను హెచ్చరించడం గమనార్హం. గత రెండు దశాబ్దాల్లో రష్యాలో ఇదే అతిపెద్ద ఉగ్రదాడి. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆదుకునేందుకు రక్తం, ప్లాస్మా దానానికి వందల మంది ప్రజలు బారులు తీరారని అధికారులు తెలిపారు.

నెలక్రితమే హెచ్చరించిన అమెరికా

రష్యా రాజధాని మాస్కోలో జరిగిన భీకర ఉగ్రదాడితో యావత్ ప్రపంచం ఉలిక్కిపడింది. క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లోకి ముష్కరులు జరిపిన కాల్పుల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు.ఈ దాడికి పాల్పడింది తామేనంటూ ఇస్లామిక్ స్టేట్ ప్రకటించుకుంది. అయితే, ఈ ఘటనపై అగ్రరాజ్యం అమెరికా గతంలోనే రష్యాను హెచ్చరించడం గమనార్హం.మాస్కో ఘటనపై వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి అడ్రియెన్నీ వాట్సన్ మీడియాతో మాట్లాడారు. "మాస్కోలో ప్రణాళికాబద్ధమైన ఉగ్రదాడి జరిగే అవకాశముందని దాదాపు నెల రోజుల క్రితం అమెరికా ప్రభుత్వానికి నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. కాన్సర్ట్‌లు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రదేశాలను లక్ష్యంగా ఈ దాడులు జరగొచ్చని తెలిసింది. ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే రష్యా అధికారులతో పంచుకుంది. సామూహిక హత్యలు, కిడ్నాప్‌ల వంటి ముప్పుల గురించి నిఘా వర్గాల నుంచి సమాచారం అందిన వెంటనే అమెరికా ఆ దేశాలను అలర్ట్ చేస్తుంది. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ పాలసీని బైడెన్ సర్కారు విధిగా పాటిస్తోంది" అని వాట్సన్ వెల్లడించారు.

రష్యాకు అండగా ఉంటాం: మోదీ

ఈ ఉగ్రదాడి ఘటనను భారత ప్రధాని నరేంద్రమోదీ తీవ్రంగా ఖండించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రష్యా ప్రజలకు భారత ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. బాధిత కుటుంబాలు త్వరగా ఈ బాధ నుంచి బయటపడాలని, క్షతగాత్రులు కోలుకోవాలని ఆకాంక్షించారు.శుక్రవారం రాత్రి మాస్కోలోని అతిపెద్ద కాన్సర్ట్ హాల్‌లో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సాయుధ ముష్కరులు హాల్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. పోలీసులు అక్కడకు చేరుకునేలోపే వారు పారిపోయారు. దుండగుల్లో ఒకరిని పట్టుకున్నట్లు సమాచారం. గత రెండు దశాబ్దాల్లో రష్యాలో ఇదే అతిపెద్ద ఉగ్రదాడి ఇది.

మరో మూడు రోజుల ఈడీ కస్టడీకి కవిత

ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని ఈడీ పేర్కొంది. కవితను ఆమె మొబ

సంతోషమే సంపూర్ణ బలం

- ఎబిసి లాఫింగ్ క్లబ్ కన్వీనర్ సుధాకర్ రావు

హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) : సంతోషమే సగం బలం నాటి నానుడి మారిన హైటెక్ యుగంలో ఆధునికత పరిస్థితుల్లో నానుడిని మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని సంతోషమే సంపూర్ణ బలం అని చెప్పడమే కాదు ప్రతి వ్యక్తి ఆచరించాలని ఎబిసి లాఫింగ్ క్లబ్ కన్వీనర్ రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ టిఎస్ఈఆర్ఎల్ ఎస్వివిఎస్ సుధాకర్ రావు పిలుపునిచ్చారు. అత్తాపూర్ లక్ష్మీనగర్‌లోని జీహెచ్ఎంసీ పార్కులో అత్తాపూర్ ఏబీసీ లాఫింగ్ క్లబ్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ సంతోష వారోత్సవాల సందర్భంగా సంతోష సమాజ నిర్మాణంలో పౌర సమాజం స్వచ్ఛంధ సంస్థల పాత్ర అనే అంశంపై సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎస్వివిఎస్ సుధాకర్ రావు మాట్లాడుతూ క్రమశిక్షణ జీవన శైలి జీవితంలో భాగం చేసుకొని సంతోషాన్ని పెంచి పంచాలన్నారు. ఏబీసీ లాఫింగ్ క్లబ్ కో-కన్వీనర్, వ్యక్తిత్వ వికాస నిపుణులు మహేందర్ మాట్లాడుతూ ఒత్తిడి మానసిక కుంగుబాటు, నైరాశ్యం పెరుగుతున్న నేటి రోజుల్లో నిత్య వ్యాయామం, యోగ, ధ్యానం, నవ్వుతూ నవ్విస్తూ సంతోషకర వాతావరణాన్ని సృష్టించడం ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యత అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన బాలకృష్ణ మాట్లాడుతూ సమాజంలోమానవీయ విలువలు ప్రజల్లో జవాబుదారీతనం, క్రమశిక్షగల జీవన శైలి, పౌర స్పృహ విశాల దృక్పథం, సహనం సద్భావన, సౌభ్రాతృత్వ పరివ్యాప్తితో భారత్‌ను సంతోష దేశంగా తీర్చిదిద్దటానికి ప్రతి వ్యక్తి కృషి చేయాలన్నారు. సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య ప్రసంగిస్తూ ప్రపంచ దేశాల్లోని సంతోష స్థాయిలో అగ్రస్తాయిలో వున్న ఫిన్లాండ్‌తో పోటీపడేట్లు పౌర సమాజం సంసిద్ధం కావాలని అన్నారు. ప్రకృతి 'రక్షణ పచ్చదనం పరిశుభ్రత' వ్యర్థాల నివారణలో పౌరులు సంపూర్ణ భాగస్వాములు కావాలని, సంతోషమే సౌభాగ్యం అని 'బీ హాపీ బీ మేక్ అదర్స్ హ్యాపీ' అని సమావేశంలో పాల్గొన్న వారు ప్రతిజ్ఞ చేశారు. ఏబీసీ లాఫింగ్ క్లబ్ ఓగా సెంటర్ సభ్యులు పి.గోపాల్ రెడ్డి, ఎం.నర్సింహరావు, ఎన్.కనకయ్య, నరశింహ, బి.శ్రీనివాస్, శ్రీనివాస్, విజయ్ కుమార్, నాగేందర్ బాబు, ఎస్వియన్ రంగారావు, చిన్న, చంద్రారెడ్డి, బోజిరెడ్డి, పాండు, రాము, రామ్ మోహన్ రావు, రాజమన్నార్ వసుమతి, అనురాధ, సమంత తదితరులు పాల్గొన్నారు.

14 మంది మాజీ సర్పంచులు బిజెపిలో చేరిక

కామారెడ్డి, మార్చ్ 23 (జనంసాక్షి) : కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల నీకి చెందిన 14 మంది తాజా మాజీ సర్పంచులు, నలుగురు ఎంపీటీసీలు, ఎంపీపీ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. దీంతో తాడువాయి మండలంలోని ఒకేసారి ఇంతమంది బి.ఆర్.ఎస్ నాయకులు బిజెపిలో చేరడంతో మండలంలో బిజెపికి మంచి పట్టు దొరికినట్టు అయింది. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మండలం నుండి బిజెపికి మంచి మెజారిటీని అందిస్తామని ఈ సందర్భంగా బిజెపిలో చేరిన పలువురు తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అన్నారు.

గజ్వేల్‌లో అక్రమంగా తరలిస్తున్న నగదు పట్టివేత

గజ్వేల్, మార్చి23 (జనంసాక్షి) : గజ్వేల్ పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న నగదు భారీగా పట్టుబడింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో గజ్వేల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చు రత్నాకర్ అనే వ్యక్తి ఓ కారులో (టీఎస్36సీ 0198) రూ.50 లక్షల నగదును పోలీసులు గుర్తించారు. నగదుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు చూపించకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రూ.50 వేలకు మించి నగదును ప్రజలు తమవెంట తీసుకెళ్లకూడదని గజ్వేల్ సీపీ అనురాధ సూచించారు. ఎక్కువగా తీసుకెళ్లినట్లయితే దానికి సంబంధించి సరైన పత్రాలు వెంబడి ఉంచుకోవాలన్నారు. లేనట్లయితే ఆ మొత్తాన్ని సీజ్ చేస్తామని తెలిపారు. డబ్బులను ఐటీ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తామని, బాధితులు సరైన ధ్రువపత్రాలు చూపించి వాటిని రిలీజ్ చేసుకోవచ్చని తెలిపారు.

హుక్కా సెంటర్‌పై దాడి.. ఒకరి అరెస్ట్

హైదరాబాద్,మార్చి23(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల హుక్కా నిషేధించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో పోలీసులు హుక్కా సెంటర్లు నిర్వహించినా, హుక్కా పరికరాలు అమ్మినా సమాచారం వచ్చినా దాడులు చేస్తున్నారు. ఫర్గెట్ మీ నాట్ కేఫ్ అనే పేరుతో హుక్కా సెంటర్ నడుపుతున్న ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగిని అరెస్ట్ చేశారు. మాదాపూర్ లోని దుర్గంచెరువు ప్రాంతంలో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీం పోలీసులు పలు హౌటళ్లో, బారుల్లో రైడ్స్ చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుపుతున్న ఫర్గెట్ మీ నాట్ కేఫ్ పేరుతో హుక్కా సెంటర్ నిర్వహిస్తున్న యజమాని అభినవ్ రెడ్డితో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఓనర్ పాట్నర్ తొట్టి ఆజం పరారీలో ఉన్నాడు. హుక్కా ప్లేవర్డ్- పెట్టెలు, 10 హుక్కా పార్ట్స్, మూడు సెల్ ఫోన్స్ నిందితులను దగ్గర నుంచి స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి అమ్ముతున్న

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

- మాటు వేసి పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్, మార్చి23 (జనంసాక్షి) : హైదరాబాద్‌లో గంజాయి అమ్ముతున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 55 వేల విలువ చేసే 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మాదాపూర్ ఏరియాలో గంజాయి అమ్ముతున్నట్టు సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు రైడ్ చేశారు. మాదాపూర్ ఖాన్ మెట్ లోని శ్రీకర కొలీవ్ హాస్పిటల్ లో నెట్వర్క్ ఇంజనీర్ గా పని చేసే యాపుగంటి ఫణి కిరణ్ అనే వ్యక్తి నుంచి 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఫణిపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఫణికుమార్ ఏపీ రాష్ట్రం రావులపాలెంకు చెందినవాడని తెలిసింది. ఆరు నెలల క్రితం హైదరాబాద్‌కు వచ్చి మాదాపూర్ పీఎస్ పరిధిలోని ఖానామెట్‌లోని ప్రయివేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. గతంలో ఆదిబట్ల పీఎస్ పరిధిలో ఎన్డీపీఎస్ కేసులోఅరెస్ట్ అయ్యాడు.

ఆరుట్ల బాలుర వసతి గృహంలో దొంగతనాలు

- పట్టించుకోని హాస్టల్ వార్డెన్

ఇబ్రహీంపట్నం, మార్చి 23(జనంసాక్షి): మంచాల మండలం ఆరుట్ల బాలల వసతి గృహం వార్డెన్, వాచ్మెన్‌ల నిర్లక్ష్యం వల్ల అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. రాత్రి సమయంలో పక్కనే ఉన్న మోడల్ స్కూల్ నుంచి పుస్తకాలు, తదితర వస్తువులు దొంగిలించి బయట అమ్ముకుం టున్నట్టు సమాచారం. శనివారం మోడల్ స్కూల్లో కొంతమంది విద్యార్థులు తమ వస్తువులు పోయాయని కంప్లైంట్ చేయగా ఉపాధ్యాయులు స్పందించి కొంతమంది హాస్టల్ విద్యార్థులను విచారించగా వారి వివరాల ప్రకారం హాస్టల్లో చదువుతున్నటువంటి పదవ తరగతి విద్యార్థులు పలు వ్యసనాలకు అలవాటై రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడం జరుగుతుందని తెలిసింది. అలాగే వారిచ్చిన వివరాల ప్రకారం పలు స్థలాలను వెతికి చూడగా అక్కడ పెద్ద మొత్తంలో విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ దొరికాయి. విద్యార్థుల ఫిర్యాదు ప్రకారం హాస్టల్‌కు సంబంధించిన వార్డెన్ ఒక్కరోజు కూడా హాస్టల్‌కు రావడం లేదని తెలియజేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కూడా క్లాస్ రూమ్స్, బిల్డింగ్ సేఫ్టీ గురించి పట్టించుకోవడం లేదని తెలియజశారు. పలుమార్లు ఇలాంటి విషయాలు విద్యార్థులు హాస్టల్ వార్డెన్ కి మరియు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కి తెలియజేసినప్పటికీ వారు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసినట్టుగా తెలియజేశారు. ఇలాంటి విషయాలు బయటకు వెళ్తే తమ ఉద్యోగాలకు ముప్పు అని విద్యార్థులకు ఏదో ఒకటి చెప్పి వారిని కఠినంగా హెచ్చరించారని తెలియజేశారు. అలాగే ఎన్నో వ్యసనాలకు అలవాటైనా పదవ తరగతి విద్యార్థులు చిన్న తరగతి విద్యార్థులను బెదిరించి వారి యొక్క పెట్టెలను పగలగొట్టి వారి నుంచి డబ్బును దొంగలిస్తున్నారని తెలియజేశారు. అలాగే రాత్రిళ్ళు రూమ్ లోకి వచ్చి సిగరెట్లు తాగుతూ మందు తాగుతూ చిన్నపిల్లలను ఇష్టమొచ్చినట్టు కొట్టి అనేక బాధలకు గురి చేస్తున్నట్టుగా చిన్న తర్వాత విద్యార్థులు తెలియజేశారు. ఒకవేళ పై అధికారులకు కానీ తల్లిదండ్రులకు గాని కంప్లైంట్ చేస్తే తమరిని ఇంకెక్కువ శిక్షిస్తామని చెప్పడంతో చిన్నపిల్లలు భయానికి లోనయ్యారు. ఏ రోజైనా భోజనం బాగాలేదని పిల్లలు చెప్పగా హాస్టల్ వార్డెన్ స్వతహాగా డబ్బులు ఇచ్చి ఫ్రైడ్ రైస్ నూడిల్స్ తినమని పిల్లలను బయటికి పంపిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయం పై అధికారులు స్పందించి వార్డెన్ పై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

రాముడు పేరు చెప్పి ఓట్లు అడిగే పార్టీని నమ్మకండి

- అభివృద్ధి చేసే కాంగ్రెస్‌ను ఆదరించండి
- రాష్ట్ర మంత్రి సీతక్క

నిర్మల్ బ్యూరో, మార్చ్23,జనంసాక్షి,, రాముడు పేరుతో ఓట్లు అడిగే పార్టీలను నమ్మకండి, పేద ప్రజల సంక్షేమం కొరకు పాటుపడే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు,సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కోరారు. శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యకర్తలనుద్దేశించి అమె మాట్లాడుతూ పది సంవత్సరాలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని,కేవలం మత విద్వేషాలు రెచ్చగొడుతూ కాలయాపన చేసిందని అన్నారు.మళ్లీ మూడోసారి అధికారం కొరకు రామ మందిర అంశాన్ని తెరపైకి తీసుకొచ్చిందని ,ప్రతీ ఒక్కరూ దేవున్ని పూజిస్తామని ,రాముడు బీజేపీ వాళ్ళకే దేవుడు కాదని అందరి వాడని అన్నారు. బీజేపీ పార్టీ రాముడు పేరు చెప్పకుండా అభివృద్ధే ఎజెండాగా ప్రజాలవద్దకు రావాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి మోడీ అయన వేషధారణ కు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ దేశం కొరకు ప్రాణ త్యాగాలు చేసిన పార్టీ అని,నిరంతరం దేశాభివృద్ధికి పాటుపడే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ హయాంలో కోట్ల రూపాయల సాగునీటి ప్రాజెక్టులు, ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఇల్లు, సమాచార హక్కు చట్టం, కుల, మతాలకతీతంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ సమర్థవంతంగా పరిపాలించిందని గుర్తు చేశారు.రాష్ట్రంలో బిఆరెస్ ప్రభుత్వం నియంత పాలనను తరిమికొట్టి మూడు నెలల క్రితమే ప్రజాపాలనను తెచ్చుకున్నామని అన్నారు. మూడు నెలల లోనే ముప్పై ఆరు వేల ఉద్యోగాలు కల్పించామని అన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్ట అధికారంలో ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. బూత్ స్థాయిలో పార్టీని పటిష్టపరిచేందుకు ప్రతి కార్యకర్త సైనికునిలా రాత్రిమ్బావళ్ళు కష్టపడాలని కోరారు. పార్టీలో అనేక మంది యితర పార్టీ లనుండి చేరేందుకు తహ తహలాడుతున్నారని,ఎవరు వచ్చిన పాత కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని, ఎవరుకుడా అధైర్య పడవద్దని ,కష్ట కాలంలో పార్టీ వెన్నంటే ఉన్న కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని అన్నారు, అనంతరం బిఆరెస్ పార్టీకి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్,ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి,గ్రంథాలయ మాజీ ఛైర్మన్ ఎర్రవోతు రాజేందర్, తో పాటు పలువురు కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలకు సీతక్క కాందువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావ్,ఖానాపూర్ ఎం ఎల్ ఏ బొజ్జ పటేల్,తదితరులు పాల్గొన్నారు

నిజాయితీ చాటుకున్న వృద్ధుడు

- పోగొట్టుకున్న గొలుసును అందచేత
- అందరూ అభినందిస్తుండగానే గుండెపోటుతో మృతి

హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) : ఆటోలో ఓ మహిళ పారేసుకున్న గొలుసును పోలీస్ స్టేషన్‌లో ఆమెకు అప్పగించిన ఓ వృద్ధుడు తరవాత కుప్పకూలి మరణించాడు. ఆ వృద్ధుడి నిజాయతీని మెచ్చుకుంటూ పోలీసులు, బాధితులు అభినందనలు చెబు తుండగానే అతడు కుప్పకూలిపోయాడు. ఆస్పత్రికి తరలించగా గుండెపోటుతో చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. షాహినాథ్‌గంజ్ సౌత్, వెస్ట్ డీసీపీ ఉదయ్ కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లకుంటకు చెందిన మేఘన హైకోర్టులో ఉద్యోగి. ఆటో బుక్‌చేసుకుని శుక్రవారం విధులకు వెళ్లారు. ఆటోదిగిన కొద్దిసేపటి తర్వాత మెడలోని 12 గ్రాముల బంగారు గొలుసు లేదని గుర్తించి, ఆటోలోనే పడిపోయి ఉండవచ్చునని ఫోన్‌ద్వారా భర్తకు సమాచారం అందించింది. బేగంబజార్‌కు చెందిన గోవింద్ రామ్ సోని (70)తో పాటు మరో ఇద్దరు మహిళలు అదే ఆటో ఎక్కారు. ఆటోలో బంగారు గొలుసును గమనించిన గోవింద్.. ఇది ఎవరిదని డ్రైవర్‌ను అడిగాడు. ఇంతకు ముందు ఆటోఎక్కిన మహిళదై ఉండొచ్చని డ్రైవర్ తెలిపాడు. డ్రైవర్‌కు గోవింద్‌రామ్ సోని తన ఫోన్ నంబర్ ఇచ్చి, ఆ గొలుసును తన వద్దే ఉంచుకున్నాడు. బాధితురాలు ఫోన్ చేస్తే తన నంబర్ ఇవ్వాలని చెప్పాడు. కొద్దిసేపటి తర్వాత మేఘన భర్త ఆటోడ్రైవర్‌కు ఫోన్ చేసి, గొలుసు గురించి వాకబు చేశాడు. మేఘన భర్తకు గోవింద్ రామ్ సోని నంబర్ ఇచ్చాడు. దీంతో మేఘన భర్త అతడికి ఫోన్ చేసి గొలుసు ఇవ్వాలని కోరగా, షాహినాథ్‌గంజ్ పోలీసుల సమక్షంలోనే అందజేస్తానని చెప్పాడు. భర్తతో కలిసి మేఘన పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. గోవింద్ రామ్ సోని కూడా వచ్చారు. పోలీసులు గొలుసును మేఘనకు అందజేశారు. అనంతరం గోవింద్ రామ్ సోని నిజాయితీని ఇన్‌స్పెక్టర్ ఎల్.బాలు చౌహాన్, బాధితురాలు అభినందిం చారు. ఆ ఆనందంలో ఉన్న గోవింద్ రామ్ సోని పోలీస్ స్టేషన్‌లోనే గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చనిపోయాడని నిర్ధారించారు. గోవింద్‌రామ్ సోని కుమారుడు గోపాల్ సోని ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. గోవింద్ రామ్ సోని స్టేషన్‌లో గుండె పోటుతో కుప్పకూలిన దృశ్యాలను చూసి అతడి కుటుంబసభ్యులు కన్నీరు మున్నీ రయ్యారు. పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు.

బీసీల డిమాండ్లు పరిష్కరించాలి

- రాజకీయ పార్టీలు బీసీలకు పది సీట్లు ఇవ్వాలి
- బీసీ జోడో యాత్రను ప్రారంభించిన కృష్ణయ్య

హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) : బీసీల డిమాండ్లు పరిష్కరించాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కోరారు. జాతీయ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బీసీ జోడో యాత్రలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు పది సీట్లు ఇవ్వాలని, బీసీ డిమాండ్లపై విధానపరమైన ప్రకటన చేసి తమ మేనిఫెస్టోలలో చేర్చాలని అన్నారు. 15 లక్షల ఉద్యోగాల భర్తీకి సానుకూలంగా ఉన్న పార్టీలకే మద్దతు ఇస్తామని, బీసీలకు టికెట్లు ఇచ్చిన పార్టీలకే ఎన్నికల్లో అండగా నిలుస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు తీరని అన్యాయం చేసిందని, సంపన్న వర్గాలకు పెద్ద పీఠవేసిందని మండిపడ్డారు. ఫీజు బకాయిలు, ఉపకార వేతనాల చెల్లింపులో రాష్ట్ర సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పేద, బలహీన వర్గాల విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్రలు పన్నుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి ప్రత్యేక బ్జడెట్ కేటాయించడానికి మనసు రావడం లేదని, ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తూ తీరని ద్రోహం చేస్తుందని విమర్శించారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని, 50 శాతం ఎంపీ స్థానాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, నందగోపాల్, రాజ్‌కుమార్, అంజి, ప్రవీణ్‌ముదిరాజ్, ఉదయ్, రోహిత్, నాగరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకుల అరెస్టు దుర్మార్గం

- వామపక్షాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిరసన

హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) : దేశంలోని ప్రతిపక్ష నాయకులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అరెస్టు చేయడం దుర్మార్గమని వామపక్ష పార్టీల నాయకులు విమర్శించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలకు నాయకత్వం వహించే ముఖ్యమంత్రులను అరెస్టు చేయడం నిరంకుశ ధోరణులకు నిదర్శనమని అన్నారు. ఢిల్లీ సీఎం కేజ్రివాల్ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అకౌంట్లను సీజ్ చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్లోని ఆర్టీసీ క్రాస్రోడ్స్ మోడీ ప్రభుత్వ నిరంకుశ చర్యలను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. 'మోడీ ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి, మోడీ హఠావో దేశ్కో బచావో, ఏక్ దో, ఏక్ దో మోడీ కో ఫేక్ దో' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఫ్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ఆధారంగా ఎన్నికైన మోడీ ఆ విలువలనే తుంగలో తొక్కుతున్నారనీ, నిరంకుశ పద్ధతుల్లో పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. మోడీనీ, బీజేపీని ప్రశ్నించే వారిని, విమర్శించే వారిని సహించడం లేదన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు చేసి తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్నారనీ, జైళ్లకు పంపుతున్నారని చెప్పారు. బీజేపీ బ్లాక్మెయిల్ ఎత్తుగడలకు లంగిపోతే ఎంతటి నేరస్తులైనా ఆ పార్టీలో చేరితే కేసులుండడం లేదన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కూటమిలో ఆప్ భాగస్వామ్య పార్టీగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి అని చూడకుండా కేజ్రివాల్ను అరెస్టు చేశారనీ, అంతకుముందు జార్ఖండ్ సీఎం హేమంత్ సోరేన్ ను అదే పనిచేశారని వివరించారు. ముఖ్యమంత్రులను అరెస్టు చేయడమనే కొత్త పద్ధతికి బీజేపీ తెరలేపిందన్నారు. రాజ్యాంగం, చట్టం, విలువలను పాటించకుండా బీజేపీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అకౌంట్లను సీజ్ చేసి ఎన్నికల క్యాంపెయిన్కు డబ్బుల్లేకుండా చేసిందన్నారు. బీజేపీని ఎవరు ప్రశ్నించినా ఇతర పార్టీలకూ ఇదే గతి పడుతుందంటూ ఓ హెచ్చరికగా ఉందని చెప్పారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, లౌకికవాదాన్ని కాపాడుకోవడానికి ప్రజలు పోరాడతారని అన్నారు. కేంద్రం తీరు మారకుంటే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్పషా మాట్లాడుతూ కేజీవాల్ను అరెస్టు చేయడం సిగ్గుచేటనీ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. 400 సీట్లు వస్తాయని ప్రచారం చేస్తున్నారు. కానీ బీజేపీకి 200 సీట్లు కూడా రావని చెప్పారు. హ్యాట్రిక్ సాధించే అవకాశం లేదన్నారు. బీజేపీ నిరంకుశ విధానాలను ప్రజలు గమనిస్తున్నారనీ, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని ఓడిస్తారని వివరించారు. పేదరికం, మీడియా స్వేచ్ఛలో భారత్ వెనుకబడి ఉందని అన్నారు. సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె గోవర్ధన్, ఆరెస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చలపతిరావు, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ హిందువులను రెచ్చగొట్టి మతరాజ్యాన్ని స్థాపించాలని మోడీ భావిస్తున్నారని చెప్పారు. రాజ్యాంగం ప్రకారం పాలన సాగించకుండా ప్రజలను విభజిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 1975 నాటి ఎమర్జెన్సీ పరిస్థితులు దేశంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియా కూటమిని బలహీనపరిచే చర్యల్లో భాగంగానే కేజీవాల్ను అరెస్టు చేశారని చెప్పారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాల మల్లేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి, టి సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్, ఆర్ శ్రీరాంనాయక్, టి స్కైలాబ్బాబు, జె బాబురావు, అరుణజ్యోతి, లెల్లెల బాలకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, న్యూడెమోక్రసీ నాయకులు అనురాధ, మండల వెంకన్న, అరుణ, కోటేశ్వరరావు, మహేష్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24 మార్చి 2024

క్షయని తరిమికొడదాం

డాక్టర్ రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త 24 మార్చ్ 1882లో క్షయ వ్యాధికి కారణమయ్యే బాక్టీరియంను కనుగొని ప్రకటించిన రోజును పురస్కరించుకొని ఈ దినాన్ని ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంగా ప్రతీ సంవత్సరం ఒక్కో థీమ్ తో ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ' అవును ! మనం టీబీని అంతం చేయగలం! ' అనేది ఈ సంవత్సరం థీమ్. 1882 నుండి ఈ వ్యాధిని నిర్ధారించి నయం చేయడానికి ఒక మార్గం లభించింది. క్షయ వ్యాధి మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియ వల్ల వస్తుంది. ఇది తరచుగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. ఊపిరితిత్తుల క్షయ ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసినప్పుడు ఆరోగ్యకరమైన వ్యక్తికి సోకుతుంది. ఇది గాలి ద్వారా వ్యాపిస్తుంది. ఇన్ఫెక్షన్ సోకడానికి వ్యాధి కారక సూక్ష్మక్రిములను మాత్రమే పీల్చాలి.



ప్రతి సంవత్సరం సుమారు ఒక కోటి మంది ప్రజలు క్షయవ్యాధి బారిన పడుతున్నారు.15 లక్షలు మంది మరణిస్తున్నారు. ఇది ప్రపంచంలోని అంటు వ్యాధులతో మరణించే జబ్బులలో అగ్ర స్థానంలో ఉంది. ఈ వ్యాధి ఎక్కువగా మధ్య ఆదాయ దేశాలలో కనిపిస్తుంది. ప్రతి సంవత్సరం సుమారు ఒక కోటి మంది ప్రజలు క్షయవ్యాధి బారిన పడుతున్నారు.15 లక్షలు మంది మరణిస్తున్నారు. ఇది ప్రపంచంలోని అంటు వ్యాధులతో మరణించే జబ్బులలో అగ్ర స్థానంలో ఉంది. ఈ వ్యాధి ఎక్కువగా మధ్య ఆదాయ దేశాలలో కనిపిస్తుంది. బంగ్లాదేశ్, చైనా, ఇండియా, ఇండోనేషియా, నైజీరియా, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, దక్షిణాఫ్రికా దేశాలలో ఎక్కువగా ఈ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. హెచ్ఐవి, పోషకాహార లోపం, మధుమేహం, తక్కువ వ్యాధి రోగనిరోధక శక్తి ఉన్న వారు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ క్షయ నివేదిక 2023 ప్రకారం 192 దేశాలలో 2022లో 75 లక్షల మంది ప్రజలు క్షయతో బాధపడుతున్నారు. 1995 నుండి ఇప్పటి వరకు నమోదైన గణాంకాలలో ఇదే అత్యధికం. సంవత్సరానికి 100,000 జనాభాకు నమోదైన కొత్త కేసులును సంభవం రేటు అంటారు. ఈ రేటు 2020 మరియు 2022 మధ్య 3.9% పెరిగింది.

మన దేశంలో పరిస్థితి: మనదేశంలో 2022లో 2 28.2 లక్షలు కేసులు నమోదయ్యాయి. కేసు, మరణాల నిష్పత్తి 12 శాతంగా ఉంది. మరణించిన 3,42,000 లలో హెచివి లేని వారు 3,31,000 మంది హెచ్ఐవి ఉన్నవారు 11,000 మంది ఉన్నారు. క్షయ వ్యాధికి చికిత్స తీసుకున్న వారు 80 శాతంగా ఉంది. ఇది ముందరి సంవత్సరం కంటే 19 శాతం ఎక్కువ. దేశం యొక్క ప్రయత్నాల ఫలితంగా 2022లో ఈ వ్యాధి సోకినవారు 2015 కంటే 16% తగ్గింది. ప్రపంచ సగటు 8.7 శాతం కంటే రెండింతలు తగ్గడం గమనించదగ్గ విషయం. భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ఇదే కాలంలో మరణాలు కూడా 18% తగ్గాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయాలు: ప్రపంచ ఆరోగ్య సంస్థ 2035 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఈ మహమ్మారిని అంతం చేయాలనే లక్ష్యం పెట్టుకుంది. 2035 నాటికి 2015తో పోలిస్తే మరణాల సంఖ్యను 95%, సంభవం రేటు 90% నకు తగ్గించాలని , ఇంకా విపత్కర ఖర్చులను ఎదుర్కొంటున్న ప్రభావిత కుటుంబాలు పూర్తిగా లేకుండా ఉండేటట్లు లక్ష్యంగా పెట్టుకుంది.

(మార్చ్ 24 అంతర్జాతీయ క్షయ నివారణా దినోత్సవం సందర్భంగా..)

జనకమోహన్‌రావు దుంగ
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

ప్రజాస్వామ్యం పరిహాసం!

ప్రజాస్వామ్యం అంటేనే దేశంలో పరిహాసం అయిపోయింది. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగం కు గౌరవం, విలువ అస్సలు లేదు! ప్రపంచం మన వైపు చూస్తున్నది అనే భయం, సిగ్గు లేదు! పైగా మొత్తం ఇండిపెండెంట్ గా ఉండే అన్ని రంగాలను తమ పవర్ ద్వారా చేతిలో పెట్టుకుని, నియంతృత్వం కొనసాగిస్తున్నది కేంద్రం!నోరు తెరిస్తే అబద్ధమే! నిజాన్ని దూరం పెట్టేసారు. మొత్తంగా విద్వేశాలను రెచ్చగొట్టే ఉపన్యాసాలు మాటలే! ఈ అబద్ధం పని అయిపోడానికి వచ్చింది అని నార్త్ ఇండియా లోని జనం మాట్లాడడం కొంత ఊరటను ఇచ్చే విషయంగా పేర్కొనవచ్చు! ఇక విషయానికి వద్దాం! ఝార్ఖండ్ సీఎం హేమంత్ సురేన్ ను జైల్లో పెట్టేస్తారు. అక్కడ సీఎం గా చంపఫన్ సారెన్ సీఎం గా ప్రమాణం చేస్తారు.గురువారం రాత్రి ఢిల్లీ సీఎం కేజీరీ వాల్ ను అరెస్ట్ చేస్తారు. ఏడాది కాలంగా ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనోజ్ సిసోడియా, నెలలుగా మాజీ మంత్రి సత్యేంద్ర జైన్, ఎంపీ సంజయ్ సింగ్ జైలులో ఉన్నారు. ప్రశ్నించిన పౌరహక్కుల నేతలు, జర్నలిస్ట్ లు సైతం జైలులో ఉన్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డికే శివకుమార్ నెల రోజులు జైలు లో ఉండి వచ్చారు. ఇటీవల ఆయన కేసును కోర్ట్ కొట్టేసింది. నిజానికి ఈ కేసులలో జీరో పాయింట్ ఐదు శాతం కన్నా తక్కువ కేసులే నిలబడు తున్నాయి! కేవలం తమకు వ్యతిరేకం గా ఉన్న వారిని, విపక్ష నేతలను వేధించడానికే ఇలా విచారణలు, జైల్లో పెట్టడం అనేది స్పష్టంగా కనిపిస్తున్నది!

ఈడీ కేసులు ఉన్న వారు ఇక బిజెపి లో చేరి పోతే నారాయణ్ రాణే, చగన్ బుజ్ బల్,అజిత్ పవార్, హేమంత్ బిస్వ శర్మ లాంటి వారి పై కేసులు ఖతం!పైగా పదవులు లభించాయి. మధ్యప్రదేశ్ లో బీజేపీ కేంద్ర మంత్రి నరేంద్ర తోమర్ కొడుకు వందల కోట్ల రూపాయల డీల్ లు బయటపడ్డాయి. కర్ణాటక లో బీజేపీ నేత ఇంటిలో కోట్ల రూపాయలు దొరికాయి,అజిత్ పవార్, సుబెన్దు అధికారి ల మీద కేసులు హుష్ కాకి అయ్యాయి.కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ అకౌంట్స్ ఫ్రీజ్ చేశారు.ఆ పార్టీ కి ఎన్నికల్లో ఖర్చుకు డబ్బు లు లేకుండా చేయడం కోసం ఇది పెద్ద వ్యూహం, కుట్ర గా స్పష్టంగా కనిపిస్తుంది. దేశం లో గత ఎన్నికల్లో పోల్ అయిన ఓట్లలో 20 శాతం కాంగ్రెస్ కు వచ్చాయి. అలాగే 20 శాతం కన్నా అధికంగా రిప్రెసెంట్ చేస్తోన్న పార్టీ అకౌంట్స్ సీజ్ చేయడం ను ఏమంటాము?అంతకు ముందే 210 కోట్లు ఐటి పేరిట జప్తు చేసేస్తారు.

బేటీ, బేటా! నహీ!రేపిస్ట్ లు కావాలి!

మర్డర్ కేసులలో యావజ్జీవ శిక్ష లు పడిన బాబాలకు, బీజేపీ సానుభూతి పరులకు నెలల తరబడి పేరోల్ ఇస్తారు. శిక్షలు మాఫీ చేస్తారు.స్త్రీలను అవమానాలకు గురి చేసే బీజేపీ నేతలకు మద్దతుగా నిలబడుతారు!ఇదేనా? బేటీ పడావో, బేటీ బచావో, అంటే? బేటికి రక్షణ లేదు! నిరుద్యోగ బేటా కు ఉద్యోగం లేదు!బీజేపీ కి మాత్రమే 8,250 కోట్ల ఎలక్టోరోల్ బాండ్ ఫండ్స్ వస్తాయి. చివరికి కేజీరీ వాల్ ను అరెస్ట్ చేసిన కేసులో అప్రూవర్ గా మారిన శరత్ రెడ్డి కంపెనీ నుంచి బీజేపీ చందా వసూలు చేస్తుంది.దాదాపు 30 కోట్ల బాండ్లను కొనుగోలు చేసినట్లు తెలుస్తున్నది. ఈడీ, ఐటి, సిబిఐ రైడ్ లు జరిగిన కొద్ది రోజుల్లోనే, ఆయా కంపెనీల వాళ్ళు ఎలోక్ట్రాల్ బాండ్స్ కొంటారు. అవి బీజేపీ ఖాతాలోకి వెలుతాయి!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

కేజీరీ వాల్ టార్గెట్ గా!

పది ఏండ్ల నుంచి కేజీరీ వాల్ ను టార్గెట్ చేయడం ఏమిటి? బీజేపీ కి పంజాబ్ ఆమ్ ఆద్మీ పార్టీ కైవసం కావడం మింగుడు పడని విషయం!ఢిల్లీ లోనూ ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ఉండడం, మేయర్ ఎన్నికల్లోను డిఫీట్లు, పార్టీ పాపులారిటీ తగ్గక పోవడం, ఇండియా కూటమి లో ఆమ్ పార్టీ చేరడం బీజేపీ కోపం ను మరింత ఎక్కువ చేసింది. పార్లమెంట్ ఎన్నికల్లో కూడ కేజీరీ వాల్ దేశం అంతా తిరుగుతాడు, నిలువరించాలి, ఇప్పుడు వారికి లిక్కర్ స్కాం కేజీరీ వాల్ అరెస్ట్ కు తురుపు ముక్క అయ్యింది.ఎన్నికల ముందు ఈ అరెస్టులు, దాడులు దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం ఉద్యమం దిశన ప్రజలు,సర్కార్ ను ప్రశ్నించే దిశన,కదిలే విధంగా పరిస్థితులు వస్తున్నాయి.

గట్టి పడుతున్న ఇండియా కూటమి

కాంగ్రెస్ తో కూడిన ఇండియా కూటమిని, అందులోని భాగస్వామ్య పార్టీల నేతలను ఈడీ, సిబిఐ, ఐటి కేసులతో, జైల్లో పెట్టి బలహీన పర్చాలని కేంద్రం భావించిందో, ఇప్పుడు ఆ చర్య బీజేపీ కి ఎన్నికల్లో పెద్ద అడ్డుకట్ట గా పరిణమించే పరిస్థితి కనిపిస్తుంది.కేజీరీ వాల్ అరెస్ట్ బీజేపీ కి పిరం అయ్యో పరిస్థితి ఉంది. ఇండియా కూటమి లోని వామపక్షాలు సహా అన్నీ పార్టీలు ఒక్కటి అయి అరెస్ట్ ను ఖండించడమే కాకుండా ఆమ్ పార్టీ కి అండగా ఉంటామని అన్నారు. ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం ఉద్యమించాలని నాయకులు పేర్కొన్నారు. విపక్షాల నేతలను జైల్లో పెట్టి ఎన్నికలకు వెళ్లడం బీజేపీ కి చాలా పెద్ద దెబ్బ తగిలే పరిస్థితి వచ్చింది, అంటే అతిషయోక్తి కాదు!

ఓట్ల కోసం కోట్లు ఖర్చు చేస్తున్న రాజకీయ పార్టీలు!

భారతదేశంలో ఎన్నికలు ఇటీవలి సాధారణ ఎన్నికల కోసం, 2019 భారత సాధారణ ఎన్నికలను చూడండి. రాబోయే సాధారణ ఎన్నికల కోసం, 2024 తదుపరి భారత సాధారణ ఎన్నికలను చూడండి. భారతదేశం దాని రాజ్యాంగం ద్వారా నిర్వచించబడిన పార్లమెంటరీ వ్యవస్థను కలిగి ఉంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల మధ్య అధికారం పంపిణీ చేయబడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. భారత రాష్ట్రపతి దేశం ఉత్సవ దేశాధినేత, భారతదేశంలోని అన్ని రక్షణ దళాలకు సుప్రీం కమాండర్-ఇన్-చీఫ్. లోక్‌సభకు జరిగే జాతీయ ఎన్నికలలో మెజారిటీ ఉన్న పార్టీ లేదా రాజకీయ కూటమికి నాయకుడు భారత ప్రధానమంత్రి ప్రధానమంత్రి భారత ప్రభుత్వ కార్యనిర్వాహక శాఖకు నాయకుడు ప్రధానమంత్రి భారత రాష్ట్రపతికి ముఖ్య సలహాదారు, కేంద్ర మంత్రి మండలి అధిపతి, భారతదేశం ప్రాంతీయంగా రాష్ట్రాలు (కేంద్రపాలిత ప్రాంతాలు)గా విభజించబడింది, ప్రతి రాష్ట్రానికి రాష్ట్ర అధిపతిగా గవర్నర్ ఉంటారు, అయితే కార్యనిర్వాహక అధికారం ప్రాంతీయ పార్టీ లేదా రాజకీయ కూటమికి నాయకుడు అయిన ముఖ్యమంత్రిపై ఉంటుంది. ఆ రాష్ట్రంలో కార్యనిర్వాహక అధికారాలను వినియోగించే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు అని పిలవబడే ఎన్నికలు, సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో కార్యనిర్వాహక అధికారాలను కలిగి ఉంటారు. రాష్ట్ర, కేంద్ర దృష్టికి అవసరమైన విషయాలపై భారత ప్రధాన మంత్రి లేదా వారి మంత్రులతో సంయుక్తంగా పని చేస్తారు. కొన్ని కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా అసెంబ్లీని ఎన్నుకుంటాయి. ప్రాదేశిక ప్రభుత్వాన్ని కలిగి ఉంటాయి. ఇతర (ప్రధానంగా చిన్న) కేంద్రపాలిత ప్రాంతాలు భారత రాష్ట్రపతిచే నియమించబడిన వ్యక్తిచే పాలించబడతాయి. భారత రాష్ట్రపతి ప్రతి రాష్ట్రంలో వారి నియమిత గవర్నర్ల ద్వారా చట్ట పాలనను పర్యవేక్షిస్తారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికైన ప్రతినిధులు శాంతియుత వాతావరణాన్ని సృష్టించడంలో విఫలమైనప్పుడు తాత్కాలికంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి కార్యనిర్వాహక అధికారాలను వారి సిఫార్సుపై తీసుకోవచ్చు. మరియు గందరగోళంగా దిగజారింది. భారత రాష్ట్రపతి అవసరమైతే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి, కొత్త ఎన్నిక నిర్వహిస్తారు.

ఎన్నికల ప్రచారానికి మార్గదర్శకాలు సరే ! రాజకీయ పార్టీల అకృత్యాలను అడ్డుకోవడానికి చర్యలేవి నిబంధనలు తుంగలో తొక్కి అవినీతికి పాల్పడి కోట్లాది రూపాయల ధనాన్ని అడ్డగోలుగా ఖర్చు చేసినా పట్టించుకోరేందుకు. అసెంబ్లీకి 40 లక్షలు లోక్సభకు95 లక్షల నిబంధన మొక్కుబడి మాత్రమేనా! త్వరలో జరగనున్న 18వ లోకసభ తో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ 16 మార్చి 2024 నాడు వెలువడిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రచారానికి సంబంధించి మార్గదర్శకాలను జారీ చేస్తూ కులం మతం పేరుతో ఓటు అడగరాదని కులమత తత్వాన్ని రెచ్చగొట్టకూడదని హెచ్చరిక చేయడం జరిగింది. 44 రోజులపాటు ఏడు విడతలుగా 19 ఏప్రిల్ నుండి జూన్ 1 వరకు జరిగే ఈ ఎన్నికలకు సంబంధించి సుదీర్ఘ ఎన్నికల కసరత్తును ప్రకటించిన నేపథ్యంలో రోడ్ షోలలో పటాకులు కాల్చవద్దని అధికారిక వాహనాలను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించవద్దని కాన్వాయ్ లో పది వాహనాల కంటే మించి ఉండకూడదని ఖచ్చితమైన నిబంధనలు జారీ చేయడం గమనార్హం. రోడ్డు షోలను సెలవు రోజుల్లో నిర్వహించడమే కాకుండా రాత్రి పొద్దుపోయే వరకు కాకుండా ఇతర సమయాల్లో ర్యాలీలు నిర్వహించడంతోపాటు, దవాఖానలు బ్లడ్ బ్యాంకులు ట్రామా కేర్ సెంటర్ల దగ్గర రోడ్ షో నిర్వహించవద్దని, రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయకుండా వాహనాలు వెళ్లేందుకు అనుమతించాలని , రోడ్ షోలలో ఎంతమంది పాల్గొంటున్నారు అనేది ముందుగానే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు పత్రికా ప్రకటనల ద్వారా తెలుస్తున్నది. ఒక బైక్ మీద ఒక జెండాను మాత్రమే పెట్టుకోవాలని జెండా సైజు కూడా ఒక అడుగు ౨ అర అడుగు మాత్రమే ఉండాలని జండా కర్ర మూడు అడుగుల కంటే ఎక్కువ ఉండకూడదు అని నిర్దేశించింది. గరిష్టంగా బ్యానర్ సైజు 6 ౨ నాలుగు అడుగులు మాత్రమే ఉండే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు పాఠశాల విద్యకు ఆటంకం కలగకుండా పాఠశాలలు కళాశాలలో సభలు సమావేశాలు నిర్వహించవద్దని ఒకవేళ నిర్వహిస్తే ఆ పాఠశాలల నుంచి ముందుగానే అనుమతి తీసుకోవాలి అని హెచ్చరించడం జరిగింది. ఇక దేవాలయాలు చర్చిలు, మసీదులు, గురుద్వారాలు వంటి ఆధ్యాత్మిక కేంద్రాలను ఎన్నికల ప్రచారానికి వినియోగించడానికి వీలులేదని ఆదేశించింది. వ్యక్తిగత దూషణలు విమర్శలతో పాటు అభ్యంతరకర మెసేజ్లను ఓటర్లకు పంపి ప్రలోభ పెట్టకూడదని కూడా ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇక తాత్కాలికంగా ప్రారంభించే పార్టీ కార్యాలయాలు కూడా పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పైబడి దూరంలో ఉండాలని హెచ్చరించడం గమనార్హం. ఈ నిబంధనలన్నీ రాజకీయ పార్టీలకు వర్తింప చేస్తూ కఠిన ఆదేశాలు ప్రకటించినట్లు కనిపించినప్పటికీ ఎన్నికల క్రమములో నిబంధనలను ఉల్లంఘించినప్పటికీ అంతకుమించి ఎన్నికల వ్యయ పరిమితిని దాటి కోట్ల రూపాయలను విచ్చలవిడిగా ఖర్చు చేసినప్పటికీ ఎన్నికల సంఘం చూసి చూడనట్లు వ్యవహరించడమే ఆందోళన కలిగిస్తున్న విషయం . సక్రమమైన ఎన్నికల నిర్వహణ లేని కారణంగా మరొకవైపు ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ స్వయం ప్రతిపత్తి గల సంస్థ అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్నది అని విమర్శ వెల్లువెత్తుతున్న తరుణంలో అధికార పార్టీకి వత్తాసు పలికిందని ఆరోపణలు సర్వత్రా వినబడుతున్నాయి. ఈ క్రమంలో ఎన్నికల సంఘం యొక్క సమర్థత ప్రశ్నార్థకం కావడాన్ని గమనించవచ్చు .ఇక ఎన్నికల సందర్భంగా ఖర్చు చేసే డబ్బు ఒక అకౌంట్ నుంచి లక్ష రూపాయలు డిపాజిట్ చేసిన విత్ డ్రా చేసిన ఆ వివరాలను ఎన్నికల సంఘానికి అందించాలని బ్యాంకులకు సంఘం సూచించింది. ఒక అకౌంట్ నుంచి అనేక బ్యాంకు అకౌంట్లకు డబ్బులు జమ చేసిన అభ్యర్థి లేదా వారి కుటుంబ సభ్యులు ఎవరైనా లక్ష రూపాయల కంటే ఎక్కువగా నగదు డ్రా చేసి ఉంటే ఆ సమాచారాన్ని కూడా అందించాలని కేంద్ర ఎన్నికల సంఘం 19 మార్చ్ 2024 నాడు బ్యాంకులను కోరినట్లు తెలుస్తుంది .

నిబంధనలు కఠినతరం సరే. ఎన్నికల్లో అవినీతి మాటేమిటి .ఇప్పటికే లోక్సభలో 83 శాతం మంది రాజ్యసభలో 36 శాతం మంది చట్టసభల సభ్యులు నేర చరిత్ర కలిగిన వాళ్లున్నారని గణాంకాలు చెబుతుంటే ఆ సభ్యులు ఏ వర్గ ప్రయోజనం కోసం పనిచేస్తారో అర్థం చేసుకోవచ్చు. మరి అలాంటప్పుడు 17వ లోక్సభ ముగిసి 18వ లోక్సభకు సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేర చరిత్ర లేకుండా ప్రజలకు సేవ చేయగలిగే నిబద్ధత కలిగిన అభ్యర్థులను ఎన్నుకోవడానికి సంబంధించి ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరించినప్పుడు మాత్రమే ప్రజాస్వామ్య ఫలాలు ప్రజలకు అందుతాయి. ఎన్నికల్లో పరిమితిని మించి డబ్బు విచ్చలవిడిగా కుమ్మరించి ఓటర్లను ప్రలోభ పెట్టడంతో పాటు అనేక అవినీతి పద్ధతుల్లో కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నా ఎన్నికల సంఘం ఎక్కడ కూడా అడ్డుకున్న దాఖలా ఇంతవరకు కనిపించలేదు . అరకొరగా ఎన్నికల సమయంలో కార్లలో డబ్బు, బంగారం, ఆభరణాలు పట్టుకోవడమే తప్ప అభ్యర్థులు మించి చేసిన ఖర్చు పైన ఎక్కడ కొరడా జులిపించిన దాఖల అంతగా కనిపించకపోవడం బాధాకరం. అదే సందర్భంలో ఎన్నికల సంఘం యొక్క స్వయం ప్రతిపత్తిని కాపాడడానికి అన్ని రాజకీయ పార్టీలు కూడా సహకరించకపోవడం, నేరచరిత్ర ఉన్నవాళ్లను అభ్యర్థులుగా ప్రతిపాదించడం, స్వప్రయోజనాలకు రాజకీయ పార్టీలు ఎంతకైనా తెగించడంతో పరిమిత అధికారాల చక్రబంధంలో ఉన్న ఎన్నికల సంఘం అరాచకాలు అక్రమాలు దురాగతాలను సమర్థవంతంగా అడ్డుకోలేకపోతున్నది. ఈ సమయంలో ఎన్నికల సంఘం ఉన్న చట్టాలతోపాటు కావలసినటువంటి చట్టాల కోసం కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటుకు సిఫారసు చేయడంతో పాటు 1990- 96 మధ్యకాలంలో ఎన్నికల ప్రధాన అధికారిగా ఉన్న టిఎన్ శె షన్ గారి యొక్క చొరవ, తీసుకున్న కఠిన చర్యలను ఒక్కసారి మనాణం చేసుకుంటే మంచిది. అంతేకాకుండా వ్యయ పరిమితి మించిన అభ్యర్థుల పైన కఠిన చర్యలు తీసుకోవాలి. డబ్బులు కుమ్మరించినట్లు ప్రజలకు ఓటర్లకు ఎరచూపినట్లు దొరికిన ఆధారాలతో వెంటనే అభ్యర్థుల అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలి. అలాగే ఆ రాజకీయ పార్టీకి తగిన ఆదేశాలు జారీ చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. సామాన్యులు కూడా ఎన్నికల్లో పోటీ చేసి చట్టసభలలోకి రావాలంటే ప్రస్తుతం ఉన్నటువంటి ఎన్నికల వ్యయపరిమితిని భారీగా తగ్గించి నామమాత్రపు ప్రచారం ఆర్భాటాలకు అవకాశం లేనటువంటి విధంగా నియంత్రణ విధించగలిగితే పేదవాడు కూడా ఈ దేశాన్ని పరిపాలించగలడు అని రుజువు చేయవచ్చు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ వాహనాలు ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకున్న సందర్భాలు ప్రత్యక్షంగా చూసినప్పటికీ మందలించకపోవడం, చర్యలు తీసుకోకపోవడం, చూసి చూడనట్లు వ్యవహరించడం వంటి లోపాలను స్పష్టంగా గమనించవచ్చు . అభ్యర్థులను ప్రతిపాదించే సమయంలో నేర చరిత్ర ఉంటే అడ్డుకోవడానికి ఎన్నికల సంఘం తగు ఏర్పాట్లు చేసినట్లయితే చట్టసభల్లోకి నిర్దోషులైన సేవా తత్పరులు మాత్రమే వెళ్లే అవకాశం ఉంటుంది. ఎన్నికల ప్రచారానికి సంబంధించి విడుదల చేసిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించినట్లయితే కొంతైనా మెరుగైన పరిస్థితులను చూడవచ్చు. కులం మతం పేరుతో రాజకీయ పార్టీలు ప్రత్యేక సమావేశాలను పెట్టి ఓట్లు అడుగుతున్నప్పటికీ అడ్డుకున్న దాఖలాలు లేవు. ప్రార్థన స్థలాలను కూడా ప్రచారానికి వాడుకున్న సందర్భాలు కోకోల్లలు. మొక్కుబడి మార్గదర్శకాలు కాదు. రాజకీయ పార్టీల స్వార్థపర అకృత్యాలకు అడ్డుకట్ట వేయడమే ప్రధానం కావాలి. అక్కడ అధికార ప్రతిపక్షాలతో సహా ఎవ్వరికి రాజీ పడకుండా స్వయం ప్రతిపత్తితో పనిచేసి దోషులను శిక్షించడం ప్రధానము కావాలి . గతంలో తెలంగాణ రాష్ట్రం హుజరాబాద్ ఉపఎన్నికలో అధికార పార్టీ వాళ్లు తమకు డబ్బులు ఇవ్వలేదని బహిరంగంగా వీధుల్లో నిరసన తెలిపినప్పటికీ ఎన్నికల సంఘం అడ్డుకోకపోవడం, స్పందించకపోవడం, రాజకీయ పార్టీలు ఇంటింటికి చేసిన ఖర్చును అంచనా వేయకుండా మొక్కుబడిగా నిర్లిప్తంగా వ్యవహరించిన తీరు మనందరికీ తెలిసిందే. అన్ని రాజకీయ పార్టీలు కూడా సమర్థవంతమైన ప్రజా ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి ఎన్నికల నిర్వహణ కీలకమని అంగీకరించి ఎన్నికల సంఘానికి ఉన్న స్వయం ప్రతిపత్తిని కాపాడే క్రమంలో మరిన్ని కఠిన చట్టాలను పార్లమెంట్ ద్వారా ఆమోదించినప్పుడు మాత్రమే ఎన్నిక ల సంఘం పకడ్బందీగా ఎన్నికలను నిర్వహించగలదు . ఆ వైపుగా అన్ని వర్గాలలో చైతన్యం సామాజిక బాధ్యత గుర్తించగలగాలి.

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

విప్లవోద్యమ వేగుచుక్క కామ్రేడ్ కానుసన్యాల్!

మార్చి 23వ తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. 200 సంవత్సరాల పాటు భారతదేశాన్ని దోపిడీ చేసిన బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడుతూ ఉరి తీయబడిన భగత్ సింగ్, రాజగురు ,సుఖదేవుల, వర్ధంతి. నక్సలైట్ ఉద్యమ నిర్మాత కాను సన్యాలు వర్ధంతి మార్చి 23 కావటం యాదృచ్ఛికమే. స్వాతంత్రా నంతరం ఒక మానవుని మరొక మానవుడు దోచుకోవటానికి వీలులేని, కులాలు, మతాలు లేని నవ మానవ సమ సమాజ కమ్యూని స్టు సమాజం కొరకు పోరాడిన నక్సలైట్ నాయకుడు కానుసన్యాలు మరణించిన రోజు. నక్సలైట్ అనే పదం పుట్టుకకు కాను సన్యాలు కారణం అంటే అతిశయోక్తి కాదేమో! భారత దేశంలో మూడవ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ (ఎం.ఎల్) ను1969 మే ఒకటవ తేదీన కలకత్తా మహానగరంలో లెనిన్ పుట్టినరోజున 1969 ఏప్రిల్ 22న సిపిఐ(ఎం.ఎల్)ఏర్పడినట్లు ప్రకటించిన మొట్టమొదటి నక్సలైట్ కామ్రేడ్ కాను సన్యాల్.

పశ్చిమబెంగాల్ రాష్ట్రం దార్జిలింగ్ జిల్లా సిలుగురి డివిజన్ నక్సల్ బరి గ్రామంలో భూమిలేని నిరుపేద టీ ఆకు రైతులు భూమి కొరకు వేసిన పొలికేక నక్సలైట్ అనే పద ఆవిర్భావానికి కారణమైంది. ఆ పోరాటానికి నాయకత్వం వహించిన వారిలో చారు మజుందార్, కాను సన్యాల్, జగత్ సంతాల్, కోకన్ మజుందార్ మొదలగు వారు. నక్సల్ బరి రైతాంగ పోరాటాన్ని నిర్మించిన వారిలో కానుసన్యాలు ప్రథముడు.1967 సంవత్సరం మే నెల 24వ తేదీన తేయాకు భూమిలేని రైతులు జరిపిన మహత్తర పోరాటంపై వామపక్ష పార్టీలు కూడా భాగస్వామ్యంగా ఉన్నటువంటి, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఆ పోరాటంపై కాల్పులు జరిపి ఏడుగురు రైతులను ఇద్దరు పసిపిల్లలతో సహా పొట్టన పెట్టుకున్నది. నక్సల్ బరి ఆ పోరాట పొలికేక భారతదేశ వ్యాప్తంగా కమ్యూనిస్టులు అధికారంలో ఉంటే ఈ రాజ్యాంగ పరిధిలో న్యాయం చేయగలరా? లేదా? అనే సిద్ధాంత చర్చ పెద్ద ఎత్తున సాగింది.

1964లో సిపిఐ నుండి సిద్ధాంత పరంగా విడిపోయిన సిపిఐ(ఎం) పార్టీలో, పార్టీ శ్రేణుల్లో దేశవ్యాప్తంగా పెద్దచర్చకు దారితీసింది. పార్లమెంటరీ వ్యవస్థపైనా, భారత రాజ్యాంగం యొక్క స్వభావం పైన, ఎన్నికల వ్యవస్థ పైన, భారత రాజ్యాన్ని పరిపాలిస్తున్న బడా బూర్జువా దళారి పెట్టుబడిదారీ వర్గం పైన మహత్తర చర్చ సాగింది. అదే కాలంలో దేశంలో వివిధ ప్రాంతాల్లో అనేక రైతాంగ గిరిజన పోరాటాలు ముందుకొచ్చాయి.

కామ్రేడ్ కానుసన్యాల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విడదీయలేని సంబంధం ఉన్నది. శ్రీకాకుళ పోరాటాన్ని బలపరిచినటువంటి వామపక్ష వాదులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని కూలదోస్తున్నారని పార్వతీపురం కుట్ర కేసును బనాయించింది. ఈ కేసులో ఏడు సంవత్సరాలకు పైగా కానుసంయాలు విశాఖపట్నం సెంట్రల్ జైలులో ఉన్నారు. మొత్తం ఆయన జీవితములో పదు నాలుగు సంవత్సరాలకు పైగా జైలు జీవితం అనుభవించారు. ఆ కుట్ర కేసులో ప్రముఖ పార్లమెంటేరియన్ కొల్లా వెంకయ్య, కాను సన్యాల్, చారు మజుందార్, నాగభూషణం పట్నాయక్, భువన మోహన పట్నాయక్, వెంపటాపు సత్యనారాయణ

ఎన్నికలకు అధికారులు సమాయత్తం కావాలి

- లోక్ సభ ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం
- రౌడీ షీటర్లు,సస్పెక్ట్ సీటర్ల ను బైండోవర్ చేయాలి
- రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి

మల్కాజిగిరి,మార్చి 23 (జనం సాక్షి)

త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల సందర్భంగా క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి నేరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏసిపి నోడల్ అధికారిగా వ్యవహరించాల్సి ఉంటుంది కాబట్టి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పార్టీల బహిరంగ సమావేశాలు, ర్యాలీల వంటి అన్ని అనుమతులను జాగ్రత్తగా జారీ చేయాలని, ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల ర్యాలీలకు అనుమతించే విషయంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి చట్టాలు, సెక్షన్ల మీద అధికారులు మరియు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందితో శిక్షణా సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు.రాచకొండ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పార్టీల ఊరేగింపు, ప్రచారం వంటి కార్యక్రమాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే వారిని, వివిధ వర్గాల మధ్య చిచ్చు పెట్టేలా ఉద్దేశ పూర్వక వ్యాఖ్యలు చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ఎలక్షన్స్ సమయంలో సమస్యలను సృష్టించిన వారిపై పూర్తి నిఘా ఉంచాలని,రౌడీ షీటర్లను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు.ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టించే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు,వీడియోలు వైరల్ చేసే విషయాలు,చిన్న విషయాలైనా ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తమ పరిధిలో ఉన్న పెండింగ్ ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులు మరియు పొక్సో కేసులను త్వరగా విచారించి దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ,ఎస్బి డీసీపీ కరుణాకర్, ఎలక్షన్ సెల్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, వివిధ జోన్ల నోడల్ ఏసిపిలు, ఐటి సెల్ ఏసిపి నరేందర్ గౌడ్, ఏసిపి ఎస్బి శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ ముందు ధర్నా చేసిన కార్మికులు

షామీర్ పేట్ మార్చి 23 (జనం సాక్షి):

బకాయి వేతనాలు చెల్లించాలని మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ పంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ ముందు ఆందోళన చేశారు. తమకు ప్రభుత్వం బకాయి పడ్డ నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాలు చెల్లించాలని అధికారులను కోరితే అకౌంట్లో డబ్బులు లేవని సమాధానం చెబుతున్నారని కార్మికులు వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు రావలసిన వేతనాలను చెల్లించి తమని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆంజనేయులు ఉప్పలయ్య రఘు, రాములు సుగుణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతుంది

నిర్బంధాలు ఎక్కువైతే తిరుగుబాటు తప్పదు

సిపిఐ కార్యదర్శి జంగయ్య

శంషాబాద్, మార్చి 23 (జనం సాక్షి)

నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలోని ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈడి , సిబిఐలను ఉసిగొలిపి అక్రమ కేసులు పెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అరాచకాలు నిర్బంధాలు ఎక్కువయ్యాయి, తిరుగుబాటు తప్పదు అని, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాల సీజ్ చేయడానికి నిరసిస్తూ శనివారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాల నాయకుల మీద కేసులు పెట్టడమే ధ్యేయంగా నరేంద్ర మోడీ ఆలోచనలు ఉన్నాయన్నారు. దేశ ప్రజలు ప్రతిపక్ష పార్టీలపై ఈడీలు సిబిఐలతో దాడులు చేస్తున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారన్నారు. పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సభ్యుడు పానుగంటి పర్వతాలు, యాదిరెడ్డి, సయ్యద్ అప్సర్, యాదయ్య, రామస్వామి, రామకృష్ణ, లక్ష్మణ్, ప్రభు లింగం, జైపాల్ రెడ్డి, యాదయ్య, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, సత్యనారాయణ, ప్రభు, రాజు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పన్నైపోయింది..!

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకే
- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి
- బిఆర్ఎస్ నేతలు అవినీతిలో కూరుకుపోయారు
- కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి మార్చి 23 (జనం సాక్షి):

బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌కు చెందిన బొచ్చా రాజా, స్వరూప గౌడ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పథకాలను అమలు చేస్తుంటే భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీలు తట్టుకోలేకపోతున్నాయన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 14 సీట్లు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కూకట్పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులుతో పాటు ఎంతోమంది పార్టీలో చేరడం అభినందనీయ మన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి నాయకులు కబ్జాలకు పాల్పడుతూ దొంగే దొంగ... దొంగ... అన్నట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలు చేయడం ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో కూడా టిఆర్ఎస్ బిజెపిలకు చెందిన ఎంతో మంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, బి బ్లాకు అధ్యక్షులు వేణు సీనియర్ నాయకులు బాలాజీ నగర్ డివిజన్ ప్రతాప్ రెడ్డి ,సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, యాదగిరి, 114 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, 115 డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రేష్మ, పొన్నం రజిత, పనింద్ర, రాజేష్ గౌడ్, సతీష్, యూత్ కాంగ్రెస్ రాజు, వాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సీలింగ్ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు

ఎమ్మార్వో నాగమణి

శంషాబాద్, మార్చి 23 (జనం సాక్షి)

శంషాబాద్ మండల పరిధిలోని కవ్వగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 142, 143లో సీలింగ్ భూములలో అక్రమంగా నిర్మాణం చేపట్టిన ఇళ్లను శంషాబాద్ మండల్ తహసిల్దార్ నాగమణి ఆదేశాల మేరకు శనివారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంజీవ మరియు సారిక ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను జెసిబి సహాయంతో కూల్చివేశారు. సీలింగ్ పట్టా భూమిలో అక్రమంగా ఏర్పాటు చేసిన ప్లాట్‌కు కంచే వేసి వాటిని పూర్తిగా నిర్మాలించారు. సీలింగ్ పట్టా భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులో తప్పవని హెచ్చరించారు.

చేవెళ్ల పార్లమెంటును బిజెపి గెలిచి తీరుతుంది

చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి, మార్చి 23 (జనం సాక్షి):

భూమి ఆకాశం ఏకమైనా.. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా శేరిలింగంపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలుపులు విజయ శక్తి అడ్డుకోలేదని చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు, ప్రస్తుత బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ధీమాను వ్యక్తం చేశారు. ఈ మేరకు చందానగర్ డివిజన్ పరిధి క్రిస్టల్ గార్డెన్స్‌లో శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేర్లింగంపల్లి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి రవికుమార్ యాదవ్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని అక్కడ మెజార్టీతో గెలిపించడం ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోడీకి నియోజకవర్గ విజయాన్ని కాలుకుగా అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు తమకు సంబంధించిన బూత్ కేంద్రాల వద్ద ప్రతిరోజు ఒక గంట సేపు కార్యకర్తల కోసం, ప్రజల సమస్యల కోసం, ఓటర్ల కోసం సమయాన్ని కేటాయించి కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ నిర్మాణం కోసం కృషి చేయాలని కొండ విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించడమే భారత ప్రధాని నరేంద్ర మోడీ అంతిమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాఘవేందర్ రావు, నల్గొండ మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ బాబు, ప్రభారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు నరేష్, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి, సురభి రవీందర్ రావు, నరేందర్ రెడ్డి, రాధాకృష్ణ యాదవ్, హనుమంతు నాయక్, వరలక్ష్మీ, పద్మ కోకన్వీనర్, మణి భూషణ్, బుచ్చిరెడ్డి, మహిపాల్ రెడ్డి, వసంత్ యాదవ్, డివిజన్‌ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

మల్కాజిగిరి మార్చి23 (జనం సాక్షి)

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మల్కాజిగిరిలో పార్లమెంట్ అభ్యర్థిగా ఎలా గెలిపించారో ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అఖండ మెజార్టతో గెలిపించి మల్కాజిగిరి సీటును ముఖ్యమంత్రికి బహుమతిగా అందిద్దామని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మల్కాజిగిరిలోని లక్ష్మీ సాయి గార్డెన్‌లో నియోజకవర్గ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రానున్న 50 రోజులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల వలే పని చేసి,ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారెంటీలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకుని వెళ్లి ఓట్లను అభ్యర్థించాలని, ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన నాయకులు,కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించే బాధ్యత మేము తీసుకుంటామని స్పష్టం చేశారు. నీతి నిజాయితీగా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తే మల్కాజిగిరి నుండి సునీత మహేందర్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకొని పార్లమెంటుకు పంపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్ర నాథ్, ఆ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీడీ సత్యనారాయణ గౌడ్,జీవన్ రెడ్డి, బికే శ్రీనివాస్, సతీష్ కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, జీడి సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్, రాంచందర్, సత్యమూర్తి, ఎస్ఆర్ ప్రసాద్, బాబు, అంటోని, సత్యనారాయణ, సంతోష్ రాందాస్, నహీం ఖాన్, రఘుయాదవ్, చెన్నారెడ్డి, ఫరీద్, ఫారుక్, మదర్ బాయ్, రోజా రమణి, మనోజ్, ఆశా సుమలత యాదవ్, పుష్పలత, కనకలక్ష్మి, లత, చంద్రకాంత్, పిట్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

డిస్పోజెక్ట్ సింగిల్ యూజ్ సిరంజీలను విడుదల చేసిన హెచ్ఎండీ

ఖైరతాబాద్, మార్చి 23 (జనం సాక్షి) :

ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ప్రపంచంలోనే డిస్పోజబుల్, ఆటోడైజబుల్ సిరంజీల తయారీలో అగ్రగామి సం స్థల్లో ఒకటైన హిందుస్థాన్ సిరంజిస్ అండ్ మెడికల్ డివైజెస్(హెచ్ఎండీ) అత్యంత వినూత్నమైన, మొట్ట మొదటిసారిగా సురక్షిత సూదితో కూడిన డిస్పోజెక్ట్ సింగిల్ యూజ్ సిరంజీలను హైదరాబాద్‌లో విడుదల చేసినట్లు హెచ్ఎండీ ప్రతినిధులు సోహైల్ నాథ్, రాజీవ్ నాథ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత దేశం వైద్య పరికరాల త యారీలో గ్లోబల్ పవర్‌హౌస్‌గా రూపొందేందుకు ఆత్మనిర్భరత సాధించడానికి ఇది ఉపయోగ పడు తుందని వారు పేర్కొన్నారు. తెలంగాణలో సూది గాయాల నుంచి ఆరోగ్య కార్యకర్తలను రక్షించేందుకు ఈ సురక్షిత సిరంజీలను అభివృద్ధి చేశామ న్నారు. డిస్పోజెక్ట్ సురక్షిత సిరంజిలు ఆరోగ్య కార్యకర్తలలో హెపటైటిస్, హెచ్ఐవికి దారితీసే ఎన్ఎస్ఐలను ఇది నిరోధిస్తుందని అన్నారు. 44.5 శాతం మంది ఆరోగ్య కార్యకర్తలు సంవత్సరానికి కనీసం ఒక సమస్య ఎదుర్కొంటున్నారని అన్నారు.

కమ్మరి వడ్రంగి కుల వృత్తులకు చేయూత

సీఎం రేవంత్ రెడ్డి

సీఎంను కలిసిన రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తెలంగాణ విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం (కమ్మరి వడ్రంగి కుల వృత్తుల సేవా సంస్థ) రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు క్రిష్ణమాచారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నివాసం జుబ్లీహిల్స్‌లో కలసి శుభాకాంక్షలు తెలియజేయడం, పూలబోకి అందజేసి, శాలువతో సన్మానంచేయడం జరిగింది. ఈ సందర్భంగా కమ్మరి వడ్రంగి కుల వృత్తులను నమ్ముకొని బతుకుతున్న బడుగు బలహీన వర్గాల నీరు పేదలు, కుటుంబాల కడు జీవనం, అందరికి సబ్సిడీ ఋణాలు, ఉచిత కరెంటు, టింబర్ వ్యవస్థ కష్టాలు, ఆరోగ్య భీమా, యాభై సంవత్సరాల దాటిన వృత్తి దారులకు ఫించన్లు, తదితర విషయాలపై వినతి పత్రాలు రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు క్రిష్ణమాచారి వివరించారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో తగు కార్యాచరణ చేసి, అర్హత గల నీరు పేదలకు, మా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖరరెడ్డి సమక్షంలో జరిగింది. రాష్ట్ర కమిటీ తరపున వారికి ధన్యవాదములు. రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, గౌరవ అధ్యక్షులు కుందారం గణేష్ చారి, ఎర్రవెల్లి బాలచారి, ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి విష్ణు చారి, కోశాధికారి తాటికొండ శ్రీరాములుచారి, ఉపాధ్యక్షులు సుంకోజు రమేష్ చారి, మారోజు వెంకటేశం చారి, ప్రచార కార్యదర్శి వెలకుర్తి చంద్రశేఖరాచారి, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పుల్లోజి అశోక్ చారి, మంచాల మండలం అధ్యక్షులు కోల్లోజు కృష్ణమాచారి, మహేశ్వరం మండలం వడ్ల మల్లేశం, రాయబండి బ్రహ్మ చారి, సుంకోజు యాదగిరి చారి, మహేష్ చారి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు

జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్ సిటీ, మార్చి 23(జనం సాక్షి):

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సీజ్ చేసిన నగదు విడుదలకు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీలో చైర్మన్‌గా అడిషనల్ కమిషనర్ డి సరోజను, కన్వీనర్‌గా ఎలక్షన్ ఎక్స్టెండిచర్ మానిటరింగ్ నోడల్ అధికారి వి శరత్ చంద్ర ,సభ్యులుగా హైదరాబాద్ డిటిఓ వసుంధర, జిహెచ్ఎంసి జాయింట్ కమిషనర్ సంధ్యను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు రూ.50 వేలకు మించి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. సీజ్ చేసిన నగదుకు సంబంధించి సంబంధిత వ్యక్తులు పూర్తి ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సమర్పించిన ట్లైతే,కమిటీ పరిశీలించి సరైన ఆధారాలు ఉన్నట్లయితే సీజ్ చేసిన నగదును విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. నగదు సీజ్‌కు గురైన వారు పూర్తి ఆధారాలతో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని రెండవ అంతస్తులో గల జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సంప్రదించాలని సూచించారు.ఎవేని సందేహాలు ఉన్నట్లయితే జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారులను 9618888110/ 9177872240 సెల్ ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.రూ.10 లక్షలకు పైబడి జప్తు చేసిన నగదుకు సంబంధించి హైదరాబాదులోని ఆదాయ పన్ను శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఆధ్వర్యంలో సీజ్ చేసిన నగదుకు సంబంధించి ఆధారాలను పరిశీలించి నగదును విడుదల చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24 మార్చి 2024

కనీస వేతనం లభించేలా పని కల్పించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 23 (జనం సాక్షి):

ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలకు రోజుకు కనీస వేతనం వచ్చేలా పని కల్పించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం ఆయన మద్దూర్ మండల కేంద్రంలోని నాగిరెడ్డి చెరువులో ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడి రోజుకు ఎంత కూలీ పడుతుందని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీల మస్టర్ ను చూశారు.కూలీలకు కనీస వేతనం వచ్చేలా పనులు చేయించాలని టి ఏ భానుప్రియను ఆదేశించారు. చెరువు కూడికతీత పనులు ఎన్ని రోజుల నుంచి కొనసాగుతున్నాయని ఆయన ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ నిడ్జింత గ్రామ శివారులోనీ ఓ రైతు పొలంలో జరుగుతున్న పాంపౌండ్ పనులను పరిశీలించి, అక్కడి సిబ్బందికి తగిన సలహాలు సూచనలు చేశారు. చివరగా కొత్తపల్లి మండలం లింగాల్ చేడ్ ఇసుక రీచ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఆ ఇసుక రీచ్ నుంచి అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని ఫిర్యాదులు వచ్చాయని, అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని తహసిల్దార్ అనిల్‌ను ఆదేశించారు. ఆ ఇసుక రీచ్ వద్ద నిర్మించే చెక్ డ్యాం పనుల గురించి సంబంధిత అధికారితో చర్చించారు. మూడు నెలల్లో చెక్ డ్యాం నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారికి సూచించారు. ఇసుక రీచ్ నుంచి ట్రాక్టర్ల ద్వారా వెళ్లే ఇసుక తరలింపు ప్రక్రియను కలెక్టర్ అర కిలోమీటర్ కాలినడకన వెళ్లి మరీ ప్రత్యక్షంగా పరిశీలించారు. రీచ్ నుంచి అనుమతి లేకుండా ఒక్క ట్రాక్టర్ ఇసుక కూడా బయటికి వెళ్లకుండా నిఘా పెట్టాలని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో మద్దూరు ఎంపీడీవో జయ రాములు, ఏపీవో సిద్దేశ్వర్, ఈనీ రవికుమార్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాలను నివారించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్

వనపర్తి బ్యూరో మార్చి 23 (జనం సాక్షి)

వనపర్తి జిల్లా మదనపూర్ మండలం దంతనూర్ గ్రామంలో ప్రబలిన విష జ్వరాలను నివారించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ ఆదేశించారు. గత కొన్ని రోజులుగా దంతనూర్ గ్రామ ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నందున శనివారం ఉదయం కలెక్టర్ వెబ్ ఎక్స్ మీటింగ్ నిర్వహించి జిల్లా వైద్య శాఖ, రెవెన్యూ శాఖలకు పలు ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌ను దంతనూర్ గ్రామాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. మెడికల్ క్యాంపు నిర్వహించి క్యాంపులో అవసరమైన వైద్య సిబ్బంది 24 గంటల వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. అవసరమైతే మరింత మంది వైద్య సిబ్బందిని పంపించే విధంగా చూడాలని సూచించారు. ఇంటింటికీ తిరిగి రోగుల నుండి రక్త నమూనాలు సేకరించి టి హబ్ ల్యాబ్‌కు పంపించాలని ఆదేశించారు. గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలని పంచాయతీ రాజ్ అధికారిని అదేశించారు. ఇళ్లపైన టైర్లు, పలిగిన కుండలు, కొబ్బరి చిప్పల్లో నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతేక గ్రామ సభ నిర్వహించి ప్రజలకు పారిశుధ్యం, తాగునీరు కాచి తాగటం వంటి ముందస్తు చర్యల పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత గణ్వార్ దంతనూర్ వెళ్లి వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులతో మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం కొరకు డాక్టర్లతో మాట్లాడి తదుపరి చర్యలపై కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. మార్చి 13వ తేదీన గ్రామంలో కొందరికి జ్వరాలు రావడంతో వైద్య శాఖ ద్వారా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, రోగుల నుండి రక్త నమూనా సేకరించి ల్యాబ్ కు పంపించి నివేదిక తెప్పించుకోవడం జరిగిందన్నారు. మలేరియా, టైఫాయిడ్ లక్షణాలు ఉన్నట్లు నివేదిక వచ్చిందన్నారు. తాగు నీటిని సైతం పరీక్షలు చేయించడం జరిగిందని రిపోర్టు సాధారణం వచ్చినట్లు నివేదికలో ఇచ్చారు.

తెలంగాణలో టెట్ పరీక్ష ఫీజు వెంటనే తగ్గించాలి

పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం డిమాండ్

మక్తల్ మార్చి 23 (జనం సాక్షి)

తెలంగాణలో టెట్ పరీక్ష ఫీజు వెంటనే తగ్గించాలని పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా ఐదు లక్షల మంది విద్యార్థులు టెట్ పరీక్ష రాసేందుకు సిద్దంగా ఉన్నారు అని తెలిసి రాష్ట్ర ప్రభుత్వం పరీక్ష ఫీజును వారికి నచ్చినంత పెంచడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. గతంలో టెట్ పరీక్ష ఫీజు 200రూపాయలు ఉన్న ఫిజ్ ను నేడు 1000 రూపాయలకు పెంచండం ఎంతవరకు న్యాయం అని ఆయన అన్నారు. గతంలో ఒక పేపర్ రాసేవాళ్ళు కు 200వందలు రెండు పేపర్లు రాసే వారికి 300వందలు ఉండేది దాని అమాంతం 1000 రెండు వేలకు పెంచడం వల్ల బీద కుటుంబం లో ఉన్న విద్యార్థులకు తీవ్ర భారం పడుతుంది అని అన్నారు పెంచిన టెట్ ఫీజ్ ను వెంటనే తగ్గించి పాత పద్ధతిలో కొనసాగించాలని అన్నారు.

క్షయ వ్యాధి నివారణకు అవగాహనే ముఖ్యం

జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్

నాగర్ కర్నూల్ ఆర్సీ మార్చి 23(జనం సాక్షి):

మార్చి 24 ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రపంచ టీబీ నియంత్రణా కార్యక్రమంపై జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారత ప్రభుత్వం 2025 నాటికి మన దేశాన్ని క్షయ రహిత దేశంగా మార్చడానికి లక్ష్యంగా పెట్టుకున్నాదని, నాగర్ కర్నూల్ ప్రాంతంలో క్షయ లక్షణాలు ఎవరికైనా ఉంటే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని సూచించారు. క్షయ వ్యాధికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత పరీక్షలూ, నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయని సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా మాత్రమే క్షయని నియంత్రించడం వీలవుతుందన్నారు. లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులు సిబ్బంది బాధ్యత తీసుకుంటేనే క్షయ నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లాలోని సాధారణ ప్రజలకు క్షయవ్యాది అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులకు ప్రపంచ క్షయ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఇంఛార్జి డిఎమ్ఎచ్ఓ. డా. రవికుమార్ వివరించడం జరిగింది. ముఖ్యంగా రెండు వారాలకు మించి ఎడతెరపి లేని దగ్గు, సాయంత్రం వేళ జ్వరం రావడం, చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, తేమాడలో రక్తం పడటం, బరువు తగ్గిపోవటం, ఛాతీలో నొప్పి లాంటివి ప్రధానమైన లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తేమాడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు.

ఎలక్ట్రోలర్ బాండ్‌లను నిషేదించాలి

మాజీ పిసిసి మాజీ అధికార ప్రతినిధి హనీఫ్ అహ్మద్

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 23 (జనం సాక్షి):

ఎలక్ట్రోలర్ బాండ్ లను నిషేదించి, కేంద్ర ప్రభుత్వం పై చర్యలు తీసుకోవాలని మాజీ పిసిసి అధికార ప్రతినిధి, మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనీఫ్ అహ్మద్ శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని బిజేపి సర్కారు వి వెన్నుపోటు రాజకీయాలని, వారు చేసేవన్నీ కుట్రలు కుతంత్రాలేనని, కేంద్ర ప్రభుత్వ ఒంటెద్దు పోకడలతో ప్రజలు విసిగిపోతున్నారని ఆయన అన్నారు. పారిశ్రామిక వేత్తలకు ప్రజాధనాన్ని దోచి పెట్టేందుకు ఇచ్చి పుచ్చుకునే దోరణి లో ఎన్నికల సందర్భంగా ఆస్తులను కూడపెట్టుకొని, ప్రజల సంక్షేమం విస్మరించి ఎలక్ట్రోలర్ బాండ్ పేరున పారిశ్రామిక వేత్తల కోసం పనిచేస్తున్న బిజేపి సర్కారుకు ఈ సారి ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. బిజేపి అవినీతి పై సుప్రీంకోర్టు స్పందించి చర్యలు తీసుకోవాలని, వివిధ పారిశ్రామిక వేత్తల ద్వారా 6060 కోట్లపై చిలుకు ఎలక్ట్రోలర్ బాండ్ మీద బిజేపి సర్కారు కు లబ్ధి చేకూరిందిని, ఇది క్విడ్ ప్రో పద్దతిలో బిజేపి సర్కారు పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని, ఆ సర్కారు ను దించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి పక్షాలను దోషులు గా చూపిస్తూ.. తమ మాట వినని ముఖ్యమంత్రులను సైతం కటకటాలు లెక్కించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, అదే బిజేపి సర్కారు లో ఉన్న వారంతా సుద్దపూసలే అన్నట్లు బిజేపి సర్కారు ప్రవర్తిస్తుందని ఆయన విమర్శించారు. బిజేపికి అధికారి దాహం ఎంత ఉందో ప్రజలు గమనిస్తున్నారని, పార్లమెంటు ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఇడి, ఐటి అంటూ బెదిరింపులకు పాల్పడుతూ, అందరినీ తన కనుసన్నల్లో ఉంచుకోవాలని, వారికి లొంగని వారిని ఏదో ఒక రూపంలో హింసిస్తున్నారని ఆయన మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని మరింత బలహీన పరిచేందుకు మోడి సర్కారు ప్రయత్నిస్తుందని, అందుకే కాంగ్రెస్ పార్టీ ఖాతాలను స్థంభింపచేశారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారని, బిజెపి ప్రజాస్వామికంగా దేశంలో పాలన కొనసాగిస్తుందని అన్నారు. యుద్ధం చేయాలంటే క్షేత్ర స్థాయిలో పనిచేయాలి కానీ వెన్నుపోటు పొడిచే విధంగా ప్రవర్తించరాదని, ఆయన కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు.

ఘనంగా భగతసింగ్ వర్ధంతి

వనపర్తి బ్యూరో మార్చి 23 (జనం సాక్షి)

వనపర్తి జిల్లా కేంద్రంలో నేడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్ గురు చిత్రపటానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూభగత్ సింగ్ సుఖ్ దేవ్,రాజ్ గురు వర్ధంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసి చిన్న వయసులోనే ఉరికొయ్యా ను ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్ భారత మాతకు ద్యాస్య విముక్తి కలిగించే పోరాటంలో తెల్లవాడి గుండెలను చీల్చి చెండాడిన వీర యోధులు భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్ గురు ఆ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ మండల్ ఇన్చార్జి సత్య శీలా రెడ్డి, అడ్వకేట్ బుచ్చన్న రమేష్ గౌడ్, తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలందరూ మోడీ వైపే

- నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజలతోనే ఉంటా
- ఎంపి రాములు

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 23(జనం సాక్షి):

దేశ ప్రజలందరూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వైపే ఉన్నారని మరొకసారి నరేంద్రమోడీ నే ప్రధాని ని చేయాలనే నిర్ణయంతో ఉన్నారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పోతుగంటి రాములు అన్నారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎంపీ రాములు మాట్లాడుతూ: భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి నేను పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా మరియు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లను కలవడం వారు మా గురించి తెలుసుకొని జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మొట్టమొదటి లిస్టులోనే మా కుమారుడు భరత్ ప్రసాద్ ను ఖరారు చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజయ సంకల్ప సభకు ప్రధాని మోడీ రావడం ఆ సభ దిగ్విజయంగా జరిగిందని,ఈ సభకు హాజరైన జనం సందోహం ను చూస్తే నరేంద్రమోడీ మూడవ సారి కూడా ప్రధాని కావడం ఖాయం అయ్యిందని ధీమా వ్యక్తంచేశారు. అలానే ఇప్పుడు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని ఆన్నారు . కేంద్ర నిధులు తీసుకువచ్చి నాగర్ కర్నూల్ పార్లమెంటును మరింత అభివృద్ధిగా చేస్తామని తెలిపారు. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉండి కల్వకుర్తి నంద్యాల జాతీయ రహదారిని మంజూరు చేయించడం జరిగింది, అదేవిధంగా జాతీయ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మన నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి మోడీకి బహుమతిగా ఇస్తామని అన్నారు. కేంద్రంలో బిజెపి ఉండాలి నరేంద్ర మోడీ నే మూడోసారి భారత ప్రధానిగా ఉండాలని భావిస్తున్నామన్నారు. 370 ఆర్టికల్ రద్దు కావడం, త్రిబుల్ తలాక్ ఆమోదించడం, రామమందిర నిర్మాణం పూర్తి కావడం, భారతదేశాన్ని అభివృద్ధి పతంలో ముందుకు తీసుకువెళుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి తరఫున బరిలో ఉన్న మా కుమారుడు భరత్ ప్రసాద్‌కి ఓటేసి గెలిపించి నాగర్ కర్నూల్ అభివృద్ధికి మీరు సైతం తోడ్పాటు అందించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రజానీకానికి విజ్ఞప్తి చేసుకుంటున్నానని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం నుండి నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపులో కీలక పాత్ర పోషించి లక్ష ఓట్ల మెజారిటీతో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా నా ఊపిరి ఉన్నంతవరకు నేను ప్రజలతోనే ఉంటానని, ప్రజల కోసమే ఉంటానని, ప్రజాసేవకై ఉంటానని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శీను నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు మంగ్యా నాయక్, జానకి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు, నాయకులు రేణయ్య, బల్మూరు మండల అధ్యక్షులు పెద్దయ్య, సీనియర్ నాయకులు నాగయ్య గౌడ్, వెంకటయ్య, బీజేవైఎం నాయకులు బాలస్వామి, యాదగిరి, విట్టల్, రామాచారి, మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబర్చిన అంగన్వాడీ టీచర్లకు ప్రశంస పత్రాలు

చిన్న శంకరంపేట్ మార్చి 23 (జనం సాక్షి)

అంగన్వాడీ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన అంగన్వాడీ టీచర్లకు ప్రశంస పత్రాలు అందజేశారు. రామాయంపేటలో జరిగిన ఐసిడిఎస్ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన 3వ అంగన్వాడీ టీచర్ నాగరాణి, రుద్రారం 1వ అంగన్వాడీ టీచర్ సలీమా మరియు జంగరాయి యల్టి అంగన్వాడీ టీచర్‌గా ఇందిరా ఉత్తమ అంగన్వాడీ టీచర్లుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ డైరెక్టర్ బ్రమ్మాజి మేడం, సూపెర్వైసేర్ స్వరూప రాణి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన డిఎస్పీ

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 23 (జనం సాక్షి):

నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎన్ లింగయ్య సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో మక్తల్ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు పెండింగ్ కేసులపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొవాలనీ సూచించారు. ఈ సందర్భంగా డిఎస్పీ లింగయ్య మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు కోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చు కోవాలి చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసుల చేదన గురించి అన్ని కోణాల్లో సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. దొంగతనాల నిర్మూలన కొరకు రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. పార్లమెంట్ ఎలక్షన్స్ నీ దృష్టిలో ఉంచుకునీ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే గ్రామాల విపిఓలు పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకం అవుతూ సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ చంద్ర శేఖర్, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, శ్రీనివాసులు, నవీద్, అబ్దుల్ ఖాదర్, ఆచారి, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

పిఓలకు శిక్షణ తరగతులు

ఎన్నికల రిటరగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులు , (పిఓ) సహాయ ప్రిసైడింగ్ అధికారులు(ఏపిఓ)లు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఈ నెల 28 న జరగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు నియమించిన పిఓలు, ఏపిఓలకు జిల్లా స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఓ, ఏపిఓలు ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక విజయవంతంగా నిర్వహించాలని కోరారు. పోలింగ్ సందర్భంగా నిర్వహించనున్న అన్ని విషయాలపై శిక్షణ ద్వారా తెలుసు కోవాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఈవియంల ద్వారా కాకుండా ప్రాధాన్యత ఓటింగ్ బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహిస్తున్నందున పిఓ, ఏపిఓలు బ్యాలెట్ బాక్స్‌లు ఓపెన్ చేయడం, మూసివేయడం, సీలింగ్ చేసే పద్ధతిని గురించి తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, వనపర్తి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.నగేష్, నారాయణపేట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, మహబూబ్ నగర్ డి.ఆర్ఓ కెవివి రవికుమార్, ఆర్డిఓ నవీన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మీరు ఫెమినిస్టా

(స్త్రీ సమానత్వవాదా)?

స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌కు తొలి మహిళా అధ్యక్షురాలు ఇందర్‌జీత్ కౌర్ మహిళల కోసం చాలా రంగాల్లో తలుపులు తెరిచిన ధీర వనిత ఆమె. ఏ భయం లేకుండా బయటి ప్రపంచాన్ని చూసే ధైర్యాన్ని అమ్మాయిలకు ఇచ్చారామె. ఇందర్‌జీత్ గురించి చెప్పాలంటే, 'తొలి' అనే పదాన్ని చాలా సార్లు ఉపయోగించాల్సి ఉంటుంది. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ తొలి మహిళా అధ్యక్షురాలు ఆమె. పంజాబ్ యూనివర్సిటీకి మొదటి మహిళా వైస్ ఛాన్స్‌లర్ కూడా. ఆమె కథ 1923, సెప్టెంబర్ 1న మొదలైంది. ఆమె జన్మించింది అప్పుడే. పంజాబ్‌లోని పటియాలా జిల్లాకు చెందిన కల్నల్ శేర్ సింగ్ సంధూ, కర్తార్ కౌర్‌ల మొదటి సంతానం ఇందర్‌జీత్. మామూలుగా అప్పట్లో అబ్బాయి పుడితే సంబరం చేసుకునేవారు. కానీ, ఇందర్‌జీత్ పుట్టినప్పుడు శేర్ సింగ్ అదే స్థాయిలో సంబరం చేసుకున్నారు.

శేర్ సింగ్ ప్రగతిశీల, ఉదారవాద భావాలున్న వ్యక్తి. ఛాందసవాదాన్ని ఆయన వ్యతిరేకించేవారు. అప్పట్లో చాలా ఇళ్లలో పరదా పద్ధతి పాటించేవారు. శేర్ సింగ్ మాత్రం తన పిల్లలకు ఆ దుస్థితి ఉండకూడని అనుకున్నారు. ఆయన ఆలోచనలు ఇందర్‌జీత్ వికాసానికి బాగా ఉపకరించాయి. పటియాలాలోని విక్టోరియా గర్ల్స్ స్కూల్‌లో ఇందర్‌జీత్ తన చదువు మొదలుపెట్టారు. పదో తరగతి పూర్తయ్యాక ఇందర్‌జీత్ కుటుంబంలో ఆమె పైచదువుల గురించి చర్చ జరిగింది. ఈ విషయంపై ఇందర్‌జీత్ కౌర్ కుమారుడు, జర్నలిస్ట్ రూపిందర్ సింగ్ ఇలా చెప్పారు.

"అందమైన అమ్మాయిలకు యుక్త వయసులోనే పెళ్లి చేసేయాలని మా అమ్మ వాళ్ల అమ్మమ్మ అభిప్రాయ పడ్డారు. కానీ, మా అమ్మ పైచదువులు చదవాలని గట్టిగా సంకల్పించుకున్నారు. తన తండ్రి మద్దతు కూడా ఉండటంతో ఆమెకు మార్గం సుగమమైంది" అని రూపిందర్ చెప్పారు. అదే సమయంలో కల్నల్ శేర్ సింగ్ పెషావర్ బదిలీ అయ్యారు. ఇందర్‌జీత్ పైచదువుల కోసం లాహోర్ వెళ్లారు. ఆరబీ సోహన్ లాల్ ట్రైనింగ్ కాలేజ్‌లో ఆమె బేసిక్ ట్రైనింగ్ కోర్సు చేశారు. లాహోర్‌లోని ప్రభుత్వ కళాశాలలో ఫిలాసఫీలో ఎమ్.ఏ. పూర్తి చేశారు.

"ఆ సమయంలో ఇందర్‌జీత్ చాలా కీలకపాత్ర పోషించారు. ఓ కార్యకర్తగా ఆమె పనిచేయడం మొదలుపెట్టారు. మాతా సాహిబ్ కౌర్ దళం ఏర్పాటుకు తోడ్పడ్డారు. ఆ సంస్థ కార్యదర్శిగా ఉన్నారు. అధ్యక్షురాలు సరదార్నీ మన్మోహన్ కౌర్ సాయంతో పటియాలాలో దాదాపు 400 కుటుంబాలకు పునరా వాసం కల్పించేందుకు తోడ్పడ్డారు. వారికి ఆర్థిక సాయం చేసేందుకు... బట్టలు, రేషన్ వంటివి అందించేందుకు స్నేహితులు, బంధువుల సాయం తీసుకున్నారు. ఆ సమయంలో సహాయ చర్యల్లో పాలుపంచుకునేందుకు అమ్మాయిలు కూడా ముందుకు వచ్చారు. 1955లో ఇందర్‌జీత్ పటియాలాలోని స్టేట్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ అయ్యారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భార్య గురుశరణ్ కౌర్... అక్కడ ఇందర్‌జీత్ దగ్గర విద్యార్థినిగా ఉన్నారు. 1958లో ఇందర్ జీత్ చండీగఢ్‌లోని బేసిక్ ట్రైనింగ్ కాలేజ్‌లో ప్రొఫెసర్ ఆఫ్ ఎడ్యుకేషన్‌గా నియమితులయ్యారు. ఇదే కాలేజ్‌కు ఆమె వైస్ ప్రిన్సిపాల్ కూడా అయ్యారు. ప్రముఖ పంజాబీ రచయిత జ్ఞానీ గురుదీత్ సింగ్‌తో ఇందర్‌జీత్‌కు వివాహమైంది. గురుదీత్ పంజాబ్ శాసన మండలి సభ్యుడిగానూ పనిచేశారు.

అప్పట్లో సమాజంలో వస్తున్న మార్పులను ఆమె గమనించారు. అందుకు అనుగుణంగా తన వ్యక్తిత్వాన్ని మార్చుకున్నారు. పరదా పద్ధతి విరివిగా ఉన్న సమయంలో ఆమె దీనికి దూరంగా ఉంటూ... అమ్మాయిల విద్య కోసం, హక్కుల కోసం కృషి చేశారు. అంతకుముందెప్పుడూ మహిళలు చేపట్టని పదవులను, బాధ్యతలను ఆమె చేపట్టారు. ఇందర్‌జీత్ పటియాలా గవర్నమెంట్ కాలేజ్ ఫర్ వుమెన్ ప్రిన్సిపాల్ అయ్యారు. ఆమె అసలు కెరీర్ ఇక్కడి నుంచే మొదలైంది.

మూడేళ్లలో కాలేజ్‌లో సైన్స్ విభాగాన్ని తెరిపించారు. దీంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. చదువుతోపాటు ఆమె సాంస్కృతిక కార్యకలాపాలను కూడా ప్రోత్సహించారు. పంజాబీ జానపద నృత్యం గిద్దా పునరుజ్జీవం పోసుకునేందుకు తన వంతు పాత్ర పోషించారు. గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో అమ్మాయిలు పాల్గొనేలా చేయడంలో ఇందర్‌జీత్ ప్రధాన పాత్ర పోషించారు. పరేడ్‌లో గిద్దా ప్రదర్శనల ద్వారా పంజాబీ జానపద కళలకు జాతీయ వ్యాప్త గుర్తింపు వచ్చింది.ఆ తర్వాత అమృత్‌సర్‌లో కుటుంబంతో పాటు ఉండేందుకు ఆమె బదిలీపై వెళ్లారు. అక్కడి గవర్నమెంట్ కాలేజ్ ఫర్ వుమెన్ ప్రిన్సిపాల్ అయ్యారు. ఆ తర్వాత పటియాలాకు తిరిగివచ్చారు. పంజాబ్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ పదవి చేపట్టారు. ఉత్తర భారతంలో ఈ పదవి చేపట్టిన తొలి మహిళగా ఆమెను భావిస్తారు. ఇందర్‌జీత్ వైస్ ఛాన్స్‌లర్ పదవి చేపట్టడానికి ముందు రోజు యూనివర్సిటీలో యువకుల మధ్య ఓ గొడవ జరిగింది. వారిలో ఒక గుంపు ఫిర్యాదు చేసేందుకు ఇందర్‌జీత్ ఉంటున్న గెస్ట్ హౌస్‌కు వచ్చారు.

"మేడం, వాళ్లు కింగ్స్ పార్టీ వాళ్లు కాబట్టి, వారిపై చర్యలేమీ తీసుకోరని మాకు తెలుసు" అని గాయంతో ఉన్న ఓ అబ్బాయి ఇందర్‌జీత్‌తో అన్నాడు. అందుకు ఆమె.... "ఇక్కడ కింగ్ ఎవరూ లేరు. కింగ్స్ పార్టీ ఎలా ఉంటుంది?" అని బదులిచ్చారు. ఇది విన్నాక ఫిర్యాదు చేసేందుకు వచ్చిన విద్యార్థులు నవ్వుతూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. చాలా అంతర్జాతీయ సదస్సుల్లో ఇందర్‌జీత్ కౌర్ పాల్గొన్నారు. చాలా విశ్వవిద్యాలయాల్లో లెక్చర్లు ఇచ్చారు. పంజాబ్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్‌గా తన పదవీకాలం ముగియకముందే, ఆమె ఆ పదవికి రాజీనామా ఇచ్చారు.

రెండేళ్లు ఆమె విశ్రాంతి తీసుకున్నారు. ఆ తర్వాత 1980లో కేంద్ర ఉద్యోగ నియామకాల సంస్థ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ అధ్యక్ష పదవి చేపట్టారు. ఈ పదవి చేపట్టిన తొలి మహిళ ఆమె.

మహిళా సమర్థీకరణం

మహిళా సమర్థీకరణం ఒక సామాజిక చట్టాన్ని నీడుపెంచే అగ్రగణ్య విషయం. ఇదొక చరిత్రలో, మహిళలు అధికారం, స్వాతంత్ర్యం, సమానత, మరియు సహకారం అంటే ఎటువంటి అవగాహనలు కలిగి వారి చేతులు నేత్రాలు ఉన్న సమయం. మహిళల సమర్పణలు, వీరత్వం, సహనం మరియు సమర్థత సమర్పించిన వారి విలీనము మహిళల సమర్పణలు.

మహిళలు సమాజంలో భూమికను విలీనం చేసుకోవడం వల్ల అవరు తమ పరిమితులను దాటినట్లు, తమ ఆదర్శాలను నిర్వహించినట్లు, తమ పోటీలను స్వీకరించినట్లు, తమ అభిరుచులను తెలుగులో అంచనానికి ప్రవర్తించినట్లు మరియు తమ గురించి నేరుగా మాట్లాడిన కొన్ని అనుభవాలు వారి సమర్పణలు. ఇంటర్నెట్ మరియు సోషల్ మీడియా వల్ల మహిళలు తమ నుండి అనేక అంశాలను తెలుగులో అంచనానికి అవగాహన సంపాదించారు. మహిళలు ఆత్మాన్ని విమోచించడం వల్ల తమ ప్రాధాన్యతలను అర్థం చేసిన మరియు తమ అభిరుచులను అనుసరించిన సమయం. మహిళలు కానీ, సమర్థత లేకపోతే, అధికారం లేకపోతే, విలీనం చేసుకోవడం అనేది వారి అంతర్ముఖంగా అభివృద్ధి కొరకు ఆత్మ సమర్పిణ మార్గం. వ్యవసాయ నిపుణులు, వైద్యులు, ప్రబంధకులు, ఇంజినీర్లు, రచయితలు, శిక్షకులు, సాంకేతిక పరిజ్ఞానవాదులు, ప్రవర్తకులు, పోలీసులు, అధ్యాపకులు, అధికారులు, కౌన్సిలర్లు, మార్గదర్శకులు, ఉద్యోగస్థులు, ఆర్థిక సంస్థల అధికారులు, సివిల్ సర్వీసులు, న్యాయవాదులు, సంబంధిత క్షేత్రాల్లో మహిళలు తమ యోగ్యతలను చాటుకుంటుంటే వారి సమర్పణ ప్రతి ప్రమాదంకు ప్రతిభ తో అంగముగా ఉంటుంది. ఈ సమర్పణలు సమాజానికి సాక్ష్యం చేసే ముఖ్య వాణిజ్యానికి ప్రముఖ అంశము.

సమాజంలో మహిళలకు వారి అధికారానికి, స్వాతంత్ర్యానికి, సమానతానికి, సహకారానికి అందించిన ప్రయత్నములు మహిళల సమర్పణలు. ఇవిల్లేనిపిది అవగాహనలు మహిళల సమర్పణల నివేదికగా ఉంటాయి.

1.ఆర్థిక సమర్థీకరణం: మహిళలకు క్రెడిట్, భూమి, ఉద్యోగ అవకాశాల యాక్సెస్ అందించడం వల్ల ఆర్థిక సమర్థీకరణం కలుగుతుంది. మహిళలు ఆర్థిక వనరులపై నియంత్రణం ఉంటే, వారికి కుటుంబ ఆదాయంలో సహాయం చేసుకోవడం, స్వతంత్రంగా ఆర్థిక నిర్ణయాలను తీసుకోవడం, మరియు వారి మరియు తమ కుటుంబ భవితిని పెంచడం అనేది సంఘటించబడేది.

2.విద్య: విద్య మహిళల సమర్థీకరణంలో ముఖ్య సాధనం. గుణము పూసుకొన్నంతటి విద్య మహిళలను ప్రత్యేకంగా ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రాంతాలలో పాల్గొని, విశేష పరిణామం అందిస్తుంది. ప్రతిభ, సామర్థ్యాలను వికసించుకొన్నంతటి విద్య మహిళలకు ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ విధాలలో పాల్గొని ఉన్నట్లుగా చేస్తుంది.

3.ఆరోగ్య పరిచర్య: మహిళలకు ఆరోగ్య సేవల యాక్సెస్ అండ్ ఇన్‌ఫర్మేషన్ అందుకోవడం మహిళల సమర్థీకరణం కోసం అత్యంత ముఖ్యం. తమ ఆరోగ్య మీద నియంత్రణం ఉంటే, వారు కుటుంబ ప్రణాళికలో, ప్రసూతి, వ్యాధుల నివారణలో నిర్ణయాలను తీసుకోవడం సాధ్యం.

సిద్దిపేట
చకిలం సునిష

క్షయ మహమ్మారిని కలిసికట్టుగా తరిమి కొడుదాం

- క్షయ వ్యాధి పై అవగాహన అవసరం
- వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి) : క్షయ వ్యాధి పై ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి అన్నారు. ప్రతి ఏటా మార్చి 24న నిర్వహించే ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం ఆదివారం రావటంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి,కూకట్ పల్లి జోన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రాంకుమార్ హెచ్ఎంటి హిల్స్ కమ్యూనిటీ హాల్లో శనివారం నిర్వహించిన ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 2024 వేడుకలలో పాల్గొన్నారు. ముందుగా ర్యాలీలో జిల్లా అధికారులతో కలిసి సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి ప్రపంచవ్యాప్త మహమ్మారి క్షయ పై అవగాహన సదస్సు నిర్వహించారు.

ముందుగా సదస్సులో డిఎంహెచ్ఓ డాక్టర్ టి.రఘునాథ్ స్వామి మాట్లాడుతూ.. టీబీవల్ల కలిగే పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ప్రతి ఒకరి పై ఉందన్నారు. టీబీ మహమ్మారిని అంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు.క్షయవ్యాధికి లింగ వివక్ష ఉండదని, ఎవరికైనా సోకుతుందన్నారు. కొవిడ్ తర్వాత టీబీపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. 1882లో డాక్టర్. రాబర్ట్ కోచ్ క్షయకి కారణమయ్యే బాక్టీరియాను కనుగొన్నట్లు పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ప్రపంచ టీబీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రోజుకు 3500 మరణాలు సంభవిస్తున్నాయని, రోగనిర్ధారణ చేయని ప్రతి కేసు సంవత్సరానికి 10-15 మంది వ్యక్తులకు సోకే అవకాశం ఉందని, క్షయవ్యాధిని ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సమర్థవంతమైన చర్యలను అమలు చేస్తున్నారని, 1-2 వారాల పాటు నిరంతర దగ్గు ఉన్న వ్యక్తులను ఉచిత పరీక్ష చేయించుకోవడానికి ఉచిత చికిత్స పోషకాహార కిట్‌ల సదుపాయంతో పాటు, డిబిటి ప్రక్రియ పోషకాహార ప్రయోజనాల కోసం వరకు రోగుల భారాన్ని తగ్గించేందుకు ప్రతి ఏఎన్ఎం, ఆశ లు ప్రోత్సహించాలి తెలిపారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో సవాళ్లతో కూడుకున్న పరిస్థితుల్లో, ప్రతిఒక్క సిబ్బంది ఎడతెగని కృషి మమ్మల్ని రాష్ట్రంలో అగ్రస్థానానికి చేర్చింది. ఏఎన్ఎంలు, ఆశ లు పోషించిన పాత్రలు క్షయవ్యాధి నిర్మూలనలో వారి ప్రాముఖ్యతను జిల్లా వైద్య అధికారి తెలిపారు. టీబీ కి వ్యతిరేకంగా పోరాటంలో ఇప్పటికీ ఉన్న సవాళ్లను తెలుపుతూ 2025నాటికి వ్యాధిని అంతం చేయడానికి అవగాహన చర్యను ప్రోత్సహించడానికి ఒక అవకాశంగా ఉపయోగించుకోవాలని తెలిపారు.

అనంతరం జిల్లా అధికారులు టీబీ రోగులకు పౌష్టికాహార కిట్‌లను పంపిణీ చేసి, ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకు ఆర్థిక ప్రయోజనాలను అందజేస్తోందని, దీని కోసం వారు పౌష్టికాహారం తినేందుకు ఉపయోగించుకోవచ్చని, క్షయని అంత మొందించేందుకు కృషి చేస్తామని సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కీసర, మల్కాజిగిరి డివిజన్ జిల్లా వైద్య ఉపాధికారి నారాయణ రావు, డాక్టర్ ఆనంద్, జిల్లా టీబీ ప్రొగ్రమ్మె అధికారి, డా.సంధ్య రాణి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.సరస్వతి టిడి మినీ హబ్స్ జిల్లా ప్రోగ్రామ్ అధికారిణి డా.పద్మావతి, డాక్టర్ మనుపప్పన్,డా.మమత, డా.సౌమ్య, మోహన్, శ్రవణ్, మధురవాణి, శశి, రామకృష్ణ టీబీ సిబ్బంది పాల్గొన్నారు.

పదేళ్లు పాలించినా అభ్యర్థులు కరువు

బిఆర్ఎస్ తీరుపై రఘునందన్ విమర్శలు

సిద్దిపేట, మార్చి 23 (జనంసాక్షి) : పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్‌కు స్థానిక అభ్యర్థి దొరకకపోవడం బాధాకరమని బీజేపీ మెదక్ పార్లమెంటరీ అభ్యర్థి రఘునందన్ రావు వ్యాఖ్యలు చేశారు. శనివారం జిల్లాలోని మర్కుక్ మండల కేంద్రంలో రంగనాయక స్వామి ఆలయంలో రఘునందన్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆపై బీజేపీ బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్, హరీష్‌రావులకు తెలంగాణలో మెదక్ పార్లమెంటు అభ్యర్థికి పోటీ చేయడానికి ఒక్కరు కూడా దొరకలేదా అని ప్రశ్నించారు. డబ్బులు తీసుకుని సీట్లు అమ్ముకుంటారా అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ ఎవరి కోసం పనిచేస్తుంది అని.. తెలంగాణ ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టిన బుద్ధి రాలేదు ఇంకా వందల కోట్లు తీసుకొని సీట్లు అమ్ముకుంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగ్గుతో రంగనాయక సాగర్‌లో దూకి చావండి అంటూ విరుచుకుపడ్డారు. 'తెలంగాణ సమాజం మిమ్మల్ని ద్వేషిస్తుంది. మీరన్న.. మీ కుటుంబం అన్న ద్వేషిస్తుంది.. సమాజం ద్వేషం పగగా మారక ముందే బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలి' అంటూ హితవుపలికారు. తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి.. ఇంతకు ముందే కరీంనగర్ జిల్లా వ్యక్తిని తెచ్చుకొని మెదక్ జిల్లాను నాశనం చేశారు. ఇప్పుడు ఇంకొక కరీంనగరోడు వస్తుండు నాశనం చేయడానికి. పక్క జిల్లాల పెత్తనం మనకు వద్దు. 610 జీవోఅమలు జరగాలంటే పక్క జిల్లాల పెత్తనం మెదక్ జిల్లాపై వద్దు. పైసల కోసం సీట్లు అమ్ముకుంటున్న బీఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎలక్షన్‌లో ప్రజలు బొంద పెట్టాలని అంటూ రఘునందన్ రావు పిలుపునిచ్చారు.

చదువు మానేసి గంజాయి వ్యాపారం

- ముఠాగా ఏర్పడ్డ ఐదుగురు యువకులు
- జగిత్యాల ఘటనలో వివరాలు వెల్లడించిన ఎస్పీ

జగిత్యాల, మార్చి 23 (జనంసాక్షి) : చదువు మానేసి గంజాయి వ్యాపారం చేసేందుకు ముఠాగా ఏర్పడ్డ ఐదుగురు యువకులు వ్యవహారంపై జగిత్యాల ఘటనలో వివరాలు వెల్లడించారు. జగిత్యాలలో తీవ్ర కలకలం సృష్టించిన డ్రగ్స్ కేసులో తాజాగా మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 10వ తరగతి విద్యార్థినులు గంజాయికి బానిసవ్వడం చూసి నివ్వెరపోయిన పోలీసులు.. వెంటనే విచారణ చేపట్టి, నిందితులను పట్టుకున్నారు. ఐదుగురు సభ్యులతో కూడిన ముఠాని అరెస్టు చేశారు. వీళ్లందరు చదువు మానేసి.. గంజాయి విక్రయిస్తున్నారని తెలిసింది. విశాఖపట్నం నుంచి గంజాయి తీసుకొచ్చి.. జగిత్యాలలో చిన్న ప్యాకెట్స్ రూపంలో అమ్ముతున్నట్టు వెల్లడైంది. ఈ విషయాలను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మీడియాకు వెల్లడించారు. జగిత్యాలలో ఈ గంజాయి ముఠాని అరెస్టు చేశామని తెలిపారు. ఇదిలావుండగా.. ఓ విద్యార్థిని తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో జగిత్యాలలో డ్రగ్స్ బాగోతం బయటపడింది. తన కూతురి ప్రవర్తనలో తేడా రావడంతో.. గంజాయికి బానిసైందన్న విషయం తెలుసుకొని, ఆయన పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టగా.. షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం 10 మంది విద్యార్థినులు గంజాయికి బానిసైనట్లు తేలింది. దీని వెనుక ఓ సెక్స్ రాకెట్ ముఠా ఉందని.. ఆ బాలికల్ని రేవ్ పార్టీలకు కూడా పంపేవారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే.. మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి, ఎట్టకేలకు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా డ్రగ్స్ వ్యాపారం ఎక్కడిదాకా వ్యాపించి ఉంది? అనే కోణాల్లో విచారిస్తున్నారు.

టెట్ ఫీజుల పెంపు సరికాదు

సిఎం రేవంత్‌కు లేఖ రాసిన బాల్క సుమన్

హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) : టెట్ ఫీజు పెంపు సరికాదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఈ మేరకు శనివారం సీఎం రేవంత్‌రెడ్డికి సుమన్ లేఖ రాశారు. టెట్ -2024 పరీక్ష ఫీజులను విద్యాశాఖ భారీగా పెంచిందని.. గత ప్రభుత్వంలో ఒక పేపర్ రాస్తే రూ.200ల ఫీజు, రెండోసారి రాసిన వారికి రూ.300 ఫీజు మాత్రమే వసూలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, త్వరలో జరగబోయే టెట్ పరీక్ష ఫీజు పేపర్‌కు రూ.1,000.. రెండు పేపర్లకు రూ.2వేలకు పెంచడం సరికాదన్నారు. పెంచిన ఫీజులతో నిరుపేద, మధ్యతరగతి అభ్యర్థులపై చాలా భారం పడుతుందన్నారు.

కేవలం 11 జిల్లా కేంద్రాల్లోనే టెట్ పరీక్ష ఉంటుందని ప్రకటించారు. దాంతో మిగతా జిల్లాల అభ్యర్థులు ఇబ్బంది పడతారన్నారు. దూరభారంతో పాటు ఆర్థికంగా భారపడుతుందన్నారు.

నియోజకవర్గానికి రంజిత్ రెడ్డి ఎవరో తెలియదు

- ఏ ప్రాంతానికి చెందిన వాడు తెలియదు
- సబితా ఇంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) : వికారాబాద్ జిల్లా పరిగి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, ఎమ్మెల్సీ సురభి వాణి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ హాజరయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకు లు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కొండ విశ్వేశ్వర్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ తరపున నిలుచోబెట్టి గెలిపించారు కేసీఆర్.. కానీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో తరుపున ఎంపీగా పోటీ చేశాడు ఓడిపోయాడని, ఇప్పుడు అదే తప్పు రంజిత్ రెడ్డి చేస్తున్నారని ఆమె అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి రంజిత్ రెడ్డి ఎవరో తెలియదు. ఏ ప్రాంతానికి చెందిన వాడు తెలియదు. అలాంటి వ్యక్తిని తీసుకువచ్చి చేవెళ్ల పార్లమెంట్కు టిఆర్ఎస్ పార్టీ తరపున నిలుచోబెట్టి గెలిపించి రంజిత్ రెడ్డి స్థాయిని పెంచింది కేసీఆర్ అని ఆమె వ్యాఖ్యానించారు. ఇప్పుడు రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కలిసి తిరిగి ఎంపిక నిలబడుతున్నాడు అప్పుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఓడిపోయాడు ఇప్పుడు రంజిత్ రెడ్డి కూడా ఓడిపోతాడని ఆమె అన్నారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కలిశాడో ఎవరికీ తెలియదు బీఆర్ఎస్ పార్టీ రంజిత్ రెడ్డికి ఎప్పుడు అన్యాయం చేయలేదననారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించి పార్టీ మారిన వారికి బుద్ధి చెబుతామని ఇంద్రారెడ్డి అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేవెళ్ల పార్లమెంట్ నుంచి బరిలో నిల్చమని ఆదేశాలు ఇచ్చారు ఆయన ఆదేశాలతో చేవెళ్ల పార్లమెంట్ కు టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా నిలబడ్డ అని అన్నారు. ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించాలి పార్టీ తరపున తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం పోరాడుతానన్నారు. ఎమ్మెల్సీ సురభి వాణి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోనే పెరిగాము కాంగ్రెస్ పార్టీలోనే నష్టపోయామన్నారు. పార్టీ కోసం ఎంతో చేశాము పార్టీ గుర్తించలేకపోయింది అందుకే కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్సీగా గెలిచానన్నారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి మారిన వారికి హెతిక్స్ ఉండాలి పార్టీ ఎక్కడ పోలేదు మళ్లి బీఆర్ఎస్ పార్టీ పుంజుకుంది, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి ప్రజలు ఆశీర్వదిస్తారు అని ఆమె అన్నారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. గెలుపొందిన నియోజకవర్గాలు భాగానే ఉన్నాయి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. పార్టీ గతంలో ఎంపీ అవకాశం కల్పించింది ఎంపిగా గెలిపించింది ఇప్పుడు ప్రభుత్వం ఓడిపోయిందని పార్టీ మారారు కొందరు పార్టీ మారిన వారు నష్టపోదు పార్టీ మారిన వారే నష్టపోతారు కాసాని జ్ఞానేశ్వర్ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రకాష్ గౌడ్ అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. 14 సంవత్సరాలు పోరాడి తెలంగాణ రాష్ట్రను తెచ్చుకున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ కొంతమంది ఎమ్మెల్యే లపై కొపంతో ప్రజలు ఓడించారు కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతాడని అనుకుంటున్నారు కేసీఆర్ ఏ హామీలు ఇస్తామని ప్రజలకు చెప్పలేదు .. ఏదో చెయ్యాలి అనుకొని రైతు బందు, రైతు భీమా ,మిషన్ భాగీరథ ,వృద్ధులకు వితంతులకు పెన్షన్లు, యాదవులకు గొర్లు ఇలా ఎన్నో పథకాలతో చేయుత అందించిన ఘనత కేసీఆర్ దే .. కాసాని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఖమ్మంలో రెడ్డి రాజుల నాటి "జాఫర్ బావి" .. రూ.కోటితో పునరుద్ధరణ

ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశాలతో రెయిన్ వాటర్ ప్రాజెక్టు

వారి సూచనలతో ఈ బావికి పూర్వ వైభవం

ఖమ్మం జిల్లా బ్యూరో,భవాని సింగ్ (జనంసాక్షి) : శతాబ్దాల నాటి కట్టడం ఏదైనా ఇప్పుడు మనందరికీ అపురూపమే. అలనాటి చరిత్రను కళ్లకు కట్టే – తార్కాణాలుగా వాటిని మనం అభివర్ణించుకుంటాం. అలాంటి ఓ పురాతన చరిత్రకు దర్పణమే ఖమ్మం ఖిల్లా. ఖమ్మం ఖిల్లా గురించి తెలియని వారుండరు. రెడ్డి రాజుల కాలం నాటి ఈ కట్టడం జిల్లా చరిత్రకే తలమానికం. అయితే ఆ ఖిల్లాలో నిర్మితమై ఉన్న 'జాఫర్ బావి' గురించి మాత్రం చాలా మందికి తెలియనే తెలియదు. వెయ్యి సంవత్సరాల చారిత్రక నేపథ్యం కలిగిన ఈ బావి గురించి ఇప్పుడు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఎందుకంటే అలనాటి చరిత్రకు సాక్షమైన జాఫర్ బావిని ప్రభుత్వం రూ.కోటి వ్యయంతో పునరుద్దరిస్తోంది.

ఖిల్లాలో అంతర్భాగంగా బావి..

క్రీ.శ. 950 సంవత్సరంలో రెడ్డి రాజుల పాలనా కాలంలో నిర్మితమైన శత్రుదుర్భేద్యమైన కట్టడమే ఖిల్లా. ఈ భారీ నిర్మాణాన్ని నాటి రాజులు ఆయుధ బాండాగారంగా ఉపయోగించేవారు. శత్రు దేశాలు అనూహ్యంగా దండెత్తినప్పుడు తక్షణమే ఖిల్లాలో ఉన్న ఆయుధాల ద్వారా శత్రువుల భరతం పట్టేందుకు అనువుగా ఈ కోట నిర్మాణం జరిగింది. అయితే ఇక్కడి ఆయుధ సంపత్తిని పరిరక్షించేందుకు కొన్ని సైనిక కుటుంబాలు ఖిల్లాలోనే నివసించేవి. వీరి నీటి అవసరాలను తీర్చేందుకు నిర్మితమైందే జాఫర్ బావి. నాటి రాజులు ఏడు భాగాలుగా ఈ బావి తవ్వకాన్ని చేపట్టారు. అంటే పైకి చూడటానికి ఒకే బావిలా కనిపించే ఈ బావిలో లోపల 7 విభాగాలుగా ఏర్పాటై ఉంటుందన్న మాట. మొత్తం బావిని రాతితోనే నిర్మించారు. బావిలోకి దిగడానికి ఏర్పాటు చేసిన మెట్లు కూడా పూర్తిగా రాతితోనే నిర్మించారు. అలనాడు ఖిల్లా ప్రాంతంలో నివసించే వందలాది కుటుంబాలకు ఈ బావి నీటి అవసరాన్ని తీర్చేదట. ఈ బావి లోపల ఓ పక్కగా 3 స్నానాల గదులు కూడా నిర్మితమై ఉండటం విశేషం. మహిళలు దుస్తులు మార్చుకోవడానికి వీలుగా ఈ గదులను నిర్మించినట్లు

చరిత్రకారులు చెబుతున్నారు.

1950 నుంచి నీటి వినియోగం..

రాజుల కాలంలో నీటి అవసరాల కోసం తవ్విన ఈ బావి ఆ తర్వాత కాలంలో వినియోగానికి నోచుకోలేదు. 1950వ సంవత్సరం నుంచి ఈ బావి నీటిని కొద్దికొద్దిగా వినియోగంలోకి తెచ్చినట్లు ఆధారాలున్నాయి. ఆ రోజుల్లో చిన్న పిల్లలు తినేందుకు వాడే పంచదార చిలుకలను ఈ బావి నీటితోనే తయారు చేసేవారట. ఈ బావి నీటిని కాకుండా మరే నీటితో చిలుకలను తయారు చేసినా అవి విరిగిపోయేవని నాటి అనుభవాలను ఇప్పటి వృద్ధులు చెప్పుకుంటున్నారు. అంటే అంతటి శుద్ధ జలంగా ఈ బావి నీటికి పేరుందని చెబుతుంటారు.

ఏడాది కరువు తీర్చిన బావి..

1969–70 సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు తలెత్తి తీవ్రమైన కరువు కాటక పరిస్థితులు నెలకొన్నాయి. ఆ సమయంలో చుక్క నీరు దొరకడం గగనంగా మారింది. ఖమ్మంలో అప్పట్లో తవ్విన హర్కార బావి, పెవిలియన్‌బావి(నేడు పెవిలియన్ గ్రౌండ్లో ఉన్నది), బోగంకుంట బావి వంటి 12 బావులు చుక్క నీరు కూడా లేకుండా పూర్తిగా అడుగంటిపోయాయి. అయితే ఆ నమయంలో పుష్కలంగా నీటి నిల్వతో కళకళలాడిన బావి ఒక్క జాఫర్ బావి మాత్రమేనట. కాగా ప్రభుత్వం దృష్టి సారించి ఈ బావి నీటిని వినియోగంలోకి తెచ్చి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చాలని భావించిందట. అనుకున్నదే తడవుగా ఫైరింజిన్ల సాయంతో జాఫర్ బావి నీటిని తోడి మోరీల ద్వారా నీటిని మళ్లించారట. నగరంలోని ప్రకాష్ నగర్ వద్ద ఉన్న పంప్ హౌస్ కి నీటిని రప్పించి అక్కడి నుంచి ఇళ్లలోకి నీటిని విడుదల చేసేవారట. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లోనూ ఈ బావిలో పుష్కలంగా నీటి ఊట ఉండటం విశేషమే మరి. రాత్రింబవళ్లు నీటిని తోడినా గంటల వ్యవధిలోనే తిరిగి నీటి నిల్వ పునరుద్ధరణ జరిగేదట. ఇలా వర్షాలు పడి మిగతా బావుల్లో నీటి నిల్వ పెరిగే వరకూ అంటే సుమారు ఓ ఏడాది కాలం పాటు పట్టణ ప్రజలకు ఈ బావి నీరే ప్రాణాధారంగా ఉపయోగపడినట్లు నాటి అనుభవాలను స్వయంగా చవిచూసిన వారు చెబుతున్నారు.

పునరుద్ధరణ చారిత్రక అవసరమే..

ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన శతాబ్దాల కాలం నాటి బావి నిన్న మొన్నటి వరకు పిచ్చి మొక్కలతో నిండిపోయింది. బావిలో పై వరకూ నీరు ఉన్నప్పటికీ వినియోగించకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి చెత్త కుప్పలా దర్శనమిచ్చింది. ఇలా దయనీయ స్థితిలో ఉన్న జాఫర్ బావికి ఇప్పుడు మహర్దశ పట్టింది. మొత్తం చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, పనికిరాని వస్తువులతో నిండిపోయిన ఈ బావి ఇప్పుడు కళకళలాడుతోంది. చరిత్రకు సాక్షీభూతమైన ఈ వారసత్వ సంపద రాబోయే తరాల వారికి తెలియ పరచాలనే ఉద్దేశ్యంతో పురావస్తు శాఖను సంప్రదించి ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశాలతో రెయిన్ వాటర్ ప్రాజెక్టు హైద్రాబాద్ వారి సూచనలతో ఈ బావికి పూర్వ వైభవం తీసుకు రావడానికి నిర్విరామంగా కృషి జరుగుతోంది. గతేడాది ఏప్రిల్ లో మొదటగా బావిలో ఉన్న నీటిని బయటకు పంపడానికి రెండు 7 హెచ్ పీ మోటార్ల ద్వారా 23 రోజుల పాటు నిరంతరంగా నీటిని తోడారు. బావిలో నీరు అంతా బయటకు పంపిన తరువాత సుమారు 90 రోజుల పాటు ప్రతీ రోజు 24 మంది వర్కర్లు నిరంతరం శ్రమించి బావిలో ఉన్న చెత్తను 60 అడుగుల పొడవు, 70 అడుగుల లోతు, 60 అడుగుల వెడల్పు అంటే సుమారు 2.12 లక్షల కు.మీ చెత్తను బయటికి తీశారు. ఇందు కోసం ఖమ్మం నగరపాలక సంస్థ సుమారు రూ.62.00లక్షల నిధులు మంజూరు చేయడం విశేషం.

మొత్తంగా ఇప్పటి వరకు పని 210 రోజుల పని దినాల్లో 6930 మంది వర్కర్లు ఈ బావి పునరుద్ధరణ కోసం శ్రమించారు. త్వరలోనే పని పూర్తి చేసి ఈ బావిని ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పదో తరగతి పరీక్షా సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, మార్చి 23 (జనంసాక్షి) : పదో తరగతి పరీక్షల నిర్వహణ జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతోపాటు, సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ బి. శ్రీదేవి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

ఉత్తమ అవార్డులు పొందిన ఆర్టీసీ కార్మికులు

హైదరాబాద్ ఈడి మరియు నల్లగొండ ఆర్ఎం చేతుల మీదుగా అవార్డులు స్వీకరించిన దేవరకొండ ఆర్టీసీ కార్మికులు

దేవరకొండ డిపో నుండి ఒక డ్రైవర్, ఇద్దరు కండక్టర్లు,ఇద్దరు మెకానిక్ లు ఏంపిక

దేవరకొండ మార్చి 23 జనంసాక్షి: దేవరకొండ డిపోకు చెందిన ఐదుగురు ఆర్టీసీ కార్మికులు ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు హైదరాబాద్ ఈడి పురుషోత్తం నాయక్, నల్గొండ ఆర్ ఎం. శ్రీదేవి చేతుల మీదుగా శనివారం నల్గొండలో ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఉత్తమ అటెండెన్స్, మాస్టర్, కే ఎం పి ఎల్,ఈ పి కే లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ అవార్డుకు అర్హత సాధించినట్లు దేవరకొండ డిపో రాజీవ్ ప్రేమ్ కుమార్ తెలిపారు. అవార్డు గ్రహీతకు జ్ఞాపికతో పాటు, ధ్రువీకరణ పత్రం, మరియు నగదు, శాలువాతో సత్కారం చేసారని తెలిపారు.అవార్డు పొందిన కృష్ణారెడ్డి డ్రైవర్, సోమ నరసయ్య కండక్టర్,ఎండి హఫీజ్ కండక్టర్, ఎండి యాకూబ్ అలీ మెకానిక్, ఎండి ముగీమ్ మెకానిక్ లకు డిపో మేనేజర్ మరియు అసిస్టెంట్ మేనేజర్ , డిపో సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాస్థాయిలో అవార్డులు పొందడం చాలా గర్వంగా భావిస్తున్నట్లు, ముందు ముందు తమ విధు లు సక్రమంగా నిర్వహించి జిల్లాలోనే దేవరకొండ డిపోకు పేరు ప్రఖ్యాత లు తీసుకువస్తానని అవార్డు గ్రహీతలు జనం సాక్షి తో తెలిపారు..

ఆటో నగర్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): ఆటో నగర్ ఏర్పాటు పనులు వేగవతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. శనివారం సూర్యాపేట మండల పరిధిలో ఇమాంపేటలో గల ఆటో నగర్, ఇండస్ట్రియల్ పార్కుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆటోనగర్‌కు ఇప్పటికే కొంత భూమిని కేటాయించామని, ఇండస్ట్రీయల్ పార్కు కొరకు కొంత భూమిని రైతుల నుండి సేకరించాల్సి రాగా కొందరు రైతులు కోర్టును ఆశ్రయించడంతో ఏర్పాటు పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు. కోర్టులో ఉన్న భూములకు కౌంటర్ ఫైల్ చేయాలని ఆర్డీవోను ఆదేశించినట్టు తెలిపారు. ఈనెల 27న రెవెన్యూ, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ అధికార జోనల్ మేనేజర్‌తో సమావేశం ఏర్పాటు చేశామని, ఈ సమావేశానికి లేఔట్స్ సిద్ధం చేసుకుని వస్తారన్నారు. వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాలలో ఇబ్బందులు రావద్దు..

ఆర్డీవో శ్రీనివాసులు

నేరేడుచర్ల(జనంసాక్షి): వేసవి కాలంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దని హుజూర్ నగర్ ఆర్డీవో వి.శ్రీనివాసులు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం నేరేడుచర్ల పురపాలక సంఘం కార్యాలయం నందు హుజూర్ నగర్ ఆర్డీవో వి.శ్రీనివాసులు మంచినీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు.మున్సిపాలిటీలో మంచి నీటి సరఫరా పై ఆరా తీశారు.ఈ సందర్భంగా మంచి నీటి సరఫరా పై సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది,వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్ణీత సమయంలోగా ఆమోదించడం జరుగుతుంది : జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, మార్చి 23 (జనంసాక్షి): టిఎస్ బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్ణీత సమయంలోగా ఆమోదించడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం (13) దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే–అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో లే–అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని

మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ లు మయాంక్ సింగ్, యువరాజ్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జెడ్పి సిఇఓ వినోద్, డిటిసిపిఓ ప్రసాద్, టిపిఓ వికాస్, రెవిన్యూ, ఇర్రిగేషన్, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి లోక్ సభ బరిలో సీపీఎం..

ఓటమి భయంతోనే ప్రతిపక్షాలపై దాడులు కేసులు -మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): దేశ ప్రధాని నరేంద్ర మోడీకి జేబు సంస్థలుగా ఈడి, ఏటీఎం కార్డుగా కార్పొరేట్ కంపెనీలు మారాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఓటమి భయంతో బిజెపి ప్రభుత్వం అనేక దాడులు, తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు.సీఎం అనేది కూడా చూడకుండా కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై గవర్నర్ల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు సాగకుండా అడ్డుపడుతూ ఆటంకపరుస్తున్నారని విమర్శించారు.ఇండియా కూటమిని పూర్తిగా బలహీనపరచాలని ఉద్దేశంలో భాగంగా రకరకాల ఎత్తులు వేస్తున్నారని అన్నారు.సీఐఏ తీసుకొచ్చి ప్రజల మధ్య ఐక్యత లేకుండా మత విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు.గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందన్నారు.ప్రజల సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. భువనగిరి ఎంపీ స్థానానికి సిపిఎం పోటీ చేస్తుందని తెలిపారు. మిగతా స్థానాల విషయంలో ఆలోచించి తగు నిర్ణయం ప్రకటిస్తామన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా తీవ్ర కరువు పరిస్థితి నెలకొని ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని, కరువు మండలాలను ప్రకటించాలని కోరారు.ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్యల నివారణకు కమిటీల ఏర్పాటు -జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా కేంద్రం సమీపంలోని ఇమాంపేటలోని త్రాగు నీటి శుద్ధి కేంద్రంను శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు పరిశీలించారు.త్రాగునీటి సరఫరా జరుగుతున్న తీరును ఏఈ జనార్దన్ అడిగి తెలుసుకున్నారు.జిల్లాలోని చందుపట్ల, చిల్పకుంట్ల, ఇమాంపేట ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ నందు గ్రిడ్ డీఈ రాజేందర్ అందుబాటులో లేకపోవటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు త్రాగునీటి సమస్యల నివారణ కొరకు కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో త్రాగునీటి సమస్యల నివారణ కొరకు ప్రతి మండలం, మున్సిపాలిటీకి ఒక్కటి చొప్పున జిల్లా అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కమిటీలు ఆయా గ్రామాలలో పర్యటించి త్రాగు నీటి తీవ్రతను గుర్తించి ఎప్పటికప్పుడు నివేదికలు అందిస్తారని తెలిపారు. సంబంధిత కమిటీ సభ్యులతో ఆర్డీఓలు వారంలో రెండు సార్లు సమీక్ష సమావేశం నిర్వహించాలని తెలిపారు.ప్రతి గురువారం జిల్లా స్థాయిలో సమావేశం ఉంటుందని తెలిపారు. పాలేరు నుండి చందుపట్ల, చిల్పకుంట్ల ద్వారా త్రాగు నీటి సరఫరా మున్సిపాలిటీలకు, మండలాలకు సరఫరా సజావుగా జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఏఈ జనార్దన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెంకట్రావు..

పెన్ పహాడ్, మార్చి 23 (జనంసాక్షి) : మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు, జిల్లాలోని 67 పరీక్షా కేంద్రాలకు 67 మందిని స్పెషల్ ఆఫీసర్ లను నియమించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జరగబోవు మూడు పరీక్షలు స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో సజావుగా జరిగేందుకు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సూచించారు. ఆక్కడ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. సెల్ఫోన్ అనుమతించవద్దని అందరి విద్యార్థులను తనిఖీ చేసి తదుపరి పరీక్షా కేంద్రాలకు అనుమతించాలని కలెక్టర్ చీఫ్ సూపర్నెంట్ డిఎస్ వెంకటయ్యకు తెలిపారు. పాఠశాలలోని అన్ని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు, అనంతరం లోక్సభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాలను విజిట్ చేశారు. పీ ఎస్ ఎన్: 145, 146,147 పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పన త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. భద్రతాపరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమం లో చీఫ్ సూపర్డెంట్ డిఎస్ వెంకటయ్య ,డివో డి వెంకన్న, తాసిల్దార్ మహేందర్ రెడ్డి. ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎస్సై పెరక రవీందర్ , పంచాయతి కార్యదర్శి శివ అదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

యువతా..కదులు..

ఓటు నమోదుకు చివరి తేదీ ఏప్రిల్ 15

నల్లగొండ బ్యూరో, మార్చ్ 24,(జనం సాక్షి) సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. కేంద్ర ఎన్నికల సంఘం ఓటు నమోదుకు మరో అవకాశం ఇచ్చింది. ఏప్రిల్ 15 వరకు కొత్తగా ఓటరు నమోదుతో పాటు మార్పులు చేర్పులు చేసుకునే వెసులుబాటు కల్పించింది. కేంద్ర ఎన్నికల సంగం ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా విడుదల చేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 35,20,256 మంది ఓటర్లు ఉన్నారు.

ఆన్‌లైన్‌లోనూ అవకాశం..

ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు యువత తమ పేరు జాబితాలో నమోదు చేసుకోవాలి. 18ఏళ్లు నిండిన వారు తమ పేరు నమోదు చేసేందుకు ఫారం 8 నింపి ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో బిఎల్‌వో, నియోజకవర్గ ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పుడు పేరు నమోదు చేసుకుంటే మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో యువత ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే వారు సిఈఓ తెలంగాణ.ఎన్ఐసి.ఇన్ లేదా ఎన్‌విఎస్‌పి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో ఫారం%--%8లో వివరాలు పూర్తి చేయాలి. ఓటు ఉందో, లేదో కూడా అందులో చూసుకోవచ్చు.

ఇటీవల స్వల్పంగా పెరిగి..

మళ్లీ ఓటరు నమోదుకు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత, ఫిబ్రవరిలో వచ్చిన ఓటర్ల జాబితా ప్రకారం చూస్తే స్వల్పంగా ఓటర్లు పెరిగారు. ఇంకా నమోదు చేసుకునేందుకు చాలా మంది ముందుకొస్తున్నారు. మరో 20 రోజులకు పైగా అవకాశం ఉంది.

మహిళలే అధికం..

జాబితా సవరణకు అవకాశం కల్పించిన ప్రతిసారి మహిళలు ఎక్కువ సంఖ్యలో నమోదు చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. ఈ సారి మహిళాశక్తి చాటే సమయం వచ్చింది. వారి నిర్ణయమే కీలకం కానుంది.

ఏఐ టూల్స్‌తో కొత్త ల్యాప్‌టాప్

శాంసంగ్ నుంచి కొత్త ఆవిష్కరణ

జనంసాక్షి:దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ సంస్థ శాంసంగ్ కొత్త ల్యాప్‌టాప్‌ను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. ఇప్పటికే గెలాక్సీ బుక్4 సిరీస్‌లో బుక్4 ప్రో, బుక్4 ప్రో 360లను తీసుకొచ్చిన సంస్థ.. తాజాగా గెలాక్సీ బుక్ 4 పేరుతో మరో కొత్త ల్యాపీని ఆవిష్కరించింది. ఫొటో రీమాస్టరింగ్, వీడియో ఎడిటింగ్ లాంటి ఏఐ టూల్స్ పాటు మరో వినూత్న ఫీచర్‌ను ఇందులో జోడించింది.శాంసంగ్ గెలాక్సీ బుక్4 కొత్త ల్యాప్‌టాప్ ఇంటెల్ కోర్ 5 ప్రాసెసర్+ 8జీబీ ర్యామ్ వేరియంట్ ధర రూ.70,990గా కంపెనీ పేర్కొంది. అదే ప్రాసెసర్‌లో 16జీబీ ర్యామ్ వేరియంట్ ధర రూ.75,990గా కంపెనీ నిర్ణయించింది. ఇక ఇంటెల్ కోర్ 7 ప్రాసెసర్+ 16జీబీ ర్యామ్ వేరియంట్ ధర రూ.85,990గా శాంసంగ్ వెల్లడించింది. గ్రే, సిల్వర్ రంగుల్లో ఇవి లభిస్తాయి. ఇప్పటికే వీటి విక్రయాలు ప్రారంభమయ్యాయని, కంపెనీ అధికారిక వెబ్‌సైట్, ఆన్‌లైన్ స్టోర్లతో పాటు ఇతర రిటైల్ స్టోర్ల ద్వారా కొనుగోలు చేయొచ్చని శాంసంగ్ తెలిపింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డు ద్వారా కొనుగోలు చేస్తే రూ.5 వేలు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ అందించనుంది. 24 నెలల పాటు నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయం కల్పిస్తోంది.ఇక ఫీచర్ల విషయానికొస్తే.. ఈ కొత్త ల్యాప్‌టాప్ 15.6 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ఎల్ఈడీ యాంటీ గ్లేర్ స్క్రీన్‌తో వస్తోంది. 54చిష్ట బ్యాటరీతో వస్తున్న ల్యాపీ 45చి ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. ప్రీ ఇన్‌స్టాల్డ్ విండోస్11తో రానుంది. ఏఐ ఫొటో రీమాస్టర్ టూల్‌ని కలిగిఉంటుంది. దీని సాయంతో పాత చిత్రాలను, తక్కువ క్వాలిటీతో ఉన్న ఫొటోలను అనవసర లైటింగ్ ఎఫెక్ట్స్ తీసేసి అందంగా మార్చుకోవచ్చు. స్టోరేజీని 1టీబీ వరకు పెంచుకొనే సదుపాయం ఉంది. ల్యాపీలోని ఇన్‌బిల్ట్ కెమెరా చాలకపోతే.. శాంసంగ్ స్మార్ట్‌ఫోన్‌ను వెబ్‌క్యామ్‌గా ఉపయోగించుకొనే సదుపాయాన్ని ఇందులో అందిస్తున్నారు. ఒక హెచ్‌డీఎంఐ పోర్ట్, రెండు యూఎస్‌బీ టైప్-సి పోర్టులు, రెండు యూఎస్‌బీ 3.2 పోర్ట్స్, మైక్రో కార్డ్ ఎస్‌డీ కార్డ్ రీడర్, ఆడియో జాక్, ఖీఏ 45 స్లాట్ వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి.

ఒడిదుడుకుల మార్కెట్‌లో నిలదొక్కుకోండిలా..

జనంసాక్షి:స్టాక్ మార్కెట్ అంటేనే ఒడిదుడుకుల సహజం. పెట్టుబడి పెట్టిన స్టాక్‌లకు సంబంధించి, సెబీ, ఆర్‌బీఐ, ప్రభుత్వం.. తీసుకునే నిర్ణయాలకు సంబంధించి చిన్న వార్త వచ్చినా దానికి ప్రతికూలంగానో, అనుకూలంగానో మార్కెట్లు స్పందిస్తుంటాయి.ఒక్క రోజులోనే మదుపరుల సంపద కొన్ని లక్షల కోట్ల రూపాయలు ఆవిరవుతుంది.. మరోరోజు తిరిగి గరిష్ఠ స్థాయికి చేరుతుంది. మార్కెట్‌లో నిత్యం పెరిగే స్టాక్‌లు ఉండవు. ఎంత మంచి ఫండమెంటల్స్ ఉన్న కంపెనీ షేర్ అయినాసరే ఎప్పుడోఒకప్పుడు పడిపోవాల్సిందే.ఇటీవల మధ్య, చిన్న స్థాయి షేర్ల ధరలు బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని, ఇవి ఏమాత్రం సహేతుకంగా కనిపించడం లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ అభిప్రాయం వ్యక్తం చేసింది. చిన్న మదుపరులు పెట్టుబడులు పెట్టే ముందు కాస్త అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది. ఈ నేపథ్యంలో పెట్టుబడుల విషయంలో అనుసరించాల్సిన మార్గాలేమిటో నిపుణులు తెలియజేస్తున్నారు.మార్కెట్ ఎప్పుడూ స్థిరంగా ఉండదు. అస్థిర మార్కెట్‌లో ఎన్నో భయాందోళనలు ఉంటాయి. వదంతులు వస్తుంటాయి. వీటన్నింటి ఆధారంగా పెట్టుబడి నిర్ణయం తీసుకోవడం మంచిది కాదు. ఆందోళనలకు గురిచేసే విశ్లేషణలు, సలహాలతో చాలామంది తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం, నష్టపోవడం చూస్తూనే ఉంటారు. మార్కెట్లు తిరిగి కోలుకున్నప్పుడు రాబడి ఆర్జించే అవకాశాలు కోల్పోతారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లలాంటివి మీ దగ్గరున్న నగదు నిల్వల విలువను తగ్గిస్తాయి. పెట్టుబడుల రూపంలో ఉన్నప్పుడే మంచి ఫలితాలు రాబట్టుకోగలం.



పెట్టుబడుల విలువ తగ్గిపోగానే ఆందోళన చెందడం కాదు. మీరు తెలుసుకుంటున్న సమాచారం ఎంత మేరకు సరైనదో చూసుకోండి. మార్కెట్లు పడిపోతున్నప్పుడు పెట్టుబడుల విలువ తగ్గడం సహజమేననే వాస్తవాన్ని అంగీకరించాలి. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు వేసుకోవాలి.దీర్ఘకాల లక్ష్యాలతో మార్కెట్‌లో పెట్టుబడి పెడితే అధికమొత్తంలో రాబడి అందుతుంది. చాలా మంది మొదట లాంగ్‌టర్మ్ కోసమనే మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేస్తారు. కానీ ఇతర కారణాల వల్ల స్వల్పకాలంలోనే ఆ మొత్తాన్ని ఉపసంహరించుకుంటారు. దాంతో నష్టమే కలుగుతుంది. పెట్టుబడులు ఎప్పుడూ ఏదో ఒక ఆర్థిక లక్ష్యానికి అనుగుణంగా ఉండాలి. వాటిని సాధించే వరకూ మదుపు సాగుతూనే ఉండాలి. మధ్యలోనే వదిలేయొద్దు.మార్కెట్‌లో నష్టం రావడం సాధారణం. అలాఅని తీవ్ర నష్టాల్లోకి వెళ్లే వరకు పెట్టుబడులను కొనసాగించకూడదు. ఫలానా నష్టం వరకు భరించేలా స్టాప్‌లాస్‌ను ఉంచుకోవాలి. నష్టభయాన్ని పరిమితం చేసుకునేందుకు ప్రయత్నించాలి. పెట్టుబడులు ఒకే చోట కాకుండా.. పలు పథకాలకు కేటాయించాలి. నష్టభయం అధికంగా ఉంటూ, ఎక్కువ రాబడినిచ్చే పథకాల్లో కొంత, సురక్షిత పథకాల్లో కొంత మొత్తం మదుపు చేయాలి. ఈక్విటీ ఆధారిత పెట్టుబడులే కాకుండా, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ల వంటి స్థిరాదాయ పథకాలనూ ఎంచుకోవాలి.మంచి యాజమాన్యం, పనితీరు బాగున్న సంస్థల షేర్లు పతనం సమయంలో అందుబాటు ధరలోకి వస్తాయి. ఇలాంటి వాటిని ఎంచుకొని, దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడులు పెట్టే ప్రయత్నం చేయాలి. మార్కెట్లు మళ్లీ పెరుగుతున్నప్పుడు ఇవి మంచి లాభాలను పంచే అవకాశం లేకపోలేదు. మంచి షేర్లను అవకాశాన్ని బట్టి యావరేజ్ చేసుకోవచ్చు. నష్టభయాన్ని ఎంత మేరకు భరించగలరో చూసుకోవాలి.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 3.95	₹ 3.97

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

(22 క్యారెట్లు)	(24 క్యారెట్లు)
₹61,250	₹66,820

చెన్నై

(22 క్యారెట్లు)	(24 క్యారెట్లు)
₹61,850	₹67,470

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹80,500

ఆరోగ్య బీమా కంపెనీల క్లెయిమ్స్ రేషియో

వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల నుంచి కుటుంబ సభ్యులకు ఆరోగ్య రక్షణ ఇవ్వడానికి చాలా మంది ఆరోగ్య బీమా పాలసీ కొనుగోలు చేస్తున్నారు.వైద్య అవసరం ఏర్పడినప్పుడు బీమా ఆర్థికంగా ఎంతో రక్షణ ఇస్తుంది. అయితే, బీమా కొనుగోలు చేసేముందు ఏ బీమా సంస్థ వేగంగా, ఎక్కువ శాతం క్లెయిం సెటిల్ చేస్తుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వివిధ ఆరోగ్య బీమా సంస్థల క్లెయిం రేషియో ఎంత ఉందో ఇక్కడ చూడొచ్చు.

బ్యాంక్ సీఈవో దాతృత్వం

వెయ్యి రూపాయలకు రూ.2 కోట్లు గిఫ్ట్ ఇచ్చాడు

చేసిన మేలును మరిచిపోయే ఈ రోజుల్లో కూడా ఎప్పుడో తీసుకున్న 1000 రూపాయలకు ఏకంగా రూ.2 కోట్లు తిరిగి ఇచ్చి అందరి చేతా ఔరా అనిపించుకున్నారు. ఇంతకీ ఆయన ఎవరు, ఎక్కడ పనిచేస్తున్నారు అనే వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. వైద్యనాథన్ అంటే ఎవరికీ తెలియకపోవచ్చు. కానీ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ అంటే కొందరికి గుర్తొస్తుంది. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కంటే ఈయన చేసిన దాతృత్వం వల్ల చాలా మందికి సుపరిచయం. ఆపదలో ఉన్న వారికి తన షేర్లను గిఫ్ట్ ఇస్తూ ఎంతోమందిని ఆదుకుంటున్నారు. వైద్యనాథన్ ఇప్పటికి రూ. 80 కోట్ల విలువ చేసే షేర్లను ప్రజలకు పంచిపెట్టారు. తాజాగా మరో 5.5 కోట్ల రూపాయల విలువైన షేర్లను మరో ఐదు మందికి గిఫ్ట్‌గా ఇచ్చేసారు. అంటే 7 లక్షల షేర్స్ (మార్చి 22న ఒక్కో షేర్ ధర రూ.78 వద్ద ముగిసింది) గిఫ్ట్ ఇచ్చారు. ఇందులో రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ అధికారి వింగ్ కమాండర్ 'సంపత్ కుమార్' ఉన్నారు. ఇక్కడ తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే.. సంపత్ కుమార్ గతంలో ఎప్పుడో వైద్యనాథన్‌కు 1000 రూపాయలు అప్పుగా ఇచ్చారట. దాన్ని గుర్తుపెట్టుకుని ఇప్పుడు వైద్యనాథన్ ఏకంగా వైద్య సహాయం కోసం 2.50 లక్షల షేర్స్ (సుమారు రూ. 2 కోట్లు) గిఫ్ట్ ఇచ్చారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇదే వైరల్ అవుతోంది. కేవలం వెయ్యి రూపాయలకు.. 2 కోట్ల రూపాయలు గిఫ్ట్ ఇచ్చారంటే అయన దాతృత్వాన్ని మాటల్లో వర్ణించడం కష్టం.రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ అధికారికి మాత్రమే కాకూండా మనోజ్ సహాయ్ అనే వ్యక్తికి 50 వేల షేర్స్, సమీర్ మాత్రే అనే వ్యక్తికి మరో 50 వేల షేర్స్ అందించారు. తన సహోద్యోగి మరణించడం వల్ల అతని కుటుంబాన్ని ఆదుకోవడంలో భాగంగా వారికి 75వేల షేర్స్ ఇచ్చారు. ఎ.కనోజియా అనే వ్యక్తికి కూడా 2.75 లక్షల షేర్స్ ఇచ్చినట్లు సమాచారం.

ఆప్ కార్యాలయానికి తాళం..

అసలేంజరుగుతోంది?
ఆప్ నేతల ఆగ్రహం
కేజ్రీవాల్ అరెస్టుపై జర్మనీ ప్రకటన
తీవ్రంగా మండిపడ్డ కేంద్రం

దిల్లీ(జనంసాక్షి):మద్యం విధానంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయినప్పటి నుంచి దేశ రాజధానిలో రాజకీయ వేడి రాజుకుంటోంది.తమ అధినేతను అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా.. పార్టీ ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం మూసి వేయించిందని ఆప్ నేతలు మండిపడుతున్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఓ జాతీయ పార్టీ కార్యకలాపాలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని ఆప్ మంత్రి ఆతిశీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రం అరాచకంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.కేంద్రం వ్యవహరిస్తున్న తీరు రాజ్యాంగం నిర్దేశించిన హద్దులు దాటి ప్రవర్తించడమేనని ఆతిశీ మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు అనుమతి కోరామని, నేరుగా వెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఐటీవోలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లేందుకు అన్ని మార్గాలను కేంద్ర ప్రభుత్వం మూసివేయించిందని మరో ఆప్ మంత్రి సౌరవ్ భరద్వాజ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సమయంలో ఇలా వ్యవహరించడం నిరంకుశత్వమేనని దుయ్యబట్టారు.దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని ఐటీఓ సమీపంలోని ఆప్ కేంద్ర కార్యాలయాన్ని అధికారులు శుక్రవారం మూసివేశారు. ఇక్కడికి సమీపంలోనే భాజపా కార్యాలయం ఉంది. కేజ్రీవాల్ అరెస్టుపై నిరసన తెలిపేందుకు ఆప్ నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలోనే అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. మరోవైపు కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు ఈనెల 28 వరకు ఈడీ కస్టడీకి అనుమతిచ్చిన సంగతి తెలిసిందే.

కేజ్రీవాల్ అరెస్టుపై జర్మనీ ప్రకటన.. తీవ్రంగా మండిపడ్డ కేంద్రం

మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకుంది. దీనిపై జర్మనీ విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన దుమారం రేపింది. కేజ్రీవాల్ విచారణ పారదర్శకంగా జరగాలంటూ అనవసర వ్యాఖ్యలు చేసింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దిల్లీలోని జర్మనీ రాయబారిని కేంద్ర విదేశాంగ శాఖ పిలిచి నిలదీసింది. అసలేం జరిగిందంటే.. కేజ్రీవాల్ అరెస్టుపై జర్మనీ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి శుక్రవారం ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. "భారత్ ప్రజాస్వామ్య దేశం. ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ న్యాయపరమైన, నిష్పాక్షికమైన విచారణకు అర్హులు. అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను ఎలాం టి పరిమితులు లేకుండా ఆయన వినియోగించు కోవచ్చు" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జర్మనీ స్పందనపై కేంద్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దిల్లీలోని ఆ దేశ రాయబారికి సమన్లు పంపింది. దీంతో ఈ ఉదయం జర్మనీ ఎంబసీ డిప్యూటీ హెడ్ జార్జ్ ఎంజ్‌వీలర్ కేంద్ర విదేశాంగ శాఖ కార్యాల యానికి వచ్చారు. ఆయన వద్ద భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇది మా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని మండిపడింది.మద్యం పాలసీకి సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు గురువారం రాత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. నిన్న కోర్టులో హాజరుపర్చగా.. న్యాయస్థానం ఏడు రోజుల కస్టడీకి అప్పగించింది. ఈ క్రమంలోనే జైలు నుంచి ఆయన పంపిన సందేశాన్ని సీఎం సతీమణి సునీత కేజ్రీవాల్ నేడు చదివి వినిపించారు. తనను సుదీర్ఘకాలం కటకటాల వెనక ఉంచే జైలే లేదని ముఖ్యమంత్రి అన్నారు.

లోక్‌సభ ఎన్నికల బరిలో సినీనటి నేహాశర్మ !

జనంసాక్షి:సినీ రంగం నుంచి మరో నాయిక రాజకీయాల్లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రముఖ బాలీవుడ్ నటి, మోడల్ నేహాశర్మ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. బిహార్ నుంచి ఆమెను బరిలోకి దింపాలని నేహా తండ్రి, కాంగ్రెస్ నేత అజిత్ శర్మ ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. దీనిపై తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు."బిహార్‌లోని భగల్‌పుర్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు మంచి పట్టు ఉంది. 'ఇండియా' కూటమి సీట్ల సర్దుబాటులో భాగంగా ఈ స్థానం కాంగ్రెస్‌కే దక్కాలి. దీనిపై చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ ఈ సీటు మా పార్టీకి వస్తే.. నేను పోటీ చేయడం లేదా నా కుమార్తె నేహాశర్మను బరిలోకి దించాలని భావిస్తున్నా. దీనిపై పార్టీని సంప్రదిస్తున్నా. తుది నిర్ణయం హైకమాండ్‌దే" అని భగల్‌పుర్ ఎమ్మెల్యే అజిత్ శర్మ వెల్లడించారు.బిహార్‌లో మొత్తం 40 లోక్‌సభ స్థానాలున్నాయి. ఇప్పటికే ఎన్డీయే మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకాలు పూర్తవగా.. 'ఇండియా' కూటమి చర్చలు జరుపుతోంది. త్వరలోనే దీనిపై ప్రకటన ఉంటుందని ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ వెల్లడించారు. హీరో రామ్‌చరణ్ నటించిన 'చిరుత' సినిమాతో వెండి తెరకు పరిచయమైన నేహా శర్మ.. ఆ తర్వాత 'కుర్రాడు' చిత్రంలో కన్పించింది. అనంతరం టాలీవుడ్‌కు దూరమైన ఆమె.. పలు బాలీవుడ్, తమిళ్, మలయాళ సినిమాల్లో నటించింది.

రాహుల్‌పై పోటీకి అబ్దుల్లాకుట్టి

ముస్లిం అభ్యర్థి బరిలో దించేందుకు బీజేపీ మాస్టర్ ప్లాన్..

చిజీఎజీనిజీట: కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా బీజేపీ మాస్టర్ ప్లాన్ వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన పోటీ చేస్తున్న వయనాడ్ పార్లమెంటు నియోజకవర్గంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు, మైనారిటీ ముఖ్య నేత ఏపీ అబ్దుల్లాకుట్టిని పోటీకి దింపవచ్చునన్న ప్రచారం సాగుతోంది.ఇక్కడ ఎల్‌డీఎఫ్ నుంచి అన్నీ రాజా పోటీలో ఉన్నారు. కేరళలో బీజేపీ 12 మంది అభ్యర్థుల జాబితాను ముందుగా ప్రకటించింది. దాని మిత్రపక్షమైన బీడీజేఎస్ కూడా నాలుగు స్థానాల్లో తన అభ్యర్థులను ప్రకటించింది. వయనాడ్ మినహా మూడు నియోజకవర్గాలైన కొల్లాం, ఎర్నాకుళం, అలత్తూర్‌లలో అభ్యర్థుల ఖరారు ఒకటి లేదా రెండు రోజుల్లో వెలువడుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ మూడు నియోజకవర్గాల్లో ఏదో ఒక చోట సీనియర్ నేత సందీప్ వారియర్‌ను బరిలోకి దించే అవకాశం ఉందని సమాచారం.వాయనాడ్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మూడు ముస్లింలు అధికంగా ఉన్న మలప్పురం జిల్లా పరిధిలోకి వస్తాయి. దీంతో ఇక్కడ ఐయూఎంఎల్ గణనీయమైన ప్రాబల్యాన్ని కలిగి ఉంది. ఈ పరిస్థితిని అంచనా వేస్తోన్న బీజేపీ ఢిల్లీకి చెందిన యువమోర్చా నేత అనూప్ ఆంటోనీ పేరును కూడా పరిశీలిస్తోంది. అనూప్ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో అంబలపుజ నుంచి పోటీ చేశారు. ఒకట్రెండు రోజుల్లో సమావేశం కానున్న పార్టీ కేంద్ర ఎన్నికల సంఘం తుది నిర్ణయం తీసుకోనుంది.ఏపీ అబ్దుల్లాకుట్టి పూర్తి పేరు అరువన్‌పల్లి పుతియాపురక్కల్ అబ్దుల్లాకుట్టి. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఉన్న ఈయన కేరళ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశారు. కేరళ రాష్ట్రంలోని కన్నూర్ లోక్ సభ నుంచి రెండు సార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. అలాగే కన్నూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగానూ పనిచేశారు.

గుజరాత్‌లో బీజేపీకి షాక్..

పోటీ నుంచి తప్పుకున్న మరో ఎంపీ అభ్యర్థి

గాంధీనగర్(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో అభ్యర్థుల ప్రకటన, ప్రచారాలతో రాజకీయ పార్టీలు హోరెత్తిస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి.ఓవైపు పార్లమెంట్ ఎన్నికల్లో సీటు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేతలు.. పార్టీ మారి, లేదా స్వతంత్రంగా బరిలోకి దిగేందుకు ప్రయత్నిస్తుంటే.. మరోవైపు కేంద్రంలోని అధికార బీజేపీకి చెందిన పలువురు ఎంపీ అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకుంటున్నారు. ఇప్పటి వరకు ఇద్దరు లోక్ సభ అభ్యర్థులు పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు.వివరాలు.. గుజరాత్‌కు చెందిన బీజేపీకి చెందిన మహిళా ఎంపీ లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. వ్యక్తిగత కారణాలతో పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు శనివారం వెల్లడించారు. బీజేపీకి చెందిన రంజన్‌బెన్ ధనంజయ్ భట్ వడోదర నుంచి రెండు సార్లు ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. దీంతో మూడోసారి కూడా వడోదర నుంచి ఆమెనే అభ్యర్థిగా బీజేపీ ప్రకటించింది.అయితే వడోదర లోక్‌సభ స్థానం నుంచి భట్‌ను తిరిగి నామినేట్ చేయడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీ తీసుకున్న నిర్ణయాన్ని విమర్శిస్తూ బ్యానర్లు వెలిశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో రంజన్‌బెన్ భట్ లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తాను తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.ఈ మేరకు శనివారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.రంజన్ భట్ తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే మరో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఎన్నికల రేసు నుంచి వైదొలిగారు. సబర్‌కాంత బీజేపీ అభ్యర్థి భిఖాజీ ఠాగూర్ కూడా వ్యక్తిగత కారణాలతో ఎంపీగా పోటీ నుంచి తప్పుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ట్విటర్‌లో ప్రకటించారు. అయితే అతని ఇంటి పేరు, కులంపై వివాదం చెలరేగడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.కాగా సబర్‌కాంత నుంచి రెండుసార్లు గెలుపొందిన దిప్‌సిన్ రాథోడ్‌ను కాదని భిఖాజీకి ఈసారి బీజేపీ టికెట్ ఇచ్చింది.

జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

నేను సామాన్యుల ముఖ్యమంత్రిని..

ఇబ్బందులను తెలియజేయగా.. లోక్‌సభ ఎన్నికల నియయామవళి ముగియగానే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది.

హైదరాబాద్‌లో కాంగ్రెస్ భారీ బహరంగ సభ

తరువాత కాంగ్రెస్ ఏర్పాటు చేస్తున్న మొదటి సభ ఇదే కావడంతో ఆ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సభ సక్సెస్ చేయడానికి నేతలు కష్టపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రులు తుక్కుగూడ మైదానాన్ని సందర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు మందు కూడా తుక్కుగూడలో సోనియా తదితరులతో భారీ బహిరంగ సభ నిర్వహించి ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. ఈ క్రమంలో అదే సెంటిమెంటుతో తెలంగాణ కాంగ్రెస్ ఏప్రిల్ మొదటి వారంలో తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు పలువురు ఏఐసీసీ ముఖ్యనాయకులు హాజరవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల ఏఐసీసీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను తెలుగులో ఇక్కడ మల్లికార్జున ఖర్గే విడుదల చేస్తారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఏర్పాటు చేస్తున్న ఈ సభ నుంచే ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టనున్నట్టు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇతర ముఖ్య నాయకులు కలిసి నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

భారాసకు మరో షాక్

రెడ్డిని కలిసిన ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే చొరవ చూపిందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా నిరుపేద కుటుంబాలకు తోడ్పాటు అందుతుందని తెలిపారు. అయితే, వైశ్యుల్లో కీలక నేతగా ఉన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త, సీఎం రేవంత్‌ను కలవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. త్వరలోనే తన అనుచరులు, అభిమానులతో కలిసి 'హస్తం' తీర్థం పుచ్చుకోనున్నట్టు చర్చ మొదలైంది. ఈ మేరకు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. సామాజిక సేవా కార్యక్రమాలతో వైశ్యులతో పాటు అన్నివర్గాల మన్ననలు పొందిన శ్రీనివాస్ గుప్త పార్టీ మారడం బీఆర్ఎస్‌కు నష్టం చేకూర్చనుందని విశ్లేషకుల అభిప్రాయం.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24 మార్చి 2024
తెలంగాణ

కౌశిక్ ఒళ్ళు దగ్గర పెట్టుకో లేదంటే నాలుక చీరేస్తాం..

పాలిటికల్ బ్రోకర్ కౌశిక్ రెడ్డి

కుటుంబ సభ్యులను ముందు పెట్టుకొని ఓట్లలో గెలిచిన నీకు పొన్నం గురించి మాట్లాడే అర్హత లేదు..నీ కన్నా రంగులు మార్చే ఊసరవెల్లి నయం..

జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్

కరీంనగర్ బ్యూరో మార్చి 23(జనంసాక్షి) :

హుజురాబాద్ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నేడు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండలంలో స్థానిక మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంత సుధాకర్, కాంగ్రెస్ నేతలు గుండారపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య తదితర నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ...హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయ వ్యభిచారి కౌశిక్ రెడ్డి, మొన్నటి ఎన్నికల్లో తనకు ఓటు వేయకపోతే శవ యాత్ర చేస్తా అని చెప్పి మహిళలను సెంటిమెంట్ తో ఆకట్టుకొని గెలిచిన వాడివి. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు నేడు రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకు చేరినాయి. కౌశిక్ రెడ్డి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రా.. ప్రజలు నిన్ను బొంద పెడతారు. పొన్నం ప్రభాకర్ పై మరొకసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చేరెస్తాం అని హెచ్చరించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నాడు నీకు కాంగ్రెస్ పార్టీ లో రాజకీయ భిక్ష పెడితే నేడు నువ్వు హుజురాబాద్ లో రాజ్యమేలుతున్నావని నువ్వు చేయని అరాచకం లేదు, పోలీసుల నుండి మొదలు అధికారులపై నువ్వు అసభ్య పదజాలంతో విరుచుకు పడింది నిజం కాదా అని తాడి చెట్టు అంత ఎత్తు ఎదిగిన నీకు దున్న పోతుకు ఉన్నంత దిమాక్ కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ విద్యానికేతన్‌లో..

- మండలస్థాయి యువజన క్రీడోత్సవం..

గోదావరిఖని, మార్చి 23, (జనంసాక్షి):

భారత ప్రభుత్వ యువజన క్రీడా మంత్రిత్వ శాఖవారి నెహ్రూయువక కేంద్రం పెద్దపల్లి సహకారంతో సంకల్ప యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామగుండం మండలస్థాయి యువజన క్రీడోత్సవం అడ్డగుంటపల్లి శ్రీరామవిద్యానికేతన్‌లో విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, షటిల్ పోటీలు శనివారం నిర్వహించారు.అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథులచే బహుమతులు అందించారు. రన్నర్స్‌కు కూడా బహుమతులిచ్చారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విద్యాసంస్థ చైర్మన్ యస్ వెంకటేశ్వరరావు,విశిష్ట అతిథులుగా అందె సదానందం, సాహితీవేత్త డాక్టర్ డి.లక్ష్మినర్సయ్య, కాకతీయ కళాశాల పీఈటీ బి.తిరుపతి,ప్రధానోపాధ్యాయురాలు యస్.జ్యోతి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఎన్‌వైపీ రాష్ట్ర అధ్యక్షులు కె.యాదవరాజు అధ్యక్షత వహించారు.సంకల్ప యూత్ వెల్ఫేర్ సెక్రటరీ సాయిశ్రీ స్వాగతోపన్యాసంతో కార్యక్రమం మొదలైంది.స్వాతంత్ర ఉద్యమంలో అసువులుబాసిన సర్దార్ భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవుల 93వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలతో శ్రద్ధంజలి ఘటించారు.యువత దేశం పట్ల సేవానిరతి, దేశభక్తి కలిగి ఉండాలని పలువురు సూచించారు.తల్లితండ్రులను, దేశాన్ని, గురువులను పూజించి ఆ రోగ్యావంతమైన జీవనాన్ని ఆటల ద్వారా పొందాలన్నారు. దేశం కోసం ఒక గంట సమయం కేటాయించాలని సందేశం ఇచ్చారు.

రామగుండం లయన్స్ క్లబ్ నేతృత్వంలో..

అంగవైకల్యులకు ఉచిత కృత్రిమ అవయవాలు పంపిణీ..

గోదావరిఖని, మార్చి 23, (జనంసాక్షి):

రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం లయన్స్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో 30మందికి ఉచిత కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు.అధ్యక్షులు తానిపర్తి విజయలక్ష్మి, సెక్రటరీ బంక కళావతి, ట్రెజరర్ మనిషా అగర్వాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ ముద్దసాని ప్రమోద్‌కుమార్‌రెడ్డి హాజరై కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి సేవ చేయడంలో రామగుండం లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందన్నారు.గడ్డం కళావతి 'కాక'వెంకటస్వామి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమం ఇప్పటివరకు సుమారు 22లక్షల రూపాయలతో వందలాది మందికి ఉచితంగా కృత్రిమ అవయవాలు పంపిణీ చేశామని తెలిపారు.అలాగే ఉచిత కంటి ఆపరేషన్ల తో పాటు నిరుపేదలకు ఉచిత అన్నదానం, పలు సామాజిక సేవలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు మేడిశెట్టి గంగాధర్, బంక రామస్వామి, డాక్టర్ వెంకటేశ్వర్లు, తానిపర్తి గోపాలరావు, మనోజ్ కుమార్ అగర్వాల్, డి.లక్ష్మారెడ్డి, పోకల ఆంజనేయులు, వి.ఎల్లప్ప, భేనిగోపాల్ త్రివేది తదితరులు పాల్గొన్నారు.

కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్‌లో చేరికలు

ఎల్లారెడ్డిపేట, మార్చి 23,(జనంసాక్షి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీఎస్పి మండల శాఖ అధ్యక్షులు నీరటి భాను, మండల గౌడ సంఘం అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్, ఉపాధ్యక్షులు కోల నారాయణ గౌడ్ శనివారం సిరిస్లి నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గన్న శోభ ఆధ్వర్యంలో 20 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కపల్లి దుమాల గ్రామానిక చెందిన కొంత మంది రైతులదు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అదే విధంగా బొప్పాపూర్ గ్రామానికి చెందిన అడ్వకెట్ కొండపూరం వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. బుగ్గరాజేశ్వర తండా బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజ్మీర రవి నాయక్ ఆధ్వర్యంలో 20 మంది గిరిజన యువకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలు నాయకులకు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చిందంటే వెనుకడుగు వేయదని ఆరు గ్యారెంటీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని ఇతర పార్టీలు వారి ఓట్ల కోసం తప్ప వారి భవిష్యత్తు కోసం ఆలోచించారాని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఖాళీ ఖజానాతో ఉందని అయినప్పటికీ ఏ ఒక్క రంగంలో కూడా వెనుకడుగు వేయకుండా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, పందిర్ల సుధాకర్ గౌడ్, చేపూరి రాజేశం, కొమిరిశెట్టి తిరుపతి, కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి, వంగ మల్లారెడ్డి, చెన్నిబాబు, భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంటపెల్లి చెరువు తండా గ్రామ కార్యదర్శి సస్పెండ్

ఎల్లారెడ్డిపేట, మార్చి 23,(జనంసాక్షి): ఎల్లారెడ్డిపేట మండలంలో గుంటపెల్లి చెరువు తండా గ్రామపంచయితీ కార్యదర్శి పందిర్ల రాజు విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటాపూర్ గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ చంద్రకాంత్‌ను గుంటపల్లి చెరువు తండా గ్రామపంచాయితీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. గుంటపల్లి చెరువు తండా పంచాయితీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను చంద్రకాంత్ శనివారం స్వీకరించారు.

భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో సామ్రాజ్యవాద దోపిడీని వ్యతిరేకిస్తూ పోరాడుదాం

ఐఎఫ్‌టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్

యైటింక్లయిన్ కాలనీ మార్చి 23 (జనంసాక్షి) :

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో సామ్రాజ్యవాద దోపిడీని వ్యతిరేకిస్తూ పోరాడుదామని భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్ అన్నారు. శనివారం 8వ కాలనీ ఐఎఫ్టిటి యు ఆఫీసులో కామ్రేడ్ భగత్ సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను సామ్రాజ్యవాద దోపిడిని అరికట్టాలని కోరుతూ కామ్రేడ్ భగత్ సింగ్ ఆశయాలను మనమంతా పోరాడాలని కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు ఈ దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడి నునూగు మీసాల వయసు నందు ఉరుతాడును చిరునవ్వుతో ముద్దాడి వీర మరణం పొందారని తెలిపారు. 93సంవత్సరాల కిందటనే సామ్రాజ్యవాద దోపిడిని అంచన వేసి సామ్రాజ్యవాద దోపిడిని ఎండగట్టాలని కామ్రేడ్ భగత్ సింగ్ ఈనాడు నరేంద్ర మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాదులకు కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పొరేట్‌పరుస్తూ ఈ దేశ సంపదను మొత్తం దోశ పెడుతున్నారని, చట్ట సవరణలు పేరుతో నూతన చట్టాలను తీసుకొచ్చి ప్రజల హక్కులను ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారన్నారు. కులమత భావజాలం నూరి పోస్టు యువకులను కీలుబొమ్మలను చేసి పోరాటాల వైపు రానివ్వకుండా చేస్తున్నారన్నారు. నేటి యువతరం కూడా మళ్లీ దశల వారి పోరాటాల వైపు చూడాలని నేటి యువత కార్మికులు, యువకులు, విద్యార్థులు, ప్రజలు భగత్‌సింగ్‌రాజ్ గురు సుఖదేవ్ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభలో లింగయ్య, రాజేశ్వరి, జి. సామి, ఈ. ప్రకాష్, లింగయ్య, రామగిరి మదనమ్మ, రజిత, గుడిసెల కొమురక్క తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ దేవాలయం ప్రాణప్రతిష్టాపనలో రాజ్‌ఠాగూర్ దంపతులు..

గోదావరిఖని, మార్చి 23, (జనంసాక్షి): రామగుండం నగరపాలక సంస్థ పరిధి 11వ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో కార్పొరేటర్,యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ పెద్దల్లి తేజస్వి ప్రకాష్ సొంత ఖర్చులతో పోచమ్మ దేవాలయాన్ని నిర్మించారు. పోచమ్మగుడి ప్రాణప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్, ఆయన సతీమణి మనాలిఠాకూర్ పాల్గొని పోచమ్మతల్లికి పూజలు చేశారు. అనంతరం హెూమ కార్యక్రమం లో పాల్గొని డివిజన్ ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వీప్రకాష్ నిరంతరం ప్రజల్లో ఉంటున్నారన్నారు. డివిజన్ ప్రజల కోసం పోచమ్మగుడి నిర్మించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని మక్కాన్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 6 గ్యారెంటీ పథకాలను ప్రజల కోసం ప్రవేశపెట్టిందని చెప్పారు. అనంతరం భారీ ఊరేగింపుతో బోనాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలతో, పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

జనరల్ మేనేజర్ (సర్వే) జైనుల్బోద్దిన్‌కు సన్మానం..

గోదావరిఖని, మార్చి 23, (జనంసాక్షి):

సింగరేణి సంస్థ కొత్తగూడెం కార్పొరేట్‌లో జనరల్ మేనేజర్ (సర్వే)గా పదవీ బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా ఆర్‌జీ-1 ఏరియాకు వచ్చిన జైనుల్బోద్దిన్‌ను ఆర్‌జీ-1 జీఎం కార్యలయంలో జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన వివిధ విభాగాల అధికారులు పూలమాలలు, బొకెలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జీఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్‌జీ-1కు వచ్చిన సందర్భంగా ఇక్కడ జరుగుతున్న వివిధ సర్వే చేసే భూములు, ప్రాజెక్ట్ పనుల పురోగతికి సహాయ సహకారాలు, తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం రామ్మోహన్, ఎజియం (పర్సనల్) లక్ష్మినారాయణ, ఏరియా సర్వే అధికారి ప్రభాకర్ అధికారులు, ఆంజనేయప్రసాద్, శ్రీనివాస్, రవీందర్, సారంగపాణి, జితేందర్‌సింగ్, రవీందర్‌రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

నాలాలో చెత్త వేస్తే జరిమానా విధిస్తాం..

- నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్..

గోదావరిఖని, మార్చి 23, (జనంసాక్షి): నాలాలో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 23 వ డివిజన్ మేడిపల్లి సెంటర్ ప్రాంతంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాలా లో చెత్త వేస్తే నీటి ప్రవాహం నిలిచిపోవడంతో పాటు దుర్వాసన వ్యాపిస్తుందని అన్నారు. అలాగే రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లోనూ చెత్త వేయకుండా ఇంటి ముందుకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని కోరారు.ఇంటివద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి అందించాలని కోరారు. నగరం పరిశుభ్రంగా ఉంటే స్వచ్ఛ సర్వేక్షన్‌లో రామగుండకు ఉత్తమ ర్యాంకు వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్,సూపర్ వైజర్ సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, కమ్యూనిటి ఆర్గనైజర్ స్వరూప,ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

'గోమాస' ఒల్లు జాగ్రత్త..

- **నిప్పులాంటి 'కాక' కుటుంబంపై ఆరోపణలా..**
- **కాంగ్రెస్ నాయకులు చూస్తూ ఊరుకోరూ..**
- **ప్రజా కోర్టులో నీకు శిక్ష తప్పది..**
- **కాంగ్రెస్ నాయకులు గుమ్మడి కుమారస్వామి..**

గోదావరిఖని, మార్చి 23, (జనంసాక్షి):

పెద్దపల్లి పార్లమెంటు సెగ్మెంట్ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ఒల్లు జాగ్రత్తగా పెట్టుకోవాలని మాట్లాడాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి హెచ్చరించారు.శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మాజీ పార్లమెంటు సభ్యులు, చెన్నూరు శాసనసభ్యులు వివేక్‌వెంకటస్వామి (కాక) కుటుంబంపై గోమాస శ్రీనివాస్ అసత్యపు ఆరోపణలు చేయడం సహించరానిదన్నారు.నిప్పులాంటి వివేక్‌వెంకటస్వామి(కాకా) కుటుంబంపై ఆరోపణలు చేయడం అవివేకానికి నిదర్శనమన్నారు.పెద్దపల్లి పార్లమెంటు సెగ్మెంట్‌లో గత కొన్ని సంవత్సరాలుగా అనేక రకాలుగా ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు.పార్లమెంటు ఎన్నికల్లో ప్రజాకోర్టులో నీకు శిక్ష తప్పదని కుమారస్వామి జోస్యం చెప్పారు.బీజేపీలో ఎంతో మంది సీనియర్ నాయకులను కాదని అవకాశవాద గోమాస శ్రీనివాస్‌కు టికెట్ కేటాయించడం బాధాకరమన్నారు. బీజేపీ పార్టీ నుండి గెలిస్తే ఏం చేస్తావో ప్రజలకు వివరించాలి కానీ..ఇలా వెంకటస్వామి కుటుంబంపై అవాకులు, చెవాకులు చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైందికాదన్నారు.నోరు అదుపులో పెట్టుకోవాలని ఆయన హెచ్చరించారు.దమ్ము ఉంటే బీజేపీ నుండి గెలిచి చూపించాలని సవాల్ విసిరారు.కేవలం ఎన్నికల సమయంలోనే కనబడే శ్రీనివాస్ వివేక్‌వెంకటస్వామి కుటుంబంపై పచ్చి అబద్దాలు మాట్లాడటం సిగ్గుచేటన్నారు.బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. మొదటినుండి వెంకటస్వామి కుటుంబం ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గానికి ప్రజల అవసరాలను తీర్చే నాయకత్వం కావాలని అన్నారు. అలాగే గోమాస శ్రీనివాస్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.దొరల పాలనను అంతం చేస్తానని, దొరల గడీలు బద్దలు కొడతానని చెప్పి దొరల గడీల చేరిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఎందుకు ప్రశ్నించరని నిలదీశారు.ఈ విలేకరుల సమావేశంలో గడ్డం సతీష్, పంజా శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్యాంసుందరాచారి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ కమిషనరేట్ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

కరీంనగర్ బ్యూరో మార్చి 23 (జనంసాక్షి) : లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడినందున ఎన్నికల విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉంటారని కావున బాధితుల నుండి ఫిర్యాదుల స్వీకరణ కరీంనగర్ కమిషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ప్రతి సోమవారం నాడు మాత్రమే స్వీకరించబడునని తెలిపిన విషయం విధితమే. కాగా ఈ నెల 25వ తేదీ సోమవారం రోజు హెూలీ పండగ సందర్భంగా సెలవు ఉన్నందున ఆరోజు ఫిర్యాదు చేయదలచినవారి నుండి ఫిర్యాధులు బుధవారం అనగా మార్చి నెల 27వ తేదీ రోజు స్వీకరించబడునని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్నీ ప్రజలు గమనించి, కరీంనగర్ కమీషనరేట్ కంప్లైంట్ సెల్ నందు బుధవారం సప్రదించగలరని విజ్ఞప్తి చేసారు.

కరీంనగర్ కమీషనరేట్ ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి

కరీంనగర్ కమీషనరేట్ లో ప్రతిరోజు (పని దినాలలో) మధ్యాహ్నం 12 గంటల నుండి 01 గంట వరకు ప్రజలకు విజిటింగ్ అవర్స్ (సంప్రదించు వేళలు) కలవని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

పారమిత హెరిటేజ్ పాఠశాలకు ఆర్యభట్ట గణితఛాలెంజ్ లో సి.బి.ఎస్.ఇ బోర్డు నుండి అరుదైన గౌరవం

కరీంనగర్ బ్యూరో, మార్చి 23 (జనంసాక్షి) :

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సి.బి.ఎస్.ఇ) బోర్డు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఆర్యభట్ట గణిత ఛాలెంజ్ పోటీలలో భారతదేశ వ్యాప్తంగా 5,54,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 100 మంది విద్యార్థులను ఎంపిక చేయగా అందులో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ముగ్గురు 10వ తరగతి విద్యార్థులు జి. హర్షికాంత్, బి.విశాల్ రెడ్డి, సి.హెచ్ లక్ష్మీ హాసినిలు స్థానం సాధించారు. ఈ అత్యుత్తమ ప్రదర్శనకు గాను సి.బి.ఎస్.ఇ బోర్డు పారమిత హెరిటేజ్ పాఠశాల కు గణితశాస్త్ర ప్రమోషనల్ స్కూల్ గా ప్రకటిస్తూ మెరిట్ సర్టిఫికేట్ ను అందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు.పాఠశాలకు సి.బి.ఎస్.ఇ బోర్డు నుండి ఇలాంటి గౌరవం దక్కడం ఎంతో గర్వ కారణమని, ఈ ఘనత సాధించడానికి కృషిచేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ రశ్మిత, అనుకర్ రావు, ప్రసూన, వినోదరావు, వి.యు.ఎమ్ ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్త రాము, గైడ్ టీచర్ ఇ.సంపత్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో ధరిత్రి దినోత్సవం..

గోదావరిఖని, మార్చి 23, (జనంసాక్షి): సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో ధరిత్రి దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే ముఖ్యోద్దేశమన్నారు. మొదటగా ఐక్యరాజ్యసమితి 1969, మార్చిలో (23.03.1969) ధరిత్రి దినోత్సవాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు.వాతావరణం కలుషితమవడం గమనించి అందరికీ ధరిత్రి సంరక్షణ పట్ల అవగాహన కలిగించేందుకు ఒక నిర్ణయం తీసుకున్నారన్నారు.వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ ఎంత జాగ్రత్తగా ఉండాలో.. మనవంతు ఏమి చేయాలో అందరికీ తెలిపేందుకు ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నారన్నారు.1970లో మొదటి ధరిత్రీ దినోత్సవం జరిగిందని శ్రీనివాస్ అన్నారు.ఆరోజు నుంచి దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించుకునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారన్నారు.ఇలా తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం..ఆ తర్వాత ప్రపంచ వ్యాపిత మైందన్నారు. ప్రజలలో మరింత అవగాహన కలిగించేందుకు ఎర్త్-డే నెట్‌వర్క్ ఏర్పడిందన్నారు.రామగుండం ఏరియా-1,సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని కాలనీలు, వివిధ ఆఫీసు కార్యాలయాలు శనివారం రాత్రి 8.30 గంటల నుండి 9.30 వరకు ఒకగంట విద్యుత్తును నిలిపివేసి ఈ ధరిత్రిని రక్షించుకునేందుకు తమవంతు కర్తవ్యంగా అందరు సహకరించాలని చింతల శ్రీనివాస్ తెలిపారు.

చరిత్ర సృష్టించిన ధోనీ

ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు మాజీ కెప్టెన్, స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ ఎంఎస్ ధోని అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్‌లో అత్యధిక రౌనట్లు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్-2024లో భాగంగా ఆర్సీబీతో జరిగిన తొలి మ్యాచ్‌లో అనూజ్ రావత్‌ను రనౌట్ చేసిన ధోని.. ఈ అరుదైన ఘనతను దక్కించుకున్నాడు. ఇప్పటి వరకు మొత్తం 251 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన మిస్టర్ కూల్.. తాజా రనౌట్‌తో కలిపి 24 రనౌట్లు చేశాడు. అంతకుముందు ఈ అరుదైన రికార్డు రవీంద్ర జడేజా పేరిట ఉండేది. జడేజా 227 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి మొత్తం 23 రనౌట్‌లు చేశాడు. తాజా రనౌట్‌తో జడేజా ఆల్‌టైమ్ రికార్డును 42 ఏళ్ల ధోని బ్రేక్ చేశాడు.

కాగా ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి ఎంఎస్ ధోని తప్పుకున్నాడు. తన బాధ్యతలను యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌కు అప్పగించాడు. రుతురాజ్ సారథ్యం లో ఈ సీజన్‌లో సీఎస్‌కే బోణీ కొట్టింది. తొలి మ్యాచ్‌లో ఆర్సీబీపై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

ఢిల్లీకి బౌలింగ్ కష్టాలు

స్టార్ పేసర్‌కు గాయం

ఐపీఎల్ 17వ సీజన్ తొలి మ్యాచ్‌లోనే ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ పేసర్ ఇషాంత్ శర్మ అనూహ్యంగా గాయపడ్డాడు. పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ సమయంలో ఫీల్డింగ్ చేస్తుండగా అతడి కాలిమడమ మడత పడింది. దాంతో ఇషాంత్ నొప్పితో బాధపడుతూనే మైదానం వీడాడు. ఢిల్లీ బౌలింగ్ యూనిట్‌లో అనుభవజ్ఞుడైన ఇషాంత్ గాయం తీవ్రతపై ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు. ఈ పేసర్ తర్వాతి మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడా? ఢిల్లీకి బౌలింగ్ కష్టాలు తప్పవా? అని అభిమానులతో పాటు మేనేజ్‌మెంట్ ఆందోళన చెందుతోంది. జాబ్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ 174 రన్స్ కొట్టింది. భారీ ఛేదనలో దంచుతున్న కెప్టెన్ శిఖర్ ధావన్(22)ను ఇషాంత్ సూపర్ డెలివరీతో బౌల్డ్ చేశాడు. అయితే.. 6వ ఓవర్‌లో బౌండరీ దగ్గర బంతిని అడ్డుకునే క్రమంలో ఇషాంత్ కుడి కాలిమడమ మడత పడింది. నొప్పితో విలవిలలాడిన ఈ స్పీడ్‌స్టర్ కిందపడిపోయాడు. దాంతో, ఫిజియో లు అతడిని పరీక్షించారు. అయినా సరే నొప్పి తగ్గకపోవడంతో చివరకు అతడిని వాళ్లు డగౌట్‌కు తీసుకెళ్లారు. ఇషాంత్‌కు సబిస్టిట్యూట్ గా ప్రవీణ్ దూబే మైదానంలోకి వచ్చాడు.

ఉత్కంఠ పోరులో ఢిల్లీ ఓటమి

సిక్స్‌తో పంజాబ్‌ను గెలిపించిన లివింగ్ స్టన్

- 20 ఓవర్లలో 9 వికెట్లకు 174 పరుగులు చేసిన ఢిల్లీ
- 19.2 ఓవర్లలో ఛేదించిన పంజాబ్ కింగ్స్

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓపెనర్లు డేవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్ శుభారంభాన్ని అందించారు. ఇన్నింగ్స్‌ను ధాటిగా ప్రారంభించిన వీరిద్దరు తొలి వికెట్‌కు 3.2 ఓవర్లలోనే 39 పరుగులు జోడించారు. 2 ఫోర్లు, 2 సిక్సులతో 12 బంతుల్లోనే 20 పరుగులు చేసిన మార్ష్‌ను 4వ ఓవర్‌లో యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ పెవిలియన్ చేర్చాడు. అనంతరం షాయ్ హెూప్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన వార్నర్ రెండో వికెట్‌కు 35 పరుగులు జోడించాడు. 3 ఫోర్లు, 2 సిక్సులతో 21 బంతుల్లో 29 పరుగులు చేసిన వార్నర్‌ను 8వ ఓవర్ చివరి బంతికి పేసర్ హర్షల్ పటేల్ పెవిలియన్ చేర్చాడు. దీంతో 74 పరుగులకు ఢిల్లీ ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. అనంతరం కెప్టెన్ రిషబ్ పంత్ క్రీజులోకి వచ్చాడు. రోడ్డు ప్రమాదం కారణంగా 15 నెలలుగా క్రికెట్‌కు దూరంగా ఉన్న పంత్ మళ్లీ మైదానంలోకి రావడం ఇదే మొదటిసారి. ఆ కాసేపటికే 2 ఫోర్లు, 2 సిక్సులతో 25 బంతుల్లో 33 పరుగులు చేసిన షాయ్ హెూప్‌ను 11వ ఓవర్‌లో మరో పేసర్ హర్షల్ పటేల్ పెవిలియన్ చేర్చాడు. అనంతరం రికీ భూయ్‌తో కలిసి జట్టు స్కోర్‌ను పంత్ 100 పరుగులు దాటించాడు. అయితే మరో సారి చెలరేగిన హర్షల్ పటేల్ 13వ ఓవర్‌లో రిషబ్ పంత్‌ను ఔట్ చేశాడు. 13 బంతులు ఎదుర్కొన్న పంత్ 2 ఫోర్లతో 18 పరుగులు చేశాడు. ఆ తర్వాతి ఓవర్లోనే 3 పరుగులు చేసిన రికీ భుయ్‌ను హర్‌ప్రీత్ బ్రార్ పెవిలియన్ చేర్చాడు. దీంతో 111 పరుగులకే ఢిల్లీ సగం వికెట్లు కోల్పోయింది.

ట్రిస్టన్ స్టబ్స్(5), సుమిత్ కుమార్(2) కూడా సింగిల్ డిజిట్‌కే ఔటయ్యారు. అయితే 2 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 13 బంతుల్లోనే 21 పరుగులు చేసిన అక్షర్ పటేల్ రనౌట్ అయ్యాడు. దీంతో 147 పరుగులకే ఢిల్లీ 8 వికెట్లు కోల్పోయింది. దీంతో ఢిల్లీ స్కోర్ 150 దాటితే అదే ఎక్కువ అనిపించింది. ఇలాంటి సమయంలో 9వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అభిషేక్ పోరెల్ చెలరేగాడు. హర్షల్ పటేల్ వేసిన ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో 3 ఫోర్లు, 2 సిక్సులతో 25 పరుగులు రాబట్టాడు. అభిషేక్ మెరుపులతో ఢిల్లీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. 4 ఫోర్లు, 2 సిక్సులతో 10 బంతుల్లోనే 32 పరుగులు చేసిన అభిషేక్ నాటౌట్‌గా నిలిచాడు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షల్ పటేల్ రెండేసి వికెట్లు.. రాహుల్ చాహర్, హర్‌ప్రీత్ బ్రార్, రబాడ తలో వికెట్ తీశారు.

ఛండీగడ్: పంజాబ్ బౌలర్లు కలిసికట్టుగా కట్టడి చేసినప్పటికీ.. చివర్లో అభిషేక్ పోరెల్(10 బంతుల్లో 32) మెరుపులు మెరిపించడంతో ఢిల్లీ క్యాపిటల్స్ మంచి స్కోర్ సాధించింది. పంజాబ్ కింగ్స్ ముందు 175 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఢిల్లీ బ్యాటర్లలో ఏ ఒక్కరు కూడా భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. మంచి ఆరంభం లభించినప్పటికీ దానిని కొనసాగించలేకపోయారు. ముఖ్యంగా మిడిల్డార్డర్ వైఫల్యం ఢిల్లీకి మైనసైంది. 15 నెలల తర్వాత మైదానంలోకి వచ్చిన కెప్టెన్ రిషబ్ పంత్(18) కూడా సత్తా చాటలేకపోయాడు. డెత్ ఓవర్లలో అక్షర్ రనౌట్ కావడం కారణంగా కూడా ఢిల్లీ భారీ స్కోర్ సాధించలేకపోయింది. పంజాబ్ బౌలర్లు కలిసికట్టుగా ఢిల్లీని కట్టడి చేశారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(2/28), హర్షల్ పటేల్(2/47) సత్తా చాటారు. కీలక సమయాల్లో రబాడ, హర్‌ప్రీత్ బ్రార్, రాహుల్ చాహర్ వికెట్లు తీశారు.

పీసీబీ మాజీ చైర్మన్ కన్నుమూత

పాకిస్థాన్ క్రికెట్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఆ దేశ క్రికెట్ బోర్డు మాజీ అధ్యక్షుడు షహర్యార్ ఖాన్ కన్నుమూశాడు. రెండు పర్యాయాలు పీసీబీ బాస్‌గా సేవలందించిన ఖాన్ శనివారం 89 ఏండ్ల వయసులో ప్రాణాలు విడిచాడు. దాంతో, పాక్ మాజీ ఆటగాళ్లు సంతాపం వ్యక్తం చేశారు. 'పీసీబీ తరఫున ఖాన్ కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నా. ఆయన ఒక మంచి పరిపాలకుడు. పాకిస్థాన్ క్రికెట్‌కు నిబద్ధతతో సేవలందించాడు' అని పీసీబీ ప్రస్తుత అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ ఓ పోస్ట్‌లో రాసుకొచ్చాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడిగానే కాదు పలు హెూదాల్లోనూ శహర్యార్ ఖాన్ పనిచేశాడు. 2003 నుంచి 2006 మధ్య ఒకసారి, 2014 నుంచి 2017 మధ్య మరోసారి పీసీబీ చైర్మన్‌గా కొనసాగాడు. ఆ దేశ జాతీయ జట్టుకు మేనేజర్‌గా, పాక్ ప్రభుత్వంలో విదేశీ వ్యవహారాల సెక్రటరీగానూ ఖాన్ తన సేవలు అందించాడు. అంతేకాదు 1990లో పాక్ జట్టు చారిత్రాత్మక భారత పర్యటనలో ఖాన్ కీలక పాత్ర పోషించాడు. ఆ ఏడాది టీమిండియా, పాక్ రెండు టెస్టులు ఆడాయి. తొలి మ్యాచ్‌లో పాక్ గెలుపొందగా.. రెండో టెస్టులో భారత జట్టు 212 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. లాహెూర్‌లో చనిపోయే సమయానికి అతడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు.

సర్ఫరాజ్ తండ్రికి ఆనంద్ మహీంద్రా.. కారు బహుమతి

ముంబాయి : ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూపుల చైర్మన్ ఆనంద్ మహీంద్రా మరోసారి తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ముంబై ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ తండ్రి నౌషద్ ఖాన్‌కు థార్ కారును బహుమతిగా అందించారు. 2013లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సర్ఫరాజ్.. ఇటీవలే ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదుటెస్టుల సిరీస్‌లో భాగంగా మూడోటెస్ట్ మ్యాచ్‌లో తొలిసారిగా భారత్ తరఫున బరిలోకి దిగాడు. ఆడిన తొలి ఇన్నింగ్స్‌లోనే 62 పరుగులు చేసి రాణించాడు. తన ఆటతో అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు సర్ఫరాజ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆనంద్ మహీంద్రా సైతం సర్ఫరాజ్ ఆటతీరుకు ఫిదా అయ్యారు. ఈ మేరకు సర్ఫరాజ్ తండ్రికి థార్ కారును బహుమతి ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఎక్స్ (ట్విట్టర్) పోస్టులో సర్ఫరాజ్‌ను మహీంద్రా ప్రశంసిస్తూనే తన సందేశాన్ని చెప్పారు. 'ధైర్యం కోల్పోవద్దు. శ్రమ, ధైర్యం, సహనం. పిల్లల్లో స్ఫూర్తి నింపేందుకు తండ్రికి ఇంతకంటే మంచి గుణం ఏముంటుంది. స్ఫూర్తిదాయకమైన తండ్రిగా నౌషాద్ ఖాన్ 'థార్' కానుకగా స్వీకరిస్తే అదే నాకు ఆనందం.. దక్కిన గౌరవం' అని ఆనంద్ మహీంద్రా ట్వీట్ చేశారు. తాజాగా తాను ఇచ్చిన ప్రామిస్‌ను మహీంద్రా నిలబెట్టుకున్నారు. రాజ్‌కోట్ టెస్టు తొలి ఇన్సింగ్స్‌లో రోహిత్ శర్మ అవుట్ అయిన తర్వాత సర్ఫరాజ్ బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇంగ్లాండ్ బౌలర్లను చీల్చిచెండాడు. సర్ఫరాజ్ క్రీజులోకి వచ్చిన సమయంలో రవీంద్ర జడేజా 84 పరుగుల వద్ద ఉండగా.. సర్ఫరాజ్ పెవిలియన్‌కు చేరే సమయంలో 99 పరుగులు చేశాడు. దాంతో సర్ఫరాజ్ బ్యాటింగ్ ఎలా సాగిందో తెలుస్తుంది. సర్ఫరాజ్ కేవలం 48 బంతుల్లోనే అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. సెంచరీ సాధిస్తాడని అనుకున్నా 62 పరుగుల వద్ద రనౌట్‌గా వెనుదిరిగాడు.

మత్తుకు బానిసై...

- గంజాయి అమ్ముతున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి
- పోలీసుల నిఘాతో కటకటాలపాలైన వైనం

శేరిలింగంపల్లి, మార్చి 23 (జనంసాక్షి) : హైదరాబాద్‌లో గంజాయి అమ్ముతున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 55 వేల విలువ చేసే 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మాదాపూర్ ఏరియాలో గంజాయి అమ్ముతున్నట్టు సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు రైడ్ చేశారు. మాదాపూర్ ఖాన్ మెట్ లోని శ్రీకర కొలీవ్ హాస్పిటల్ లో నెట్వర్క్ ఇంజనీర్ గా పని చేసే యాపుగంటి ఫణి కిరణ్ అనే వ్యక్తి నుంచి 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు ఈ క్రమంలో నిషేధిత ప్రాంతాల్లో యదేచ్ఛగా గంజాయిని సేవిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా విశాఖపట్నం నుంచి నాగు సహాయంతో గంజాయిని హైదరాబాద్కు తెచ్చి చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో అవసరమైన వారికి పెద్ద మొత్తానికి అమ్ముకుంటూ గంజాయిని విస్తరించే వ్యక్తిగా తయారయ్యాడు. . ఫణిపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఫణికుమార్ ఏపీ రాష్ట్రం రావులపాలెంకు చెందినవాడని తెలిసింది. ఆరు నెలల క్రితం హైదరాబాద్‌కు వచ్చి మాదాపూర్ పీఎస్ పరిధిలోని ఖానామెట్‌లోని ప్రయివేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. గతంలో ఆదిబట్ల పీఎస్ పరిధిలో ఎన్డీపీఎస్ కేసులోఅరెస్ట్ అయ్యాడు.

హుక్కా సెంటర్‌పై దాడి..ఒకరి అరెస్ట్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల హుక్కా నిషేధించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో పోలీసులు హుక్కా సెంటర్లు నిర్వహించినా, హుక్కా పరికరాలు అమ్మినా సమాచారం వచ్చినా దాడులు చేస్తున్నారు. ఫర్గెట్ మీ నాట్ కేఫ్ అనే పేరుతో హుక్కా సెంటర్ నడుపుతున్న ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగిని అరెస్ట్ చేశారు. మాదాపూర్ లోని దుర్గంచెరువు ప్రాంతంలో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీం పోలీసులు పలు హౌటళ్లో, బారుల్లో రైడ్స్ చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుపుతున్న ఫర్గెట్ మీ నాట్ కేఫ్ పేరుతో హుక్కా సెంటర్ నిర్వహిస్తున్న యజమాని అభినవ్ రెడ్డితో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఓనర్ పాట్నర్ తొట్టి ఆజం పరారీలో ఉన్నాడు. హుక్కా ప్లేవర్డ్- పెట్టెలు, 10 హుక్కా పార్ట్స్, మూడు సెల్ ఫోన్స్ నిందితులను దగ్గర నుంచి స్వాధీనం చేసుకున్నారు

మల్కాజిగిరి సీటు గెలిచి బహుమతిగా ఇస్తాం

కూకట్ పల్లి మార్చ్ 23(జనంసాక్షి): మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని అలాంటి సీటును మరోసారి గెలిపించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి బహుమతి గా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూకట్పల్లి హౌసింగ్ బోర్డులో శుక్రవారం రాత్రి పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరగాలంటే అభివృద్ధి కుంటు పడకుండా ఉండాలంటే మల్కాజ్గిరి ఎంపీ సీటు గెలవడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను మూడు నెలల్లోనే అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. 38 లక్షల ఓటర్లు ఉన్న మల్కాజి గిరి పార్లమెంటు సీటు గెలవాలంటే కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కష్టపడి పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు కావాలంటే ఖచ్చితంగా రాష్ట్రం నుంచి ముందుగా గెలవాల్సిన సీటు మల్కాజ్ గిరి అన్నారు అలాగే పార్టీలో పనిచేసే కార్యకర్తలు అందరిని గుర్తించి పార్టీ పరంగా ప్రభుత్వపరంగా తగిన గుర్తింపునివ్వాలని రాష్ట్ర నాయకత్వానికి బండిరమేష్ గారు సూచించారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చు రాజు గారి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, పిసిసి మాజీ నేత కరుణాకర్ నాయుడు, యాదగిరి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సంజీవరావు, సునీల్ యాదవ్, ప్రతాప్ రెడ్డి, స్వరూప గౌడ్, రేష్మ, జ్యోతి, రజిత ,తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర కాలనీలో కమ్యూనిటీ హాల్ పార్కు స్థలాలు కాపాడండి

రాజేంద్రనగర్, మార్చి 23(జనం సాక్షి) : మణికొండ మున్సిపాలిటీ వెంకటేశ్వర కాలనీలోని సర్వే నంబర్ 22/p, 23,24,25, 26 కాలనీలలో కమ్యూనిటీ హాల్, పార్కు స్థలాలు అన్యాక్రాంతమయ్యాయని వాటిని రద్దుచేసి తిరిగి పార్కు స్థలాలు ఏర్పాటు చేయాలని కాలనీ ప్రెసిడెంట్ బి. ఉపేంద్ర నాథ్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పద్మరావు కాలనీవాసులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేంకటేశ్వర లేఅవుట్ లో తాగు నీటి సమస్య, విచ్చల విడిగా కమర్షియల్ టాంకర్ కాలనీ వాసులు దగ్గరా దోచుకుంటున్న , రెసిడెన్షియల్ కాలనీ లో అక్రమంగా బోరు వేసి కమర్షియల్ టాంకర్ దందా ను కొనసాగిస్తున్నారని, ఉన్న పార్క్, ఓపెన్ స్పేస్స్, కమ్యూనిటీ హాల్ , లేఅవుట్ కు సంబందించిన, కమర్షియల్ స్థలాలు, ప్రభుత్వ భూముల పై కట్టిన అక్రమ కట్టడాలు, కడుతున్న అక్రమ కట్టడాలు,ఓపెన్ స్థలాల లో ఎచ్ఎండిఏ పెర్మిషన్ ఇచ్చారని, పార్క్ లో అక్రమ కట్టడాలు లను మున్సిపల్ అధికారులు పర్మిషన్ ఇచ్చారని, ఓపెన్ స్థలాల లో రిజిస్ట్రేషన్ చేస్తున్న ఏస్ ఆర్ ఓ గండిపేట పై ఆందోళన వ్యక్తం చేస్తూ కమ్యూనిటీ హాల్ పర్మిషన్ రద్దు చేయాలని, అన్యాక్రాంతమైన పార్కు స్థలాలు తిరిగి కాలనీ వాసులకు ఆట స్థలాలుగా తీర్చిదిద్దాలని వారు డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి రోల్ బాల్ పోటీలను

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు

శంషాబాద్, మార్చి 23 (జనంసాక్షి) : శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లోని డెకత్లాన్ ప్రాంగణంలో రాష్ట్రస్థాయి రోల్ బాల్ పోటీలను శనివారం మున్సిపల్ చైర్మెన్ సుష్మా రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ అండర్ 16 రోల్ బాల్ పోటిలో పాల్గొన్న 10 టీంలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి రోల్ బాల్ అటల పోటీలను ప్రారంబించడం సంతోషమన్నారు. యువత ఇలాంటి పోటిల్లో పాల్గోని రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, నిరటి రాజుముదిరాజ్, మున్సిపల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కోచింగ్ టీచర్స్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పట్నం సునీత రెడ్డి గెలుపుకు అన్ని విధాలుగా సహకరిస్తా

ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి

ఎల్బీనగర్, మార్చి 23 (జనం సాక్షి) : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం నాడు స్వగృహానికి విచ్చేసి సునీత రెడ్డి గెలుపుకు సహకరించాలని కోరిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... పట్నం సునీత రెడ్డి గెలుపుకు అన్ని విధాలుగా సహకరిస్తానని ఎల్. బి నగర్ నియోజకవర్గం నుండి అత్యధిక ఓట్లు పోలు అయ్యి ఘన విజయం సాధించేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమం లో పార్లమెంట్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు... అభివృద్ధికి దోహదం

- జవహర్ నగర్‌కు 'ఎంఆర్ఎఫ్' షోరూం రావడం అభినందనీయం
- వాహనదారులకు శుభపరిణామం.. నగరానికి వెళ్ళాల్సిన బాధలు తప్పాయి

జవహర్ నగర్, మార్చి 23, జనంసాక్షి : పరిశ్రమలు అభివృద్ధికి దోహదం చేస్తాయని, జవహర్ నగర్ కు ఎంఆర్ఎఫ్ షోరూం రావడం అభినందనీయమని డివిజనల్ సౌత్ హెడ్ ఈశ్వర్పి ఇత్నాల్ అన్నారు. శనివారం కార్పొరేషన్ లోని ఆనంద్ నగర్ కాలనీ ప్రధాన రహదారిలో రమ్యా జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంఆర్ఎఫ్ షోరూంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజనల్ సౌత్ హెడ్ ఈశ్వర్పి ఇత్నాల హాజరై ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఇత్నాల్ మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని, నాణ్యతకు, నమ్మకానికి ప్రమాణికంగా ఎంఆర్ఎఫ్ నిలుస్తుందని అన్నారు. వాహనదారులు సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వచ్చేదాని, జవహర్ నగర్ కే ఎంఆర్ఎఫ్ రావడం శుభపరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ అమర్ నాథ్, కాంగ్రెస్ నాయకులు కుతాడి రవీందర్, కంపెనీ ప్రతినిధులు. స్థానికులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల

నైపుణ్యతను చాటేందుకు వర్క్ షాప్

అల్వాల్, మార్చి 23 (జనంసాక్షి) : విద్యార్థుల నైపుణ్యతను చాటేందుకు ఎంఎల్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌లోని ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం అధ్వర్యంలో లర్నింగ్ ఆల్గరిథమ్స్ ఇన్ కంట్రోల్ ఆఫ్ మాశిన్స్ అనే అంశం పై వర్క్‌షాప్ నిర్వహించబడింది. వర్క్ షాప్‌కు రిసోర్స్ పర్సన్‌లు వి జోషి మనోహర్ హెచ్ ఓడి ఈఈఈ డిపార్ట్‌మెంట్స్ రాహెల్ ఆన్ జాన్సన్ ప్రెసిడెన్సీ యూనివర్సిటీ బెంగుళూరు నుండి రీసెర్చ్ అసోసియేట్ తెలంగాణలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. విద్యార్థులకు ఎలక్ట్రికల్ మెషీన్ల వేగాన్ని నియంత్రించడానికి పైథాన్ ద్వారా మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ఎలా వర్తింపజేయాలో నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాసరావు, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం దిలీప్ కుమార్, ప్రొఫెసర్ ఎ సుధాకర్, విభాగాధిపతి ఇఇఇ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24 మార్చి 2024

భారీ ప్రచారానికి కాంగ్రెస్ నిర్ణయం

- అచ్చొచ్చిన తుక్కుగూడలో బహిరంగ సభ
- ఇక్కడే కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

హైదరాబాద్, మార్చి23 (జనంసాక్షి) : లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. తెలంగాణ నుంచే దేశ వ్యాప్తంగా ప్రచారం ప్రారంభించనుంది. ఏప్రిల్ మొదటి వారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రచార సభకు రానున్నారు. ఈ సందర్భంగా తుక్కుగూ డలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. సార్వత్రిక సమరంలో గెలుపే లక్ష్యంగా ఆరోజు మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత కాంగ్రెస్ ఏర్పాటు చేస్తున్న మొదటి సభ ఇదే కావడంతో ఆ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సభ సక్సెస్ చేయడానికి నేతలు కష్టపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రులు తుక్కుగూడ మైదానాన్ని సందర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు మందు కూడా తుక్కుగూడలో సోనియా తదితరులతో భారీ బహిరంగ సభ నిర్వహించి ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. ఈ క్రమంలో అదే సెంటిమెంటుతో తెలంగాణ కాంగ్రెస్ ఏప్రిల్ మొదటి వారంలో తుక్కుగూ డలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు పలువురు ఏఐసీసీ ముఖ్యనా యకులు హాజరవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల ఏఐసీసీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను తెలుగులో ఇక్కడ మల్లికార్జున ఖర్గే విడుదల చేస్తారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఏర్పాటు చేస్తున్న ఈ సభ నుంచే ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టనున్నట్టు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇతర ముఖ్య నాయకులు కలిసి నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

ఉద్యమ జర్నలిస్టుల సంఘం చారిత్రక అవసరం

- టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం
- జహీరుద్దీన్ అలీఖాన్ స్మారక పురస్కారాల పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) : తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం చారిత్రక అవసరం అని, ఆ సంఘానికి అన్నివిధాలా తోడ్పాటు అందిస్తామని తెలంగాణ జేఏసీ చైర్మన్, టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఉద్యమ కాలం నాటి జర్నలిస్టులకు ప్రాధాన్యతనివ్వడంతో పాటు వృత్తిలోకి వచ్చే యువ పాత్రికేయులను కూడా కలుపుకొని సంఘం ముందుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) ఆధ్వర్యంలో జహీరుద్దీన్ అలీఖాన్ స్మారక పురస్కారాలకు (2023-24) సంబంధించిన పోస్టర్‌ను నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. జహీరుద్దీన్ అలీఖాన్ జర్నలిజం వృత్తిలో ఎన్నో సేవలందించారని, ఆయన పేరిట స్మారక పురస్కారాలు అందించడం గర్వకారణమని చెప్పారు. తెలుగు, ఉర్దూ జర్నలిస్టులు జహీరుద్దీన్ అలీఖాన్ స్మారక పురస్కారం అందుకోవడం ఇతర పాత్రికేయులకు కూడా స్ఫూర్తిదాయకమన్నారు. మానవీయ కథనాలకు రాష్ట్ర స్థాయి పురస్కారం అందించడం, భారీ నగదు బహుమతులు ప్రకటించడం జర్నలిస్టులకు ఉత్తేజం కలిగిస్తోందన్నారు. తెలంగాణవ్యాప్తంగా ఉన్న తెలుగు, ఉర్దూ జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోగలరని సూచించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాంను టీయూజేఎస్ అధ్యక్షులు ఎంఎం రహమాన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీయూజేఎస్ ఉపాధ్యక్షులు పసునూరి రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ అబీద్ హుస్సేన్ (అబ్బాస్), సీనియర్ జర్నలిస్ట్ సాదిక్, ఆర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అలర్ట్

- తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీష్‌ఘడ్ సరిహద్దు జిల్లాల పోలీసులతో సమావేశం

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర, తెలంగాణ, చతీష్ ఘడ్ పోలీసులు మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులతో గడ్చిరోలి ఎస్పీ క్యాంపు ఆఫీస్‌లో గడ్చిరోలి డీఐజీ అంకిత్ గోయల్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. రాబోయే ఎన్నికలకు దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి, ముఖ్యంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకోవాలని నిర్ణయించారు. ఫలితంగా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరమవుతుందని ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించవచ్చని సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు ఇచ్చారు. మొదటగా రామగుండం పోలీస్ కమీషనర్, ఆసిఫాబాద్ ఎస్పీ, భూపాలపల్లి ఎస్పీ, మంచిర్యాల డీసీపీ రామగుండం కమీషనరేట్ ఆఫీస్‌లో ఉన్న హెలీప్యాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలికి వెళ్లి సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు, మూడు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలని అన్నారు. తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలతో సరిహద్దులో వున్న సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్‌బిడబ్ల్యు వారెంట్స్‌ల విషయంలో మూడు రాష్ట్రాల పోలీసులు ఒకరి ఒకరు సహకరించుకోవాలని, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని.సరిహద్దుల వద్ద భద్రతా చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాల కట్టడి, కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించు కుందామని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఇరురాష్ట్రాల అధికారులు చర్చించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో గడ్చిరోలి సీఆర్‌పీఎఫ్ ఐజీ జగదీష్ ఎస్.మీనా, డిమ్కె, గడ్చిరోలి ఎస్పీ నీలోత్పల్, గోండియా ఎస్పీ నిఖిల్ పింగళే, ఎస్పీ భూపాలపల్లి కిరణ్ ఖరే, ఎస్పీ ఆసిఫాబాద్ కే.సురేష్ కుమార్, డీసీపీ మంచిర్యాల అశోక్ కుమార్, గడ్చిరోలి ఏడీ ఎస్పీ (అడ్మిన్) కుమార్ చింత, గడ్చిరోలి ఏఎస్పీ (ఆపరేషన్స్) యతీష్ దేశ్‌ముఖ్, అబే ఏఎస్పీ రమేశ్, బీజాపూర్ ఏఎస్పీ వైభవ్ బంకర్ ఏఎస్పీ సందీప్‌కుమార్ పటేల్, కంకేర్ ఎస్పీ భాను ప్రతాపూర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం ఖరీదు @ 40 వేలు!

ఆర్మూర్,మార్చి 23 (జనం సాక్షి): ప్రజల కళ్ళల్లో ఆనందం నింపాల్సిన ఆనంద్ డాక్టరే ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తూ ఓ బాబు నిండు ప్రాణాన్ని బలిగొని ప్రాణం ఖరీదును వెల కట్టారటా! నీలం వికాస్ అనే చిన్నారి బాలుడు ఆనంద్ హాస్పిటల్లో శుక్రవారం మృతి చెందిన ఘటన ఆర్మూర్ ప్రాంతాన్ని ఉలిక్కిపడేలా చేసింది.డాక్టర్ అలసత్వంతో ప్రాణాలు కోల్పోగా పోయిన ప్రాణానికి డాక్టర్లు మృతి చెందిన బాలుడి కుటుంబానికి 40 వేల రూపాయలు ఖరీదు కట్టి ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. అత్యవసర ప్రతిపాదికన డాక్టర్ బాబు ప్రాణాలను భరోసా ఇచ్చి, వేరొక డెలివరీ కేసుపై ఇతరత్రా హాస్పిటల్ కి వెళ్లి తన విధులను నిర్వహించారు. హాస్పిటల్లో పనిచేసే సిబ్బంది సరైన సమయానికి లేకపోవడం, వైద్యం అందించాల్సిన డాక్టర్ వేరొక ప్రాంతంలో చికిత్స అందించడమే బాబు ప్రాణాలను తీసిందని బంధువులు ఆరోపించారు. ఆనంద్ ఆసుపత్రిలో పోలీసులు హడావిడి చేసి మరి ఏమాత్రం చట్టపరమైన చర్యలు తీసుకున్నారో చూడాల్సిందే!

స్థాయిని దిగజార్చుకుంటున్న రేవంత్

- కాంగ్రెస్ నేత విహెచ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి23 (జనంసాక్షి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదని వీహెచ్ ఆరోపించారు. రేవంత్ కొంత మంది నాయకుల వద్దకు వెళ్లి.. తన స్థాయిని దిగజార్చుకుంటున్నారని పేర్కొన్నారు.రేవంత్‌తో చాలా విషయాలు మాట్లాడాలి. అపాయింట్‌మెంట్ అడిగితే ఇవ్వడం లేదు. తక్కువ టైమ్‌లో సీఎం అయింది రేవంత్ రెడ్డి ఒక్కరే. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించింది కూడా ఆయనే అని స్పష్టం చేశారు. కానీ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలను చూసి కాంగ్రెస్ కార్యకర్తలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ క్యాడర్‌కు న్యాయం చేయకుండా.. పార్టీలు మారి వస్తున్నవారికి రేవంత్ ప్రాధాన్యత ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి ఒక్క సైడ్ వినకుండా రెండు సైడ్స్ వినాలని కోరుతున్నా. పార్టీ కార్యకర్తలలకు అన్యాయనీ చేయకండి. తాను రేవంత్ రెడ్డికి వ్యతిరేకం కాదు ఎవ్వరికి అన్యాయం జరగొద్దనేది తన ఆవేదన అని వీ హనుమంతరావు స్పష్టం చేశారు.

వరంగల్ సీపీ ఆకస్మిక తనిఖీలు

వరంగల్ ఈస్ట్, మార్చి 23 (జనం సాక్షి) : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా రాయపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దయిన కిష్టాపురం ఎన్నికల చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భముగా చెక్ పోస్ట్ సిబ్బంది నిర్వహిస్తున్న తనిఖీ తీరు పోలీస్ కమిషనర్ పరిశీలించందంతో పాటు, చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తనిఖీ సమయాల్లో ప్రజలతో మార్యాదపూర్వకముగా వ్యవహరించాలని. అలాగే వారికి ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్త పడాలని. అదే సమయంలో అప్రమత్తం గా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ భద్రత సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో రాయపర్తి ఎస్. ఐ సందీప్ పాల్గొన్నారు.

లెజెండ్ మారిగోల్డ్ కమ్యూనిటీకి తాళం

- నిరసన వ్యక్తం చేస్తున్న మారిగోల్డ్ విల్లాస్ ప్రజలు

శేరిలింగంపల్లి, మార్చి 23 (జనంసాక్షి) : ల్యాండ్ లార్డ్ మరియు ఆర్డిబి రియల్ ఎస్టేట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న లెజెండ్ మారిగోల్డ్ విల్లాస్ లో ల్యాండ్ లార్డ్ కంపెనీ ఆ కమ్యూనిటీకి తాళం వేయడాన్ని లెజెండ్ మారిగోల్డ్ విల్లాస్ ప్రజలు జీర్ణం చేసుకోలేకపోతున్నారు. దీంతో వారు శనివారం స్థానికంగా ఆందోళన చేపట్టి నిరసనను వ్యక్తంచేశారు. ఈ మేరకు లెజెండ్ మారిగోల్డ్ విల్లాస్ అసోసియేషన్ తరపున వారు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారిగోల్డ్ విల్లాస్ ను తాము సంఘటితంగా 2014 లో నిర్మాణాన్ని పూర్తి చేసుకోవడం జరిగిందని, అలాంటిది ప్రస్తుతం నూతన బిల్డర్లు ల్యాండ్ లార్డ్ మరియు ఆర్డిబి లెజెండ్ ఇరువురి మధ్య కొన్ని అవగాహన లోపాలతో ఆర్డిబి సంస్థ జిహెచ్ఎంసి నుండి ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ను దరఖాస్తు చేయకుండా మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయారని, ఇది ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. చేయకుండా వెళ్లిపోయారు. తరువాత ప్రాజెక్టులో విల్లాస్ కొనుగోలు చేసుకున్న తాము అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇళ్ల యజమానుల నుండే కొంత ఫండును సేకరించి కమ్యూనిటీ ని అన్ని రంగాలుగా అభివృద్ధి చేసుకుంటున్నామని, కానీ ల్యాండ్ లార్డ్ సంస్థ తమకు సంబంధించిన 11 విల్లాస్ కు ఎటువంటి మెయింటెనెన్స్ సొమ్మును ఒక్క రూపాయికూడా చెల్లించకుండా ఇక్కడే నివసిస్తున్న తమ మ్యారిగోల్డ్ విల్లాస్ ఇళ్ల యజమానులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఇప్పటికే ఈ విషయమై పోలీసులకు పిర్యాదుకూడాచేయడం జరిగిందన్నారు. దీంతో మరింత కక్ష పెంచుకున్న సదరు వ్యక్తులు ల్యాండ్ లార్డ్ సంస్థ ప్రతినిధులతో చేతులు కలిపి మారి గోల్డ్ విల్లాస్ తో సంబంధం లేకుండా ఎక్కడో నివసిస్తున్న వారిపై కూడా అనుచితంగా కేసులను నమోదు చేయిస్తూ తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఈ క్రమంలో న్యాయస్థానం నుండి తమ మనుషులు ఎప్పుడైనా, ఎక్కడైనా తిరుగొచ్చని, వారికి సంబంధించిన విల్లాస్ లోకి ఎవరు రావొద్దని కోర్ట్ ఆర్డర్ ఇచ్చిందన్నారు. దాంతో ల్యాండ్ లార్డ్ సంస్థ ప్రతినిధులు కడుపు మంటతో తమ అక్కసును వెళ్లగక్కుతూ కమ్యూనిటీ హాల్ కి తాళం వేసుకొని వెళ్లిపోయారని దుయ్యబట్టారు. ఇలాంటి వ్యక్తులనుండి లెజెండ్ మరిగోల్డ్ లో ప్రశాంతంగా ఇళ్ళు కొనుక్కున్న వారు ఉండాలంటే ల్యాండ్ లార్డ్ మరియు వారి మనుషులు చేస్తున్న దురాగతాలను, దుందుడుకు చర్యలను ఆపాలని పోలీసులను, జిహెచ్ఎంసి, ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారి గోల్డ్ విల్లాస్ అసోసియేషన్ ట్రెజరర్ బివి శరత్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ వినోద్, జనరల్ సెక్రెటరీ.క్రాంతి, సౌజన్య, లతా, ప్రియాంక, శరణ్య, ఉమాదేవి , శ్వేత కాలనీవాసులు పాల్గొన్నారు.

నిందితునికి వెంటనే శిక్షపడేలా

చర్యలు తీసుకుంటాం

- ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురైన అలేఖ్య కుటుంబానికి మంత్రి సీతక్క హామీ

ఖానాపూర్ మార్చి 23 (జనంసాక్షి) : ఇటీవల ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురైన అలేఖ్య కుటుంబాన్ని శనివారం జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. అగంతకుడిని కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నిందితుడికి వెంటనే కఠిన శిక్ష పడేలా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని కుటుంబానికి హామీ ఇచ్చారు. ఆమె వెంట ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో పాటు స్థానిక నాయకులు ఉన్నారు.

చెరువుల్లో వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు

- అధికారులను ఆదేశించిన జిహెచ్ఎంసి కమిషనర్

హైదరాబాద్, మార్చి23 (జనంసాక్షి) : చెరువుల్లో నిర్మాణరంగ వ్యర్థాలు డంప్ చేస్తోన్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ లేక్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఫుల్ ట్యాంక్ లెవల్(ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్ సరిహద్దులకు సంబంధించిన మ్యాపులను సంబంధిత చెరువు వద్ద ప్రదర్శించాలన్నారు. బుద్ధభవన్‌లోని ఈవీడీఎం కార్యాలయంలో డైరెక్టర్ ఎన్. ప్రకాష్‌రెడ్డితో కలిసి చెరువుల విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. చెరువులు ఆక్రమణకు గురికాకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఎఫ్‌ఎటీఎల్, బఫర్‌జోన్‌లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే వెంటనే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. లేక్ ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేసి వారితో వాట్సాప్‌గ్రూపులు ఏర్పాటు చేయించి.. చెరువుల ఆక్రమణలకు సంబంధించి మై జీహెచ్ఎంసీ మొబైల్ యాప్‌లో ఫిర్యాదు చేసేలా చైతన్యవంతం చేయాలన్నారు. చెరువుల చుట్టూ ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్, మురుగు మళ్లింపు పనులు, సీసీ కెమెరాలు, వీధిదీపాలు, సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటుకు ఎంత ఖర్చవుతుందనే ప్రతిపాదనలు రెండు వారాల్లో సమర్పించాలని ఆదేశించారు. జోనల్ స్థాయిలో ఒక్కో చెరువును పరిశీలించి రివ్యూ చేయాలని జోనల్ కమిషనర్లకు సూచించారు.

గొర్రెల పంపిణీ స్కీమ్ స్కామ్

- అధికారుల విచారణలో పలు వివరాల వెల్లడి

హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) : గొర్రెల పంపిణీ స్కీమ్ స్కామ్ కేసులో జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్యలను అవినీతి నిరోధక శాఖ అధికారులు మొదటి రోజు కస్టడీలో విచారించారు. ఉదయం 11 గంటల నుంచి బంజారాహిల్స్ ఏసీబీ కార్యాలయంలో ఈ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా.. అంజిలప్పకు, కాంట్రాక్టర్ మోయిదుద్దీన్‌కి గల సంబంధాలపై ఆరా తీశారు. వీళ్లిద్దరు కలిసి ఏకంగా రూ.2.10 కోట్ల నిధులను కొట్టేశారని ఏసీబీ గుర్తించింది. గొర్రెల పంపిణీ స్కీమ్‌లో విడుదలైన నిధులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే సమయంలో.. అంజిలప్ప ఆస్తులపై కూడా విచారిస్తున్నారు. మొత్తం ఐదు రోజుల పాటు అంజిలప్పను ఏబీబీ విచారించనుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కస్టడీ విచారణకు కోర్టు అనుమతి ఇచ్చింది. సాయంత్రం 6 గంటలకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించాలని న్యాయస్థానం ఆదేశించింది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105